జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 06 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 182 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:28 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## భారత్, రష్యాలను కోల్పోయాం

- ఇప్పుడు 'చీకటి చైనా'కు దగ్గరయ్యాయి
- మూడు దేశాలు సుదీర్ఘకాలం వర్ధిల్లాలి
- డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్,

మిగతా1 2లో..

## రాజధానికి రాయబరేలిలో హాల్ట్ కల్పించండి

### రైల్వే మంత్రికి రాహుల్ లేఖ

న్యూఢిల్లీ,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): దిబ్రూఘర్ నుండి న్యూఢిల్లీ వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్‌ను రాయబరేలి జంక్షన్‌లో ఆపాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కోరారు. ఈ అంశంపై రాహుల్‌గాంధీ రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్‌కి లేఖ రాసినట్లు- ఆయన సన్నిహితుడు,

మిగతా 2లో..



జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్‌లను

# తీసుకురాలేం

- ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి
- జీఎస్టీ సంస్కరణలతో రూ.3,700 కోట్ల నష్టం
- ఎస్‌బిఐ నివేదికలో అంచనా



న్యూఢిల్లీ,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు.తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు. టారిఫ్‌ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు- తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ

మిగతా 12లో..

# నాకు స్వార్థం ఉంది

### రెండోసారి ముఖ్యమంత్రి కావాలని అనుకుంటున్నా

- సంస్కరణ వల్లనే కేజ్రీవాల్ మూడోమారు సీఎం
- తానలాగే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నా
- గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారు
- తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి
- ఎన్నో సంస్కరణలు తీసుకుని రావాలి
- ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలి
- గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్



"నాకు స్వార్థం ఉంది. ఉపాధ్యాయులు బాగా పనిచేస్తే నేను కూడా రెండోసారి ముఖ్యమంత్రి కావాలని అనుకుంటున్నాను. అలాగని 'నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటాను... మళ్లీ ముఖ్యమంత్రిగా చేయండి' అని నేను అడగడం లేదు. మీతో పాటే నేను కూడా కష్టపడతాను" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళా వేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

హైదరాబాద్, సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని,రావాల్సిన అసవరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని అన్నారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ- మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ- పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని

మిగతా 2లో..

## దేశంలో తొలి టెస్లా కారు విడుదల

### తొలికారు కొనుగోలు చేసిన మహారాష్ట్ర మంత్రి




ముంబై,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): భారత్‌లో ఇటీవల కార్యకలాపాలు ప్రారంభించిన విద్యుత్ కార్ల దిగ్గజం టెస్లా తాజాగా తొలి కారును డెలివరీ చేసింది. దేశంలో టెస్లాకు తొలి కస్టమర్‌గా మహారాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ నిలిచారు. ముంబైలోని టెస్లా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో సంస్థ ప్రతినిధులు మోడల్ వై కారు తాళాలను మంత్రికి అందజేశారు. ఈ షోరూమ్‌ను -టె-స్లా జులైలో ప్రారంభించింది. టెస్లా కారును డెలివరీ

మిగతా 12లో..

## సీఎం రేవంత్‌తో జర్మనీ ఫార్మా ప్రతినిధుల భేటీ

### మెడికల్ ఈక్విప్‌మెంట్ యూనిట్ ఏర్పాటుకు ఆసక్తి

హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్మనీకి చెందిన బెబిగ్ మెడికల్ సీఈవో జార్జ్ చాన్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా

మిగతా 2లో..



వీఆర్‌వో, వీఆర్‌ఏల రద్దు వెనుక

# అతిపెద్ద కుట్ర

### ధరణి బాగోతాలు బయటకు రాకుడదనే దుర్మార్గం

- భూభారతితో ధరణి దుర్మార్గాలకు పాతరేశాం
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సీఎం



హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): ధరణి వివరాలు ప్రజలకు తెలియకూడదని గత ప్రభుత్వం వీఆర్‌వో, వీఆర్‌ఏలను తొలగించిందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే ధరణి తప్పులను భూభారతితో సరిచేశామని అన్నారు. లేకుంటే వారి దుర్మార్గాలు తెలిసేవి కావని అన్నారు. ధన, భూదాహంతో భూమిని చెరబట్టాలని ధరణి తీసుకొచ్చారు. వారి దోపిడీకి అడ్డుగా ఉన్నారని వీఆర్‌వో, వీఆర్‌ఏలను తొలగించారు. నిజానికి తెలంగాణలో అన్ని పోరాటాలు భూమి చుట్టూనే తిరిగాయని

మిగతా 2లో..

నేటి నిమజ్జనానికి

# భారీగా ఏర్పాట్లు



### ట్యాంక్‌బండ్ పరిసరాల్లో భారీగా బందోబస్తు

- విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు
- ఉదయం ఆరు నుంచి నిమజ్జనం ప్రారంభం
- ప్రధాన రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగింపు
- చివరి రోజు ఖైరతాబాద్‌కు పోటెత్తిన జనం
- ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు
- 71 ఏళ్లుగా ఉత్సవాల నిర్వహణపై అభినందనలు

హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టారు. ట్యాం బండ్ పరిసరాల్లో క్రేన్లు సిద్ధంగా ఉన్నాయి. పోలీసులు బందోబస్తు కోసం రంగంలోకి దిగారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్‌లో నిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. నగరవాసులు.. పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంక్‌లు, 8 ఎక్కవేషన్ పాండ్లను ప్రభుత్వం ఏర్పాటు-చేసింది. నిమజ్జనం సమయం లో కరెంట్ పోకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్న విగ్రహాల వెంట ఒక విద్యుత్ శాఖ అధికారి ఉండనున్నారు. వినాయక నిమజ్జనం పోలీసులకు ఛాలెంజింగ్ అని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ

మిగతా 2లో..

## బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం

### కామారెడ్డి సభకు భారీగా ఏర్పాట్లు ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంతే మళ్లీ సీఎం తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కార్యకర్తలను కూడా పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి

మిగతా 12లో..

## యాదాద్రీశుడికి ఇంటిని కానుకగా ఇచ్చిన భక్తుడు

హైదరాబాద్, సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): ఇటీవల తిరుమల శ్రీవారికి హైదరాబాద్‌కు చెందిన ఓ దంపతులు తమ ఇంటిని విరాళంగా ఇచ్చారు. ఇప్పుడు అదే తరహాలో మరో విశ్రాంత ఉద్యోగి తన ఇంటిని యాదగిరి శ్రీలక్ష్మీనృసింహ స్వామికి కానుకగా అందచేశారు. దీనివిలువ నాలుగు కోట్లు ఉంటుందని అంటున్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి ముత్తినేని వెంకటేశ్వర్లు.. యాదగిరిగుట్ట

మిగతా 12లో..

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రమేశ్

### ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పవిత్ర అవార్డు స్వీకరణ రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న టీచర్

హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ- కెమిస్ట్రీ విభాగం సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దోమల రమేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి డా.యోగితా రాణా, ఎంజీయూ వీసీ ప్రొ. ఖాజా అల్తాఫ్ హుస్సేన్ చేతుల మీదుగా ఆయన అవార్డును స్వీకరించారు. దీంతో ఆయనకు కుటు-ంబ సభ్యులు, ఎంజీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆకుల రవి, సీఓఈ డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ డా.హరీశ్ కుమార్‌తో పాటు- పలువురు అభినందనలు తెలిపారు. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల జిల్లా పరిషత్

మిగతా 2లో..

# బీఆర్‌ఎస్ పార్టీకి కేసీఆరే సుప్రీం



- ఏడాదన్నరగా తిరోగమన దిశలో పాలన
- కాళేశ్వరంపై విమర్శలతో గోదావరి జలాలు వృథా
- దెబ్బతిన్న రాష్ట్రప్రయోజనాలు, రైతు ప్రయోజనాలు
- పనిపై దృష్టి పెట్టకుండా గూగుల్‌పై దృష్టి సారిస్తే ఎలా?
- లంబన్ బీఆర్‌ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): బిఆర్‌ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం అని బిఆర్‌ఎస్ నేత హరీష్ రావు ప్రశంసించారు. లండన్ లో బిఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ 3 పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చు అని తెలియజేశారు. హైడ్రాతో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఎన్నారైలు పెట్టుబడులు పెట్టడం లేదని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా

మిగతా 2లో..

# సంపాదకీయం

## వ్యవసాయం సంస్కరణలు చేపట్టాలి

ఒక్కో రైతుది ఒక్కో బాధ..ఒక్కో గాధ.. కన్నీరు లేని రైతు కనిపించడు. ఏ పంట వేసినా కన్నీరు దిగమింగుకుని మనకు అన్నం పెడుతున్నాడు. అంటే ఒక్కొక్కరూ ఒక్కో పంటతో మన నోట్లో ముద్ద దిగడానికి, మనం భూమ్మీద బతకడానికి ఆసరాగా నిలబడుతున్నారు. మనకు ఆక్సిజన్ ఎక్కిస్తున్నారు. కానీ వారు మాత్రం ఎలాంటి ఆసరా లేకుండా సత్తువ తగ్గి పోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారిని గుర్తించడం లేదు. మొన్నటి వర్షాలు, వరదలకు లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వారిని ఎప్పటికి ఆదుకుంటమో తెలియదు. అరకొర సాయంతో వారిని మోసం చేయడం చూస్తున్నాం. రైతులకు గట్టిగా నిలబడి ఆదుకునే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహాలు పెరగాలి. బ్యాకులు ఇతోధికంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇకపోతే లక్షకోట్ల విలువైన వంటనూనెలు దిగుమతి చేసుకుంటున్నామని ప్రధాని మోడీ తాజాగా తెలిపారు. విదేశీ వస్తువుల కన్నా స్వదేశీ వస్తువులను వాడమని చెప్పారు. జిఎస్టీ సంస్కరణల గురించి గొప్పలు చెప్పటిన ప్రధాని మోడీ...మార్కెట్లో ఆషాడం సేల్ లాగా జిఎస్టీని తీసుకుని వచ్చారు. జిఎస్టీ పన్నుల మోత మోగించింది వారే. ఇప్పుడు తగ్గించి గొప్పలు చెప్పుకుంటున్నది వారే. నిజంగానే సంస్కరణలపై చిత్తశుద్ధివుంటే వ్యవసాయ సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. మనదేశంలో పండే పంటలను తిందామని పిలుపు ఇవ్వాలి. కార్యాచరణ చేపట్టాలి. మన నేలలన్నీ నూనెలు పండిస్తున్నాయి. కానీ ఇక్కడ నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు లాంటి నూనె గింజలు పండించినా ఆదుకునే దిక్కు లేకుండా పోతోంది. నూనెల దిగుమతి కోసం తగలేస్తున్న లక్షకోట్లు తక్కువేం కాదు. తలచుకుంటే ఈ దిగుమతులను ఆపలేని పనికాదు. కానీ మోడీ గత పదేళ్లుగా ఈ విషయంలో ఎందుకు ఆలోచన చేయడం లేదన్నదే ప్రశ్న. దేశీయంగా నూనె పంటలను ప్రోత్సహించడం పెద్ద పనేం కాదు. ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ అలా చేయడానికి ప్రభుత్వాల వద్ద పథకాలు లేవు. ప్రోత్సహించా లన్న దమ్ము లేదు. అందుకే ఏ పంట వేసినా రైతులు అల్లకల్లోలం అవుతున్నారు. మొన్నటికి మొన్న మామడి రైతు, అంతకుముందు వరి, జొన్న, మొక్కజొన్న రైతులు నానా యాతన పడ్డారు. ఇప్పుడు ఉల్లిరైతుల వంతు కూడా వచ్చింది. రిటైల్‌గా మనమంతా కిలో 25 పెట్టి కొంటున్న ఉల్లి రైతులకు మాత్రం పది రూపాయలకు కూడా గిట్టుబాటు చేయడం లేదు. ఉల్లి రైతులను నష్టాల ఘాటు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ధర భారీగా పతనమైంది. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు ఉల్లిని రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ధరకు ఇప్పటికే కొంత సరుకును కొనుగోలు చేసింది. అయితే, ఈ ధర తమకు ఏ మాత్రమూ గిట్టుబాటు- కాదని రైతులు చెప్తున్నారు. పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందని, తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించినా పెద్దగా ఫలితం రాలేదు. ఏలా ఇదో ప్రహసనంగా మారుతోంది. ఇటీవల వరకు వర్షాలు కురవడంతో పంట పాడవుతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఉల్లిని దాచుకోవడానికి, అమ్ముకోవడానికి ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం వర్షాలు తెరపివ్వడంతో వెంటనే విక్రయించుకుంటున్నారు. మళ్లీ వర్షాలు పడితే ఉల్లి కుళ్లిపోతుందనే భయం వారిని వెంటాడుతుండడంతో కోతలపై దృష్టి పెట్టారు. ఉల్లి రైతుల కష్టాలు, నష్టాలపై పత్రికల్లో వచ్చిన కథనాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలును ప్రారంభించారు. సెప్టెంబర్ నెల మొత్తం ఈ సంస్థ ద్వారానే ఉల్లిని అదే ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఎకరాకు 70 క్వింటాళ్ల ఉల్లి దిగుబడి వస్తోంది. క్వింటాలు రూ.1,200 లెక్కన కొంటే రైతుకు రూ.84 వేలు మాత్రమే లభిస్తుంది. ఎకరా ఒక్కంటికీ రూ.66 వేల నష్టం వస్తోంది. తమకు గిట్టుబాటు- ధర కల్పించాలని కోరుతున్నారు. సెప్టెంబర్ మధ్యలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు ఆపేసినా, అక్టోబర్‌లో కొనుగోలు చేయకపోయినా రైతుకు నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు నిర్ణయం ఆలస్యం కావడంతో కొందరు రైతులు అప్పటికే తమ పంటను మరింత తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వచ్చింది. మెత్తబడిన, తడిసిన, కుళ్లిన ఉల్లిని వేరు చేసి తేవాలని మార్క్‌ఫెడ్ అధికారులు చెప్తున్నారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నంబరు, ఇ-పాస్ రిసిప్ట్ ఇస్తే సరుకును తీసుకొని రశీదు ఇస్తున్నారు. వారం రోజుల్లో డబ్బులు జమ అవుతాయని అధికారులు చెబుతున్నారు. సకాలంలో ప్రభుత్వం డబ్బులు జమ చేయకపోతే ధాన్యం బకాయిలులాగ ఉల్లి బకాయిలూ మిగిలిపోయే అవకాశం ఉందనే ఆందోళన రైతుల్లో ఉంది.సుంకాలు తగ్గించి ఎగుమతులు పెంచాలి. కనీసం రూ.3 వేలకు ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుకుం టున్నారు. ఇకపోతే నూనెల దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా విదేశీ మారకాన్ని మిగిల్చవచ్చు. ఈ డబ్బును రైతులకు కేటాయిస్తే వారు బ్రహ్మాండగా అన్ని నూనె గింజలను పండించగలను మన భూముఉల కూడా అందుకు అనుగుణంగా ఉన్నాయి. ఈ క్రమంలో కేంద్రం నిర్ణయం తీసుకోవాలి. నూనె గింజల పంటలకు ప్రోత్సాహం ఇవ్వాలి. కేవలం పామాయిల్‌పై కాకుండా నువ్వులు, వేరుశనగ పంటలు పండించగి గానుగ నూనెలను ప్రాచుర్యంలోకి తీసుకుని రావాలి. యూరియా వంటి రసాయన ఎరువులకు చెక్ పెట్టాలి. సేంద్రియ వ్యవసాయంతో దేశాన్ని ఆరోగ్యకరంగా నిలపాలి. మన పంటలు మనం తిందామన్న నినాదం రావాలి. అప్పుడు రైతులకు,ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ఇకపోతే అమెరికా పన్నుల భారం రాష్ట్రంలోని ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. సముద్ర ఉత్పత్తిలోను, రైతులు పెంచే చెరువుల్లో ను రొయ్యలు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. భారత్ నుండి 67 దేశాలకు ప్రధానంగా అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. దేశ ఉత్పత్తిలో 70 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో 60 శాతం ఆంధ్రా నుండే. ఇందులో 28 నుండి 30 శాతం అమెరికాకు వెళుతోంది. ఎపి రాష్ట్రంలో జరుగుతున్న రూ.25,000 నుండి రూ.30,000 కోట్ల విలువైన రొయ్యల ఉత్పత్తిలో సింహ భాగం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండే. ఉమ్మడి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలతోపాటు- ఇటీవల కాలంలో రాయలసీమ జిల్లాల్లో కూడా ఉత్పత్తి జరుగుతోంది. ఆంధ్రతోపాటు- తమిళనాడు, ఒరిస్సా, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ ఉత్పత్తి ఉంది. దేశంలో 10 లక్షలకు పైగా ఆక్వా రైతులు వుండగా రాష్ట్రంలో 2.50 లక్షల రొయ్యల రైతులుంటారని అంచనా. మొత్తం ఆక్వా రంగంపై 30-40 లక్షల మంది ప్రత్యక్ష పరోక్ష ఉపాధి పొందుతున్నారని అంచనా. అమెరికా పన్నుల నేపథ్యంలో దేశ ఆక్వా రంగానికి అందునా ఆంధప్రదేశ్, గోదావరి జిల్లాలకు తీవ్ర నష్టం, కుదుపు ఉంటుంది. ఆక్వా రైతాంగం తీవ్ర ఆందోళన, ఆవేదన, ఆగ్రహంతో ఉన్నారు. అతి పెద్ద దేశమైన చైనా మాదిరిగా ఎదిరించే శక్తి, పన్నులకు ప్రతిగా పన్నులు వేసే ధైర్యం మన ప్రభుత్వానికి లేదు. ఆక్వా ఉత్పత్తులకు దేశీయంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలి. వ్యవసాయ, ఆక్వా రంగ రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. కష్టాలతో అనేక సమస్యలను ఎదుర్కొంటూ పండిస్తున్న రైతులకు ఏటా దెబ్బమీద దెబ్బ పడుతున్నా పరిష్కార దిశగా చర్యలు కానరావడం లేదు.

## ఖేల్ ఇండియా పోటీలు నిర్వహించాలి: వాకాటి శ్రీహరి

న్యూఢిల్లీ,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): తెలంగాణలో 'ఖేలో ఇండియా గేమ్స్' నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయను కోరినట్లు- మంత్రి వాకాటి శ్రీహరి తెలిపారు. గతంలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలని కోరినట్లు- చెప్పారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్‌కి ఆర్థికంగా సహాయం చేయాలని, క్రీడా ప్రాంగణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలతోపాటు- ఆర్థిక సహకారం కూడా అందించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు- పేర్కొన్నారు. త్వరలో మూడు రోజుల పాటు- తెలంగాణలో పర్యటిస్తామని కేంద్ర మంత్రి చెప్పినట్లు- మంత్రి వాకాటి తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీకి కేసీఆరే సుప్రీం

మొదటిపేజీ తరువాయి..

రాజకీయాలు చేయకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లండన్ పర్యటనలో భాగంగా మిట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేది. కానీ కేసీఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది' అనే కాడికి తెచ్చాం. గత 10 ఏండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉంది. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. జీఎస్‌డీపీ గ్రోత్‌లో తెలంగాణకు దరిదాపులో కూడా ఏ రాష్ట్రం లేదు. నల్లా ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని కేసీఆర్ అందించారు. మ్యానిఫెస్టోలో పెట్టు-కోకపోయినా ఇంటింటికీ తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్. అసెంబ్లీలో వచ్చే ఎన్నికల నాటికి ప్రతి ఇంటికి నల్ల ద్వార నీళ్లియ్యకపోతే ఓట్లు- అడుగను అని చెప్పిన గొప్ప నాయకుడు. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారు. తెలంగాణ రాకముందు హైదరాబాద్‌లో పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. 4 గంటలకు కరెంటు- కట్ ఉండేది. గ్రామీణ ప్రాంతాల్లో 6 గంటల నుంచి 8 గంటల పవర్ కట్ ఉండేది. 60 ఏండ్లలో కాని పనిని కేసీఆర్ ఒక్క సంవత్సరంలో సాధించి 24 గంటల నాణ్యమైన కరెంటు-ను అందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేసీఆర్ ప్రతీ ఉదయం విద్యుత్‌పై సమీక్ష చేసి, పవర్ కొనుగోలు -టైమ్స్‌ని చూసేవారు. తర్వాత మిషన్ భగీరథ ప్రోగ్రెస్ చూసేవారు. అంకితభావంతో పనిచేసేవారు. అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. మిషన్ భగీరథను ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం కూడా మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని చేపట్టింది. పదేండ్లయినా కూడా భారతదేశంలో 'హర్ ఘర్ జల్' పూర్తికాలేదు. కానీ తెలంగాణలో మూడేండ్లలోనే మిషన్ భగీరథను పూర్తి చేసుకున్నాం. వ్యవసాయానికి సాగునీరు, తాగునీరు అందుతాయి. మిషన్ కాకతీయ ద్వారా మూడేండ్లలో దాదాపు 30 వేల చెరువులను పునరుద్ధరించాం. ఈ కార్యక్రమం మొత్తం దేశం దృష్టినే ఆకర్షించింది. దీనిని ఆదర్శం తీసుకుని అమృత సరోవర్ కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్రం.. అధ్యయనం చేయడానికి రాష్ట్రానికి అధికారులను పంపించింది. రైతుల కోసం దేశంలోనే నేరుగా నగదు బదిలీ చేసిన ఒకే ఒక కార్యక్రమం రైతుబంధు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 7.7 శాతం గ్రీన్ కవర్‌ని పెంచి ఇండియాలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. అదేవిధంగా ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దారు. ఎన్నికల ముందు ఒకాయన కేసీఆర్ 24 గంటలు కరెంటు- ఇచ్చిండు, నేను 48 గంటలు కరెంటు- ఇస్తా అని చెప్పిండు. కేసీఆర్ కల్యాణ లక్ష్మి కింద రూ.లక్ష ఇస్తున్నారు కదా, మేము తులం బంగారంతో పాటు- రూ.లక్ష ఇస్తామన్నారు.ఆంధ్రాలో ఒక ఎకరా అమ్మితే తెలంగాణలో పదెకరాలు వచ్చేది అని అనేవారు. ఇప్పుడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రలో పది ఎకరాలు కొనవచ్చు. ఇప్పుడు రూ.10 లక్షలు తక్కువకు అమ్ముదామంటే ఎవరూ కొనేవాళ్లు లేకుండా పోయింది. కాళేశ్వరం మోటర్లను మిడ్ మానేరు నుంచి ఆపరేట్ చేస్తాం. 37 లక్షల ఎకరాల ఆయకట్టు-కు నీళ్లు వస్తాయి. సాధారణ వర్షపాతం ఉన్న సంవత్సరంలో ఎల్లంపల్లి నుంచి కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసుకుంటే అక్కడినుంచి నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. . ఎక్కడ వర్షపాతం లేకున్నా మేడిగడ్డ వద్ద నీళ్లు ఉంటాయి. 37 లక్షల ఎకరాలకు సాగునీరు, 60 శాతం తెలంగాణకు తాగునీరు పరిశ్రమలకు 60 టీ-ఎంసీలు ఇవ్వొచ్చు. కాళేశ్వరంలో 141 టీ-ఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉంది. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీళ్లు తీసుకెళ్తానని రేవంత్ రెడ్డి అన్నాడు.

# నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

జోయల్ డేవిస్ అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ చాలా కీలకమని, అందుకే నెల ముందు నుంచే ఏర్పాట్లు- చేసినట్టు చెప్పారు. ఆర్‌అండ్‌బీ, సమాచారశాఖ, జీహెచ్‌ఎంసీ, ఆర్టీసీ, రవాణా, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. శనివారం ఉదయం 6గంటలకు ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం ప్రారంభమై.. మధ్యాహ్నం 2గంటలకు పూర్తయ్యే అవకాశముంది. నిమజ్జన కార్యక్రమంలో సుమారు 10లక్షల మంది పాల్గొంటారని అంచనా. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు- చేశాం. 3,200 మంది ట్రాఫిక్ పోలీసులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. నిమజ్జనంలో పాల్గొనే భక్తులు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించు కోవాలని సీపీ తెలిపారు. గణేష్ నిమజ్జనాల కోసం నెల రోజుల ముందునుంచే రూట్ సర్వే చేసి ఆయా విభాగాలకు అవసరమైన సూచనలు ముందుగానే చేశామని తెలిపారు. విగ్రహాలు అమ్మే దూల్ పేట్ లాంటి ప్రాంతాల్లో కూడా ప్రణాళికా బద్ధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు- చెప్పారు. ఈ సారి వినాయక నిమజ్జనాలకు పది వేల పైగా టస్కర్ వాహనాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పది లక్షల మంది భక్తులు నిమజ్జనంలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. శనివార ఉదయం ఆరు గంటలకు బడా గణేష్ శోభాయాత్ర స్టార్ట్ అవుతుందని తెలిపారు. నాలుగో నెంబర్ క్రేన్ వద్ద 12 గంటల వరకు నిమజ్జనం పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. బడా గణేష్ నిమజ్జనం చూడటానికి వచ్చేవారు వ్యక్తిగత వాహనాలు కాకుండా ప్రజా రవాణా వినియోగించాలని కోరారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల కోసం ఎన్టీఆర్ స్టేడియం, కట్టమైసమ్మ దేవాలయం, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శనగర్, బీఆర్కే భవన్, ఖైరతాబాద్ ಃ÷ూ స్టేషన్ తదితర ప్రాంతాలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. వినాయక విగ్రహాలు వచ్చే రూట్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని.. భక్తులు, వాహనదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. బాలాపూర్ నుంచి వచ్చే ప్రధాన శోభాయాత్ర చార్మినార్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్ బండ్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వెళ్తుందని తెలిపారు. ఆయా రూట్లో జనరల్ ట్రాఫిక్ అనుమతి ఉండదని చెప్పారు. ఇక సికింద్రాబాద్ నుంచి వచ్చే విగ్రహాలు ప్యాటీ-÷-న, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ నుంచి ట్యాంక్ బండ్ కు చేరుకుంటాయని చెప్పారు.



# వీఆర్వో, వీఆర్ఏల రద్దు వెనుక అతిపెద్ద కుట్ర

మొదటిపేజీ తరువాయి..

సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొమురంభీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, రావి నారాయణరెడ్డి తదితరులు భూమి కోసమే పోరాడారని తెలిపారు. భూమికి, తెలంగాణ ప్రజలకు మధ్య ఉన్న బంధం.. తల్లీబిడ్డకు ఉన్న సంబంధమన్న ఆయన.. భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిని తెలంగాణ ప్రజలు తరిమికొట్టారన్నారు. గ్రామ పరిపాలన అధికారులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సీఎం చేతులమీదుగా జీపీవోలకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమంలో రెవెన్యూ సిబ్బంది ఉవ్వెత్తున పాల్గొన్నారని అన్నారు. రాష్ట్ర సాధనలో రెవెన్యూశాఖ సిబ్బంది కీలకపాత్ర పోషించారని చెప్పారు. ఉద్యమంలో పాల్గొన్న సిబ్బందికి గత సీఎం మేలు చేస్తారని అందరూ ఆశించారని, కానీ ఆరోపణలు తట్టుకోలేక సిబ్బంది ఆత్మహత్య చేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజలను దోచుకున్నది రెవెన్యూ ఉద్యోగులే అన్నట్లు గత ప్రభుత్వం చిత్రీకరించిందన్నారు. రెవెన్యూశాఖ కావాలని పొంగులేటి అడగలేదు. వారి సమర్థత గుర్తించి ఇచ్చాం. ధరణితో పట్టు-కున్న దరిద్రాన్ని.. భూభారతితో తొలగించే ప్రయత్నం చేశాం. ప్రజలకు రెవెన్యూ అధికారుల వల్ల సమస్యలు రాలేదు.

ధరణి వల్లే సమస్యలు వచ్చాయి. ప్రజల సమస్యలు పరిష్కరించాలంటే జీపీవోలు అందుబాటులో ఉండాలి. సాదాబైనామాల సమస్యలను అధికారులు పరిష్కరించాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏ చిన్న లోపం లేకుండా అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా భూభారతి చట్టం తయారుచేశామని తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పేదవాడి భూములకు భరోసా ఇచ్చేలా ఈ చట్టాన్ని రూపొందించామన్నారు. ధరణి ద్వారా ఏర్పడిన సమస్యలను గత ప్రభుత్వం పరిష్కరించలేదు. భూ భారతి చట్టం చేసే సమయంలో సీఎం నిద్రలేని రాత్రులు గడిపారు. మా ప్రభుత్వంలో అధికారులే ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరించారు. ప్రజలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సమస్యలు పరిష్కరించాం. చెప్పిన మాట వినలేదని గత ప్రభుత్వాధినేత గ్రామ రెవెన్యూ వ్యవస్థను రోడ్డున పడేశారు. కానీ, ప్రజాప్రభుత్వం మాత్రం గ్రామాల్లో రెవెన్యూ అధికారుల నియామకానికి శ్రీకారం చుట్టింది. డిసెంబర్ చివరిలో భూభారతి వెబ్‌సైట్‌లోని రికార్డులను ప్రింట్ తీసి ప్రదర్శిస్తాంఅని పొంగులేటి తెలిపారు.

# నాకు స్వార్థం ఉంది

మొదటిపేజీ తరువాయి..

వర్సిటీ- మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ- పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మూడో సారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు- సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పనని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, బెంజ్ కార్ల కాలంలో అని సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్ళాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు- చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కేజీ టు- పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్బంధ విద్య అందిందా అని సీఎం ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను ప్రరిష్కరించాలనే ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ప్రజా ప్రతినిధుల ప్రైవేట్ వర్సిటీ-లు పెట్టు-కొని వ్యాపారం చేశారని, ప్రభుత్వ వర్సిటీల్లో గత ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఓయూ మూత పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు.

గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. దిల్లీలో కేజీవ్రాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీ-చర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటు-న్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటికి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారని రేవంత్ తెలిపారు. చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీ-చర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీ-చర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీ-చర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా అని రేవంత్‌రెడ్డి అన్నారు.

చాలా మంది ముఖ్యమంత్రులు ఫైనాన్స్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను తమ దగ్గర పెట్టు-కుంటారు. కానీ తాను విద్యాశాఖను తన దగ్గర పెట్టు-కున్నట్లు- తెలిపారు. అత్యంత వివాదాస్పద శాఖ విద్యా శాఖ.. అది తనకు వద్దని పలువురు చెప్పారు... కానీ వివాదాస్పదం సంగతి చూద్దామనే తన దగ్గర పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన శాఖ అని.. అందుకే దానిని తాను పర్యవేక్షిస్తున్నట్లు- చెప్పారు. కొంత మంది అవగాహన రాహిత్యంతో ఈ శాఖకు మంత్రిని పెట్టమని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విమర్శలకు ఒకటే మాట చెప్తున్నా... ఈ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే దీనిని తన దగ్గర పెట్టుకున్నట్లు- స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో గురుపూజోత్సవం జరిగిందా.. ఆ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి వచ్చారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ లాంటి టీ-చర్‌లు చెప్పిన చదువు నేర్చుకునే ఈ స్థాయికి వచ్చానని ఆయన అన్నారు. ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ఆలోచన ప్రజాప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, దీనికి కారణం అయితే తాను కావాలి లేదంటే ఉపాధ్యాయులు అయ్యి ఉండాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో కన్నా ప్రభుత్వ స్కూల్ టీ-చర్‌లు అధికంగా చదువుకున్నవారు.. ఇకపై సర్కార్ స్కూల్స్‌లో పిల్లల నమోదు సంఖ్య పెరగాలని అన్నారు.

# భారత్, రష్యాలను కోల్పోయాం

మొదటిపేజీ తరువాయి..

రష్యాలను అమెరికా పూర్తిగా కోల్పోయిందని, ఆ దేశాలు ఇప్పుడు 'చీకటి చైనా'కు దగ్గరయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు."మనం భారత్, రష్యాలను చీకటి చైనాకు కోల్పోయినట్టు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలు కలిసికట్టుగా సుదీర్ఘకాలం వర్ధిల్లాలని కోరుకుంటున్నా" అంటూ ట్రంప్ తన పోస్ట్‌లో వ్యంగ్యంగా రాసుకొచ్చారు. ఈ వారం ప్రారంభంలో చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) సదస్సు నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆతిథ్యం ఇచ్చారు. ఈ ముగ్గురు నేతలు ఇంధనం, భద్రత వంటి పలు కీలక రంగాల్లో సహకారంపై చర్చించారు. ఉక్రెయిన్ యుద్ధం, అంతర్జాతీయ వాణిజ్యం వంటి అంశాల్లో ఈ మూడు దేశాలు అమెరికాతో విభేదిస్తున్న విషయం తెలిసిందే. ఢిల్లీ, మాస్కో, బీజింగ్‌ల మధ్య బలపడుతున్న బంధాన్ని ట్రంప్ ఇంత బహిరంగంగా అంగీకరించడం ఇదే తొలిసారి. దశాబ్దాలుగా చైనా ప్రభావాన్ని అడ్డుకోవడానికి భారత్‌ను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా అమెరికా చూస్తోంది. రిపబ్లికన్లు, డెమొక్రాట్లు అనే తేడా లేకుండా అన్ని అమెరికా ప్రభుత్వాలు న్యూఢిల్లీతో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చాయి. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత ఆయన నిర్ణయాలతో పరిస్థితి సమూలంగా మారిపోయింది. సుంకాల మీద సుంకాలు విధిస్తుండడంతో ఇరుదేశాల మధ్య ఎడం పెరిగిపోయింది.

# రాజధానికి రాయబరేలిలో హాల్ట్ కల్పించండి

మొదటిపేజీ తరువాయి..

అమేథీ ఎంపి కిషోరి లాల్ శర్మ శుక్రవారం ధృవీకరించారు. రైళ్లు రారుబరేలి జంక్షన్‌లో ఆగేలా ఏర్పాటు- చేయాలనే ప్రజల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన రైల్వే మంత్రిని కోరారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ రారుబరేలి మీదుగా వెళుతుందని, కానీ జంక్షన్‌లో ఆగడం లేదని అన్నారు. తమ ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు, ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లేందుకు వీలుగా రారుబరేలీ స్టేషన్‌లో ఆగాలని తన నియోజకవర్గం ప్రజలు చాలా కాలంగా కోరుతున్నట్లు- తెలిపారు. ఈ డిమాండ్ చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని, ఆమోదించడం ద్వారా తన నియోజకవర్గ ప్రజల ప్రయాణం సులభతరం అవుతుందని అన్నారు.

## సీఎం రేవంత్‌తో జర్మనీ ఫార్మా ప్రతినిధుల భేటీ

మొదటిపేజీ తరువాయి..

కలిసింది. తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్ ను ప్రారంభించడానికి ఆసక్తి చూపుతున్నట్లు జర్మన్ కంపెనీ తెలిపింది. తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు- చేసేందుకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ తెలిపారు..అనువైన స్థలం, ఇతర అంశాలకు సంబంధించి అధ్యయనం చేసి రిపోర్టు అందించాలని అధికారులకు సిఎం ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఎక్విప్ మెంట్ తో పాటు-, క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడే రేడియేషన్ సెంటర్స్‌ను ఏర్పాటు- చేయాలని కంపెనీ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రమేశ్

మొదటిపేజీ తరువాయి..

ఉన్నత పాఠశాల బయాలజీ ఉపాధ్యాయురాలు మారం పవిత్ర జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన విషయం తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను దేశ వ్యాప్తంగా 44 మంది ఎంపికవగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక ఉపాధ్యాయురాలు మారం పవిత్ర. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆమె అవార్డు స్వీకరించారు. అమెరికా వంటి పాశ్చాత్య దేశాల్లో విద్యా విధానం ఎలా ఉందో విద్యార్థులకు స్పష్టంగా అర్థమయ్యేలా చేసేందుకు 'విద్యా వారధి' కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు. 'విద్యా వారధి' లో స్కూల్ పిల్లలు అమెరికాలోని విద్యార్థులతో ప్రతి ఆదివారం సాయంత్రం 7 గంటలకు జూమ్ ద్వారా ఇంటరాక్ట్ అవుతారు. అమెరికాలో విద్యా బోధన తీరు, పదో తరగతి, ఇంటర్మీడియట్ తర్వాత ఎటు-వంటి ప్రవేశ పరీక్షలు ఉంటాయి మొదలైన విషయాలను అక్కడి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకుంటారు. జీవశాస్త్రంలో ఆమె బోధన వినూత్నంగా ఉంటు-ందని విద్యార్థులు తెలిపారు. ప్రతి పాఠ్యాంశాన్నీ విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు- వివరిస్తారు. ప్రయోగాల్లో సాంకేతికతను వినియోగిస్తారు. విద్యార్థులు శ్రద్ధగా వినడంతో పాటు- ప్రయోగాలు చేసేందుకు ఇష్టపడుతుంటారు. 2019లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు. 2021లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు. టె-క్ మహీంద్ర సైన్స్ అండ్ -టె-క్నాలజీ విభాగం నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయ పోటీల్లో ట్రాన్స్‌ఫార్మింగ్ అవార్డు. 2023లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా సారాబాయి టీ-చర్ సైంటిస్ట్ నేషనల్ అవార్డును జమ్మూ కశ్మీర్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రవిశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. 2023-24లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు పొందారు. ప్రస్తుతం 2025లో జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన మారం పవిత్ర పదో తరగతి వరకు వేములపల్లి, తడకమళ్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివారు. ఇంటర్, డిగ్రీ మిర్యాలగూడలోని ప్రైవేట్ కళాశాలలో చదివారు. చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరికి చెందిన టీ-చర్ నాతాల మన్మథరెడ్డితో ఆమెకు వివాహమైంది. భర్త ప్రోత్సాహంతో బీఈడీ, డీఈడీ పూర్తి చేసి 2008 డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. 2009లో మొదటగా ఆత్మకూర్(ఎస్) మండలం రామన్నగూడెం యూపీఎస్ లో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విధులు చేపట్టారు. 2012 నుంచి 2015 వరకు గోరెంట్ల జడ్పీహెచ్, ఆ తర్వాత గడ్డిపల్లి జడ్పీహెచ్‌లో, ప్రస్తుతం పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా...? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు.

## ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం

**మంచిర్యాల, 5, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల లోని అన్ని ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రులను ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గోదావరి రోడ్డు, లక్ష్మీ నగర్ రాళ్లవాగు దగ్గర ఉన్న ఆల్ ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్, అదేవిధంగా హైటెక్ సిటీ లోని జూనియర్ కళాశాల, ఐబి చౌరస్తా దగ్గర గల మెయిన్ క్యాంపస్ జూనియర్ కళాశాలలో ఈ గణేశ ఉత్సవాలలో నిర్వహించారు. శుక్రవారం చౌరస్తా వద్ద గల మెయిన్ క్యాంపస్ లోని జూనియర్ కళాశాలలో నిమజ్జనం కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మామిడి తోరణాలు అరటి అరటి ఆకులతో ప్రత్యేకంగా అలంకరించిన బస్సులలో వినాయకులను కూర్చుండబెట్టి ప్రత్యేకంగా అలంకరించిన బస్సుల్లో గణపతి బప్పా మోరియా అంటూ, ఇతర భక్తి పాటలు పాడుతూ, మేళ తాళాలతో గణపతికి జైజై లు పలుకుతూ ఐబి చౌరస్తా, రాంనగర్, ఓవర్ బ్రిడ్జి ల ద్వారా కాలేజి రోడ్డులోని గోదావరి నది వరకు వెళ్లి అక్కడ నదిలో నిమజ్జనం చేశారు. ఓ బజ్జ గణపయ్య మళ్ళీ రావయ్యా అంటూ ప్రత్యేకంగా మొక్కుకున్నారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో మెయిన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాభిషేకం



**మంచిర్యాల, 5, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** నరేంద్ర మోడి సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం మరియు జిఎస్టి కౌన్సిల్, పన్ను స్లాబులను తగ్గిస్తూ నిర్ణయం తీసుకొని పేద మధ్యతరగతి ప్రజలకు బారీ ఉరటను కలిగించారని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లిలు అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ శ్లాబులను తగ్గించి దేశ పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భారం తగ్గింవినందుకు మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లిల ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన నవరాత్రుల నిమజ్జన గణనాతుల శోభాయాత్ర







**నిర్మల్ టౌన్ సెప్టెంబర్ 4, ప్రజాజ్యోతి :** నిర్మల్ మండలంలో ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. ఆయా కాలనిలలో నెలకొల్పిన గణనాతులు 9 రోజులు విశేషపూజలు అందుకొని నిన్న శోభాయాత్ర ప్రారంభించి నేడు ఇంకా కొనసాగుతూనే ఉంది. డీజే కు పర్మిషన్ లేదని చెప్పిన ఎస్పీ జానకి షర్మిల గారి మాటకు విలువనిచ్చి చిన్న పెద్ద అని తేడా లేకుండా సంప్రదాయంగా డప్పుల సవ్వడుల మధ్య గణనాతులను కాలనీల నుండి నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించి ఆయా వీధుల గుండా నగరేశ్వర్ వాడ, మార్కెట్, వన్ టౌన్,గాంధీచౌక్, నాయుడివాడ,బంగల్ పేట, చౌరస్తా, బంగల్ పేట్ గుండా నిమజ్జన శోభయాత్ర జరిగి చివరికి వినాయక సాగర్ చెరువులో ఆయా గణనాతులను నిమజ్జనం చేసారు. పోలీస్ శాఖ ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు చేపట్టారు

## దేశ ప్రధాని మోడీ చిత్రపటాడానికి బిజెపి శ్రేణుల పాలాభిషేకం

– జీఎస్టీతగ్గింపు పేదలకు ఎంతో మేలు



**ఖానాపూర్ సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి) :** కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గింపు తగ్గింపు పట్ల ఖానాపూర్ ప్రాంత బిజెపి శ్రేణులు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. భారతదేశంలో పేద ప్రజలకు మరింత మేలు చేసే విదంగా తగ్గిన జిఎస్టి పన్ను భారం 28% నుండి18% వరకు 12% ఉన్న పన్ను5% తగ్గించి సామాన్యులకు, రైతులకు,మేలు చేసినందుకు ఇన్సూరెన్స్ భీమా పైన విద్యార్థుల చదువుకు సంబంధించిన బుక్స్ పెన్నులు పెన్సిల్ల పైన పన్ను మొత్తం ఎత్తివేసి 0% చేసిన కేంద్రప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్, పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్, జిల్లా నాయకులు నల్ల రవీందర్ రెడ్డి, నాయిని సంతోష్, మదిరే శ్రీనివాస్, చిలుకూరి తిరుమల గిరి, ఇనుముల స్వామి, పొల్సాని అనిల్ రావు, ఎనగందుల నారాయణ, రాపెల్లి రవీందర్, మండల నాయకులు కొండవేణి రమేష్, పుప్పాల పవన్, కాలేరి రాజేందర్, దన్నెల్లి సుధాకర్, కొండ సురేష్, అసం సాయికృష్ణ, బత్తుల నారాయణ, చిలుకూరి వినోద్ కుమార్, పి.నవీన్, తదితరులు ఉన్నారు.

## ఒకే ఒక్కడు..... అందరికీ ఆదర్శం

సొంత డబ్బులతో మొరం తెచ్చి,గుంతలను పూడ్చి వేసిన సామాజిక కార్యకర్త జాడే తిరుపతి









**వాంకిడి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండల కేంద్రంలోని లక్ష్మీ నగర్లో ఏ చిన్నపాటి వర్షానికి ప్రధాన రహదారిపై వరద నీరు చేరడం వల్ల రోడ్డుపై గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనదారులకు, బాటసారులకు ఇబ్బందిగా మారింది, ఎన్నోసార్లు వివిధ పత్రికల్లో కాలనీవాసుల గోడును విన్నపించిన, ఏ అధికారి కూడా పట్టించుకోకపోవడంతో, అధికారుల తీరుపై విరక్తి చెంది, తన సొంత డబ్బులతో ఆటోలో మొరం తెచ్చి, ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలను పూడ్చివేసి, అందరికీ ఆదర్శంగా నిలిచాడు, రోజువారీగా ప్రధాన రహదారిపై నిత్యం 200పై చిలుకు మంది ప్రయాణిస్తుంటారు, చిన్న పెద్ద తేడా లేకుండా వందలాది ద్విచక్ర వాహనదారులు నిత్యం ఈ రహదారిపై నడుస్తూ ఉంటాయి, గుంతల వల్ల పదుల సంఖ్యలో వాహనాలు మెకానికల్ షెడ్డుకు పరిమితమయ్యాయి, స్వతగా ఆటో డ్రైవర్ అయినా జాడే తిరుపతి, సొంత డబ్బులతో మొరం తెచ్చి, గుంతలను పూడ్చివేసి, కాలనీ వాసులకు, యువకులకు, ఆదర్శంగా నిలిచాడు, ఎవరో వచ్చి ఏందో చేస్తారని చూడకుండా తానే శ్రమదానంతో రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి, అటూ అధికారులకు, ఇటూ కాలనీవాసులకు, హీరోగా నిలిచాడు, తిరుపతి చేసిన పనికి అభినందనలు కాలనీ వాసులు తెలియజేస్తున్నారు... ఉద్యమ కెరటం సామాజిక కార్యకర్త జాడే తిరుపతిని సంప్రదించగా ఎవరో వచ్చి ఏమో చేస్తారని చూడకుండా మన సమస్యలను మనమే ముందుకు వచ్చి చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. యువతకు ఆదర్శంగా నిలిచినా, జాడే తిరుపతి.

### నేడు గణేశ నిమజ్జన శోభాయాత్రకు

## శోభయానంగా ముసాబైన మంచిర్యాల

– హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కాషాయపు రంగు వర్ణంగా మారిన మంచిర్యాల జిల్లా కేంద్రం పుర వీధులు

– పలుచోట్ల స్వాగతము పలుకుతూ ఫ్లెక్షిల ఏర్పాట్లు






మంచిర్యాల, 5, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లా కేంద్రం కాషాయపు రంగు వర్ణంగా మారింది. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నేడు గణేశ నిమజ్జన శోభా యాత్రకు శోభయానంగా మంచిర్యాల పట్టణం ముసాబైంది.

హిందూ ఉత్సవ సమితి వారు స్వాగ తము పలుకుతూ పెద్దగా పలు చోట్ల ఫ్లెక్షిలను ఏర్పాట్లు చేశారు. మం చిర్యాల జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో అన్ని ముఖ్యవీధులని మంచిర్యాల పట్టణ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యం లో శనివారం పెద్ద ఎత్తున నిమజ్జన శోభా యాత్ర కార్యక్రమం జరుగు తుండడంతో పట్టణంలోని ఐ.బి అంబేద్కర్ చౌరస్తా, ముఖరం చౌరస్తా వద్ద, రైల్వే స్టేషన్ వద్ద గల ముఖ్య కూడళ్ళ వద్ద కాషాయపు జెండా లతో అలంక రించారు. అదేవిధంగా పట్టణ మొత్తం కాషాబి రంగుల గల తోరణా లను కట్టారు. స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దాంతో మంచిర్యాల పట్టణంలో ప్రత్యేక శోభతో, ప్రత్యేక కళ వచ్చింది. ఎన్నడు లేని విధంగా ఈ సారి భారీ ఎత్తున ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ సిబ్బంది జిల్లా యంత్రాంగం అందర కలిసి నిమజ్జనం రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

అలాగే నిమజ్జన శోభా యాత్ర మార్గాలలో ఉన్న రోడ్డు పైన గుంటలను విగ్రహ రథాలకు మార్గం కోసం అలాగే పలు చోట్ల ఉన్న స్పీడ్ బ్రేకర్ల వద్ద ఎగుడు దిగుడు లను సిమెంట్,ఇసుకతో కలిపిన మట్టిని పోసి మున్సిపల్ సిబ్బంది చదును చేశారు.

**వివిధ పూజ స్టోర్స్ ల వద్ద గిరాకే ...గిరాకి......**

ఇదిలా ఉంటే ముఖం చౌరస్తా, మార్కెట్, రైల్వే స్టేషన్ రోడ్లో గల వివిధ పూజ స్టోర్స్ నా వద్ద కాసేయ జెండాలు పెద్దవి చిన్నవి అలాగే కాషాయ చొక్కాలు, కండువాలు అమ్మకానికి వేలాడదీసి ఉంచారు. పూజ స్టోర్ లన్ని కొనుగోలు చేసే వారితో కళ కళ లాడుతున్నాయి.

సైజును బట్టి పెద్ద,చిఇన జెండాలను 20 రూపాయల నుంచి 150 రూపాయలకు అమ్ముతున్నారు. అంతేకాకుండా వివిధ గణేష్ మండపాల నిర్వాకులు వారి మండపాలకు గుర్తుగా ప్రత్యేకంగా "డ్రెస్ కోడ్ "కోసం నిమజ్జనం రోజు ధరించదానికి తెల్ల ప్యాంట్లు, దోవతులు, అలాగే జుబ్బాలు, వివిధ రకాల చొక్కాలకు పెద్ద ఎత్తున ఆర్డర్ ఇచ్చి తయారుచేసి చేయించుకుని తీసుకు వెళుతున్నారు.

## దేశ భవిష్యత్తు ఉపాధ్యాయులు చేతిలో ఉంటుంది

– క్రమశిక్షణ గల పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దటంలో ప్రధానమైన పాత్ర ఉపాధ్యాయులదే

– బిజెపి నాయకులు తుల మధుసూదన్ రావు



**మంచిర్యాల, 5, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** దేశ భవిష్యత్తు ఉపాధ్యాయులు చేతిలో ఉంటుందని, క్రమశిక్షణ గల పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దటంలో ప్రధానమైన పాత్ర ఉపాధ్యాయులదేనని అని బిజెపి నాయకులు తుల మధుసూదన్ రావు కొనియాడారు .జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్ బాల గణేష్ మండలిలో బిజెపి నాయకులు తుల మధుసూదన్ రావు ఆధ్వర్యంలో 15 మంది ఉపాధ్యాయులను ఘనంగా శాలువులతో సత్కరించి, వారిపట్ల గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు తుల మధుసూదన్ రావు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు ఎప్పుడు విద్యార్థుల భవిష్యత్తుపైనే దృష్టి పెడతారు కానీ, వారి పట్ల ఏ సందర్భంలోనూ కూడా వారి పట్ల ద్వేషం ఉండదని చెబుతూ, తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరిస్తేనే పిల్లల భవిష్యత్తు, తద్వారా దేశం పురోగతి చెందుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల అతి ప్రేమ చూపించడం వల్ల, ఉపాధ్యాయులు పాఠశాలలో పిల్లలకు క్రమశిక్షణ నేర్పిస్తున్న సందర్భంలో దండించినట్లయితే, తల్లిదండ్రులు ఈ రోజుల్లో ఉపాధ్యాయులపై దాడులు చేస్తున్నారని, పలు రకాల సమస్యలకు గురి చేస్తున్నారన్నారు. కానీ ఇక్కడ తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుడు శ్రమిస్తున్నాడని ఆలోచించకపోవడం బాధాకరమని అన్నారు. పిల్లల హక్కుల పేరుమీద ఉపాధ్యాయులపై తీవ్రమైన ఒత్తిడి తేవడంతో పిల్లలు విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడ్డ ఉపాధ్యాయులు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారని, దీనికి తల్లిదండ్రులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అందుకోసం తల్లిదండ్రుల్లో మార్పు రావాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు నిర్మాణం పాఠశాలలోనే జరుగుతుందని దానికి తల్లిదండ్రుల సహకారం అవసరమని పిల్లలని సన్మార్గంలో పెట్టడంలో ఉపాధ్యాయులతో పాటు, తల్లిదండ్రులకు కూడా పెద్ద బాధ్యత ఉంటుందని అన్నారు. అదేవిధంగా గణేష్ మండపంలో మా ఉపాధ్యాయులకు సన్మానం ఉపాధ్యాయ దినోత్సవం రోజు చేయడం వల్ల, గణేష్ మండలలో కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలే కాకుండా, సమాజ హితం కోసం పనిచేసే మాలాంటి వారిని గుర్తించి మరింత రెట్టింపు ఉత్సాహంగా పనిచేసే విధంగా మాకు స్ఫూర్తి నిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బాల గణేష్ మండల నిర్వాహకులకు పలు ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మున్నా రాజా సిసోడియా, కార్యక్రమ నిర్వహకులు తులా మధుసూదన్ రావు, ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజలు అయిన, మంగళంపల్లి శ్రీనివాస్, ప్రసన్న లక్ష్మి, రమా రామాచారి, సరళ దేవి, వాసంతి, గీత రమేష్, కారం శ్రీనివాస్, సత్యం, శోభమల్లికార్జున్ రావు, శ్రీనివాస్ రెడ్డి, మోహన్, శోభారాణి, రమా రెడ్డి, అన్నపూర్ణ, లావణ్య, రాచకొండ సత్యనారాయణ, వడ్నాల సత్యనారాయణ, అరిగెల కిషన్ రావు, జోత్స్న దామోదర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి భవన్‌లో 42,000 పలికిన గణపతి లడ్డు

– వేలం ప్రకటనలో లడ్డు కైవసంచేసుకున్న భూర్ల శంకరయ్య





**ఆదిలాబాద్ టౌన్ సెప్టెంబర్5 ప్రజాజ్యోతి :** ఆదిలాబాద్ పట్టణం శాంతినగర్ పద్మశాలి సంఘం భవనంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి పద్మశాలి గణేష్ మండల్ లడ్డు వేలం పాట కోలాహలంగా జరిగింది. ఈ వేలం పాటలో ఇందిరమ్మ కాలానివాసి పద్మశాలి సంఘం అదిలాబాద్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, చేనేత పద్మ సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు మరియు అదిలాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బూర్ల శంకరయ్య రూ.42,000 వేలం పాట పాడి లడ్డు కైవసం చేసుకున్నారు. కులస్తులు వారికి మహా గణేష్ ని కృపా కటాక్షం ఎల్లప్పుడు ఉండాలని మహా గణనాథుని ప్రార్థిస్తూ వారికి పద్మశాలి గణేష్ మండల్ తరఫున ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అన్నదానా కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కులస్తులు పాల్గొన్నారు.

## బొజ్జ గణపయ్యా.... మమ్మాదుకోవయ్య

– భక్తిశ్రద్ధలతో వైభవంగా గణపతి హోమం





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో గల శాస్త్రీ నగర్లో వినాయక నవరాత్రుల సందర్భంగా వినాయక మండలి వద్ద వివిధ రకాల అలంకరణలో దీపోత్సవాన్ని జరిపారు. అలాగే గణపతి హోమం నిర్వహించారు. ఈ హోమకార్యక్రమం స్థానిక పండితులు ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ శాస్త్రోక్తంగా నిర్వహించారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన, గణపతి పూజ, పుణ్యావాచనం, రక్షాబంధనం, వినాయకుడికి అభిషేకం, అష్టోత్తర శతనామార్చన, మహా హారతి హోమ కుండంలో అగ్నిప్రతిష్ట చేసి పంచసూక్త హవనం, లక్ష్మీ గణపతి యాగం చేశారు. అనంతరం మహాపూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ ఈ హోమంద్వార అందరికి సర్వదోషాలు తొలగిపోయి ఆ వినాయక పరిపూర్ణ అనుగ్రహం కలుగుతుందని అన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ వినాయకుని అనుగ్రహాన్ని పొందారు.

## మండలంలోని పలు సమస్యలపై ఎంపీకి వినతిపత్రం అందజేత



**జన్నారం, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో మండలంలోని పలు సమస్యలపై శుక్రవారం రోజున ఆదిలాబాద్ జిల్లా ఎంపీ గెడం నగేష్ కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని రోటి గూడ గ్రామంలో హై లెవెల్ వంతన, మహమ్మదాబాద్ నుంచి రోటిగూడ గ్రామ చివరి వరకు బిటి రోడ్డు నిర్మాణం, లక్ష్మీదేవి టెంపుల్ రోడ్డు, స్కూల్ నుంచి నల్ల పోచమ్మ వరకు రోడ్డు, జన్నారం మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి , మండల కేంద్రంలో ప్రధాన వారికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ సిస్టం, బాదం పెల్లి ఆలుగు ఒర్రె పై బ్రిడ్జి నిర్మాణం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం వంటి సమస్యలపై ఎంపీ గడం నగేష్ కు వినతి పత్రం అందజేయగా ఆయన అనుకూలంగా స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు బిజెపి మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కొంతం శంకరయ్య, మేడ నరహరి, సేపూరి గోపాల్, ఉప్పు రాజన్న, నీరటి శ్రీనివాస్, శివనురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

– ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**జన్నారం, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు శాయశక్తుల కృషి చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ అన్నారు. నూతనంగా ఎన్నికైన ఖానాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆత్రం రాహుల్, ఖానాపూర్ నియోజకవర్గ యూత్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మండాడి నానేశ్వర్, మండల యూత్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు షాకీర్ అలీ, రాహుల్ యాదవ్‌లు తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పచెప్పిన ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌ను శుక్రవారం రోజున క్యాంప్ కార్యాలయంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలని అన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గురువులకు సన్మానం





**జన్నారం, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి) :** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మంచిర్యాలకు చెందిన విశ్రాంత న్యాయమూర్తి కనికరం రాజన్న తనకు విద్యాబుద్ధులు నేర్పిన మండలంలోని కిష్టపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు నోముల రాజమౌళిని పాదపూజ చేసి ఘనంగా సన్మానించారు. అలాగే మండల కేంద్రంలోని శ్రీలంక కాలనీ లోని సిద్ది వినాయక గణేష్ మండలి ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన మరియు పదవిలో ఉన్న ఉపాధ్యాయులు అడ్డగురి భూమన్న, అజ్మీర భీమ్లాల్, ఎర్ర ప్రవీణ్, పిరాజి, బీర్షా, నరసయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మామిడి శంకర్, శేషారావు మహేష్ బాబు, వి.శేఖర్, ప్రశాంత్ హనుమాన్ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తి చేయాలి

– క్లస్టర్ సమావేశంలో ఎంపీడీవో రత్నాకర్ రావు



**ఖానాపూర్ సెప్టెంబర్ 5(ప్రజాజ్యోతి) :** ప్రజా ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఖానాపూర్ ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావు కోరారు మండలంలోని రాజుల గ్రామపంచాయతీ కేంద్రంగా క్లస్టర్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు ఇందులో ఐదు గ్రామపంచాయతీలకు చెందిన లబ్ధిదారులను మేస్త్రీలను ఇందిరాబా కమిటీ సభ్యులను పిలిపించి సమావేశం జరిపి చర్చించారు ఇందులో రాజురా చందు నాయక్ తండ దాసు నాయక్ తండ సింగపూర్ బావ పూర్(ఆర్) గ్రామాల్లోని ఇండ్లను పరిశీలించారు మేస్త్రీలు బాలయ్య హైదర్ శ్రీహరి లక్ష్మణ్ నాతోపాటు మాజీ సర్పంచులు చిన్నం రవీందర్ నిమ్యా నాయక్ ఇందిరామా కమిటీ సభ్యులు ఫరీద్ లావణ్య గంగవ్వ లక్ష్మణ్ సుజాత నారాయణరెడ్డి తదితరులు పాల్గొని నిర్మాణాలకు మొన్నటి వరకు వర్ష భావం వల్ల కొంత జాతకం జరిగిందని సిమెంటు ఇటుక రవాణా ఆగిపోవడం వల్ల జాప్టన్ జరిగిన ప్రస్తుతం పనులను ప్రారంభించామని తెలిపారు ప్రభుత్వం విధించిన గడువులోగా మేస్త్రీలు నాణ్యతగా ఇల్లు కట్టాలని ఎంపీడీవో ఆదేశించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



ఏ దేశంలోనైనా అభివృద్ధికి

# విద్యనే మూలస్తంభం: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 05 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఏ దేశంలోనైనా అభివృద్ధికి విద్య మూలస్తంభం, దేశ పురోగతిని నడిపించే పౌరులను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నగరంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ పడటానికి అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానంతో వ్యక్తులను శక్తివంతం చేయడానికి ఉపాధ్యాయుడు కీలక పాత్ర పోషిస్తారు అని ఆయన చెప్పారు. విద్యార్థులను మార్గదర్శకత్వం చేయడం, వారి సామర్థ్యాన్ని గుర్తించడం, వారిపై నమ్మకం ఉంచడం, వారికి అవగాహన కల్పించడం, వారిని ప్రోత్సహించడం, వారికి బోధించడం మరియు తద్వారా రేపటి నాయకులను రూపొందించడం ద్వారా దేశ భవిష్యత్తును ఉపాధ్యాయులు రూపొందిస్తారని ఆయన చెప్పారు. సమాజంలో గురువు ప్రాముఖ్యతను ఒకే ఒక కోట్‌లో సంగ్రహించవచ్చు మంచి గురువు కొవ్వొత్తి లాంటివాడు, అది ఇతరులకు మార్గాన్ని వెలిగించడానికి తనను తాను వినియోగించుకుంటుంది అని చెప్పారు. పాఠశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో ఉపాధ్యాయులు అందించే విద్య మరియు మార్గదర్శకత్వం విద్యార్థులను వైద్యులుగా, న్యాయవాదులుగా, చార్టర్డ్ అకౌంటెంట్లు మరియు ఇంజనీర్లుగా, రాజకీయ నాయకులుగా వివిధ కెరీర్ మార్గాల్లో రాణించడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను ఆయన ఘనంగా సన్మానించారు. అంతకుముందు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, వాగ్దేవి జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకట్ రెడ్డి, పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు శ్యాం బాబు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, అంజద్, రాషెద్ ఖాన్, సిఎంఓ సుధాకర్ రెడ్డి, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పాటిస్తేనే వ్యాధులకు దూరం

– కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో " ఫ్రైడే డ్రైడే " – ఆఫీసర్ రవీందర్ రెడ్డి



**చిన్నంబావి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం "ఫ్రైడే – డ్రై డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగింది. హాస్టల్ వర్కర్లు, విద్యార్థులు కలిసి హాస్టల్ ఆవరణతో పాటు చుట్టుపక్కల ప్రదేశాలను శుభ్రం చేశారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రత చేయించారు. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ "ఆరోగ్యమే మహాభాగ్యం అన్నది పెద్దల మాట. ఆరోగ్యం బాగుండాలంటే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అత్యంత అవసరం. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చు" అని అన్నారు. అలాగే, భారతదేశ రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన పుట్టినరోజును ప్రతి సంవత్సరం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న విషయాన్ని విద్యార్థులకు వివరించారు. "అన్నదానం మన ఆకలి తీరిస్తే, అక్షరదానం మనలోని అజ్ఞానాన్ని తొలగిస్తుంది. ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతాయుతమైన పౌరులను తయారు చేస్తారు. అందుకే గురువుల ఋణం ఎప్పటికీ మరచిపోలేం" అని చెప్పారు. ముస్లిం మత స్థాపకుడు ప్రవక్త మహమ్మద్ పుట్టినరోజు సందర్భంగా ముస్లిం ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త బోధించిన మానవత్వం, మంచితనం ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని కోరారు. అదే విధంగా వినాయక నిమజ్జనం శాంతియుతంగా జరగాలని, ఎటువంటి విఘ్నాలు లేకుండా సమాజంలో ఐక్యత నెలకొనాలని విఘ్నేశ్వరుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వర్కర్లు నరేష్, గోవిందు తదితరులు పాల్గొని శ్రామదానం చేశారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే క్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# అనాధలుగా ఉన్న చిన్నారులకు నేను అండగా ఉంటా

– చిన్నారుల చదువు బాధ్యత నేను తీసుకుంటా – బాసు హనుమంతు నాయుడు





**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 05:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన రాముడు,సంధ్య దంపతులు చేపల వేటకు వెళ్లి మూడు రోజుల క్రితం తాటికుంట రిజర్వాయర్లో ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలిసిందే,చిన్నారుల తల్లిదండ్రులు చనిపోవడంతో చిన్నారులు అనాధలుగా మిగిలిపోయారు. శుక్రవారం చిన్నారుల కుటుంబసభ్యులు గద్వాల బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు వారి స్వగృహం నందు కలువడం జరిగింది. తాటికుంట గ్రామా చిన్నారుల భవిష్యత్తుపై బాసు హనుమంతు నాయుడు చిన్నారుల చదువు బాధ్యత నేను తీసుకుంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ గద్వాల ఇన్చార్జి బాసు హనుమంత నాయుడు.

# చిన్నంబావి మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

– బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య – కొల్లాపూర్ నియోజక వర్గ కన్వీనర్ మేకల శ్రీనివాసులు

– చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య – మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ



**చిన్నంబావి, మండలం సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):** చిన్నంబావి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేసి పూలమాలతో అలంకరించారు. ఈ సందర్భంగా మండల వాల్మీకి చౌరస్తా దగ్గర పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, కొల్లాపూర్ నియోజకవర్గ కన్వీనర్ మేకల శ్రీనివాసులు యాదవ్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజల కోసం తీసుకున్న కీలక నిర్ణయాలు సానుకూల ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా జీవిత మరియు ఆరోగ్య బీమా ప్రీమియంపై జిఎస్టి రద్దు చేసి ప్రతి ఒక్కరికి ఆరోగ్య, ఆర్థిక భద్రత అందుబాటులోకి తీసుకువచ్చారని అభినందించారు. అలాగే పాలు, పండ్లు, పాఠశాల సామగ్రి, వ్యవసాయ పరికరాలు, ఎరువులు వంటి అవసరమైన వస్తువులపై జిఎస్టి 0% నుండి 5%కు తగ్గించడం విద్యార్థులకు, రైతులకు గొప్ప ఉపశమనంగా మారిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు ఉగ్ర నరసింహా, మేకల చెన్నయ్య, గణేష్ రెడ్డి, సంపత్ కుమార్, హిట్లర్ నరసింహా, తగరం మద్దిలేటి, వకీల్ బాలకృష్ణయ్య, మేకల కుర్మయ్యతో పాటు కార్యకర్తలు, గ్రామ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రజాస్వామ్య అభివృద్ధికి జర్నలిస్టుల కృషి ఎంతో అవసరం

– జడ్చర్ల ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి ఘన సన్మానం చేసిన ఉపాధ్యాయ సంఘం (తపస్)

– తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు సునీల్ కుమార్



**జడ్చర్ల, సెప్టెంబర్ 05, ప్రజా జ్యోతి** ప్రజాస్వామ్య బలపాటుకు జర్నలిస్టుల కృషి ఎంతో అవసరమని, వారు కేవలం వార్తలకే పరిమితం కాకుండా సమాజ మార్పు కోసం నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (%ూఖూ%) మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సునీల్ కుమార్, గడ్డం బాబు నాయుడు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధ్యక్షులుగా ఎన్నికైన కృష్ణ మూడు దశాబ్దాలుగా ఈ వృత్తిలో రాణిస్తున్నారని, ఎంతో కష్టనష్టాలకోర్చి ముందుకు సాగే బరువైన బాధ్యత గల వృత్తే జర్నలిస్టు వృత్తి అని అన్నారు. జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టేవారే కాకుండా, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వంతెనలుగా నిలుస్తారు. వారి పాత్ర సమాజంలో మార్పును తీసుకువచ్చే శక్తిగా ఉంటుంది. నిజాయితీ, ధైర్యంతో పనిచేసే జర్నలిస్టుల వలనే ప్రజాస్వామ్యం బలపడుతుంది" అని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వి. కృష్ణ, ఉపాధ్యక్షుడు తెలుగు శేఖర్, ప్రధాన కార్యదర్శి సుల్తాన్, సంయుక్త కార్యదర్శి మల్లేష్, కోశాధికారి ప్రభాకర్, ఈసీ మెంబర్లు సీనియర్ జర్నలిస్టు తాంబూలం శ్రీనివాస్, కిరణ్మై లను శాలువా పూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మధుసూదన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, కృష్ణ గౌడ్, ఎలకంటి భాస్కర్, రవీందర్, రామనాథం, రాజు, నరేష్, సతీష్, శ్రీను, శ్రీనివాసులు శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్లపై కమిషన్ల వ్యవస్థను అరికట్టాలి

– కొనుగోలు దారులు స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలి – గద్వాల వర్తక వ్యాపారుల డిమాండ్



**గద్వాల సెప్టెంబర్ 05(ప్రజై జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంతో పాటు పలు మండల కేంద్రాల్లో వున్న వర్తక వ్యాపారులు విక్రయిస్తున్న వివిధ వస్తువులపై కమీషన్ల కకృత్తిని అరికట్టాలని,కస్టమర్లకు నాణ్యమైన వస్తువులను విక్రయించాలని, కొనుగోలు దారులు స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలనీ గద్వాల వర్తక వ్యాపారుల సంఘం అధ్యక్షుడు మాస్టర్ శ్రీహరి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అక్షయ బ్యాంకెట్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వర్తక వ్యాపారులు మాట్లాడుతూ, మార్వాడీలు గో బ్యాక్ మా నినాదం కాదని,వారిని ఎప్పుడూ కూడా సోదబవంతో చూశామని వారన్నారు. వేరే రాష్ట్రం నుండి వచ్చి మన ప్రాంతంలో వ్యాపారాలు చేసే వారు రోజు రోజుకు పెరుగుతున్నారని,ఇది ఇలాగే కొనసాగితే స్థానిక వ్యాపారులు ఉనికి కోల్పోయే ప్రమాదం వుందన్నారు. కాబట్టి ఇప్పటి వరకు వచ్చినవారు చాలని,వ్యాపారం కోసం ఇకపై మన ప్రాంతానికి కొత్త వారు రాకుండా చూడాలని వారు కోరారు. ప్రభుత్వం కూడా తెలంగాణ వ్యాప్తంగా స్థానిక వ్యాపారులకు ప్రాధాన్యత కల్పించాలని,స్థానికులకు వ్యాపార అవకాశాలు 80 శాతం కల్పించి,ఇతర రాష్ట్రాల వారికి 20 శాతం అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల వ్యాపారులు విస్తృతంగా పెరుగుతున్నారని,ఇది ఇలాగే కొనసాగితే తెలంగాణ ప్రాంత వ్యాపారులు వలసలు వెళ్లే పరిస్థితులు నెలకొంటాయన్నారు. మన నీళ్ళు,నిధులు, నియామకాలు మనకే కావాలని పోరాడి తెచ్చుకున్న మన తెలంగాణలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ యువత ఉపాధి కోసం వివిధ వ్యాపారాలను నెలకొల్పుతున్నారని,ప్రభుత్వం ఇతర రాష్ట్రాల వ్యాపారులను క్రమబద్ధీకరన చేసి స్థానిక యువత వ్యాపారులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. హైదరాబాదు లాంటి పెద్ద నగరాలలో కోటి,హ్యాబిట్స్,ఉస్మాన్ గంజ్,బేగం బజార్,ట్రూప్ బజార్ లాంటి ప్రాంతాలలో ఇతర రాష్ట్రాల వారి వ్యాపార సంస్థలే ఎక్కువగా ఉన్నాయన్నారు. అదేవిధంగా మన ప్రాంతంలో కూడా ఇతర రాష్ట్రాల వ్యాపారులు రోజు రోజుకు పెరుగుతున్నారని వారు అమ్మే వస్తువులలో నాణ్యమైన మొదటి రకం కంటే నాణ్యత లేని రెండవ రకం వస్తువుకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి తక్కువ రేట్లకు కస్టమర్లకు అంటగడుతున్నారని అన్నారు. దీంతో నాణ్యమైన మొదటి రకం వస్తువులను అమ్మే వ్యాపారులు రెండవ రకం ధరకు ఆ వస్తువును అమ్మలేక పోతున్నామని,మార్కెట్లో రెండవ రకం వస్తువుల విక్రయాలను అరికట్టాలని డిమాండు చేశారు. రెండవ రకం నాణ్యతలేనీ చౌకధర వస్తువుల వల్ల నాణ్యమైన వస్తువులను అమ్మే మాకు,రెండవ రకం కొనుగోలు చేసే కస్టమర్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందనీ తెలిపారు. సంపాదనే ధ్యేయం కాకుండా కస్టమర్ల అవసరాలను,వారి శ్రేయస్సును కూడా చూడాల్సిన బాధ్యత వ్యాపారులకు ఉండాలని వారన్నారు. పది సంవత్సరాల క్రితం కమీషన్ల సంస్కృతి లేదని,ఇతర రాష్ట్రాల వ్యాపారులు వచ్చినప్పటి నుండి కమీషన్ల సంస్కృతి నెలకొందని,ఈ కల్తీ వ్యాపారంలో జరుగుతున్న కమీషన్ల సంస్కృతిని అరికట్టి స్థానిక వ్యాపారులకు,కస్టమర్లకు మేలు చేకూరేలా అధికారులు,రాజకీయ నాయకులు,స్థానికులు అందరూ సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి వి.శ్రీనివాసులు ఆచారి,ఉపాధ్యక్షులు చల్లా శ్రీధర్,సహాయ కార్యదర్శి విష్ణు ఆచారి,సభ్యులు మధు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**పెబ్బేరు సెప్టెంబర్ 05( ప్రజా జ్యోతి ):** పెబ్బేరు మండలం మాలపల్లి గ్రామానికి చెందిన గొల్ల విష్ణు గత వారం రోజుల క్రితం మృతి చెందారులిఈ క్రమంలో శుక్రవారం గ్రామానికి వెళ్లిన వనపర్తి శాసనసభ్యులు గౌరవ తూడి మేఘారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విష్ణు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు గత కొన్ని రోజులుగా కాలేయ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటు మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీను మాజీ అధ్యక్షుడు రంగన్న రాముడు చంటి మహదేవుడు అశోకు ఉమేష్ రమేషు విష్ణు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్వలో నిమజ్జనానికి తరలిన గణనాథులు



**నర్వసెప్టెంబర్4( ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో నీ ఆయా వాడలలో పూజలందుకున్న గణనాథులు గురువారం రాత్రి నిమజ్జనానికి తరలించారు, ఈ సందర్భంగా గ్రామములోని పురవీధుల గుండా భారీ ఎత్తున యువతి యువకులు ఆటలు పాటలతో గణేష్ నిమజ్జనం ముందర డాన్సులు కోలా మేళాలతో ముందుకు సాగాయి, లడ్డు వేలం పాటలతో అంగరంగ వైభవంగా అర్ధరాత్రి వరకు నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ నిమజ్జన కార్యక్రమంలో కర్రెమ్మ గుడి వద్ద అంబేద్కర్ నగర్ వినాయకుడు, వాల్మీకి సంఘ వినాయకుడు, తదితర వాడలలో అని వినాయకులను గ్రామస్తులు నిమజ్జనానికి తరలించారు, ఈ కార్యక్రమాలలో ఆయా వాడల వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు



**దేవరకద్ర సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి** యూరియా కోసం రైతన్నలు మరోసారి రోడ్డు ఎక్కారు. దేవరకద్ర మండల కేంద్రంలో శుక్రవారం రైతులు యూరియా కోసం స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో రైతులు ధర్నా నిర్వహించారు. యూరియా పంపిణీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని రైతులు ఆరోపణలుచేస్తున్నారు. ప్రభుత్వం యూరియా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. ధర్నా వల్ల అటు ఇటు వాహనాలు రాకపోక లకు తీవ్ర అంతరం ఏర్పడింది. ప్రభుత్వం వెంటనే రైతులకు యూరియా సరఫరా చేయని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులదే కీలక పాత్ర



**జడ్చర్ల, సెప్టెంబర్ 05, ప్రజా జ్యోతి** ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టు మిత్రులదే కీలక పాత్ర ఉంటుందని జడ్చర్ల వాసవి క్లబ్ అధ్యక్షులు చిత్తనూరు రామకృష్ణ అన్నారు. శుక్రవారం జడ్చర్ల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో ఇటీవల నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన వి.కృష్ణ ను, ఉపాధ్యక్షుడు తెలుగు శేఖర్, ప్రధాన కార్యదర్శి సుల్తాన్, సంయుక్త కార్యదర్శి మల్లేష్, కోశాధికారి ప్రభాకర్లను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు శ్యామ్, సత్యం జయప్రకాశ్, శివరాజ్ సైతం సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోశాధికారి హెచ్ఎం నవీన్, మేడిశెట్టి రామకృష్ణ, కండే కృష్ణ, బాదం రాఘవేందర్, కొండూరు వెంకటేష్, అక్షయ్ ఆగిరి లక్ష్మయ్య, దాచేపల్లి చంద్రయ్య, మంచన గణేష్, జి.పి ప్రవీణ్, కేవీస్ ఆనంద రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మగ మృతదేహం

**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 05:** జోగులంబ గద్వాల జిల్లా రైల్వే హెడ్ కానిస్టేబుల్ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని మగ మనిషి మృతదేహం వయస్సు 40-45 సం" వరకు ఉండవచ్చు అయితే గుర్తు తెలియని రైలు బండిలో ప్రయాణం చేస్తూన సమయములో ప్రమాదవశాత్తు శ్రీరామనగర్ రైల్వే స్టేషన్ పరిధిలో రైలు బండి నుండి జారి పడి చనిపోయాడు, చనిపోయిన వ్యక్తి శరీరంపై ఉన్నటువంటి తెలుపు రంగు ఫుల్ షర్ట్ మరియు ఎలిఫెంట్ బ్లాక్ జీన్స్ పాంట్ కలవు. ఈ చనిపోయిన వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే 8341252529 ఈ నెంబర్ కి ఫోన్ చేయవలెను. ఈ మృతదేహం గద్వాల గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉంచడమైనది.



## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా..

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల,సెప్టెంబర్ 05, (ప్రజా జ్యోతి) :** నడికూడా మండలం రామకృష్ణాపురం గ్రామంలో ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందిన సింగిరెడ్డి ఇంద్ర,యార సంధ్యారాణి, ఎరుకల రాజు కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి శుక్రవారం రోజున పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ కార్యకర్తలు ఎరుకల కృష్ణమూర్తి, ఎరుకల శ్రీనివాస్, పెండ్లి సాయి లను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలిన జిపిఓలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 05, (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లాకు సంబంధించి గ్రామ పంచాయతీ పాలన అధికారులు (జిపిఓలు) నియామక పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకునేందుకు శుక్రవారం హైదరాబాద్ కు తరలి వెళ్లారు. హైదరాబాద్‌లో నియామక పత్రాలను స్వీకరించేందుకు హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం నుండి జిపిఓల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. హనుమకొండ జిల్లాకు సంబంధించి 110 మంది జిపిఓలు మూడు బస్సుల్లో హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ పరిపాలనాధికారి గౌరీ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గురువులను సన్మానించిన మల్లేశం గౌడ్



**పరకాల, సెప్టెంబర్ 05, (ప్రజాజ్యోతి) :** గురుపూజ సందర్భంగా పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ శుక్రవారం తన గురువులను గౌరవించారు. ఈ సందర్భంగా ఆయన తనకు విద్యాబోధన చేసి, జీవితానికి ఒక మార్గం చూపిన ఆముదాలపెల్లి తిరుపతి, దండ్రే దశరథం ల ఆశీస్సులు తీసుకొని వారిని సన్మానించారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ, "జీవితంలో విజయపథం వైపు నడిపించేది గురువులే. వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ మనకు రక్షణ కవచంలా ఉంటాయి. నన్ను తీర్చిదిద్దిన గురువులను సన్మానించడం నాకు ఎంతో గర్వంగా, సంతోషంగా ఉంది" అని తెలిపారు.

## విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో సదానిరంజన్ సిద్ధాంతికి ఘనంగా సన్మానం



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామం శ్రీ పశుపతినాథ్ స్వామి దేవస్థానం ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల కార్యక్రమాలలో పూజలు అత్యంత వైభవోపేతంగా ఘనంగా నిర్వహించినందుకు శ్రీ మాత సంఘం సభ్యులు మహర్షి సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. నవరాత్రి కార్యక్రమాల్లో హిందూ ధర్మం గురించి ప్రజలందరికీ చైతన్యపరిచే విధంగా ఉపన్యాసాలు వేద విషయాలు వివరించి హిందూ ధర్మాన్ని అందరూ తప్పకుండా ఆచరించాలని అప్పుడే ఆధ్యాత్మిక భావం పూర్తిస్థాయిలో అర్థమైతుందని వివరించారని నవరాత్రి ఉత్సవ సంఘ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సదానిరంజన్ సిద్ధాంతి శ్రీమాతా సంఘ సభ్యులు శ్రీ మహర్షి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## లక్కీడ్రాలో లడ్డు కైవసం చేసుకున్న నవీనిత్ రెడ్డి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05, (ప్రజాజ్యోతి) :** హనుమకొండ పోచమ్మ కుంట రెయిన్ బో హైస్కూల్ దగ్గర ఏర్పాటుచేసిన శ్రీ శివపుత్ర గజానన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు గణపతి లడ్డు లక్కీ డ్రా లో కరివేద నవనీత్ రెడ్డి దక్కించుకోవడం జరిగింది. శివపుత్ర గజానన మండలి వారు వారి కాలనీలో ఏర్పాటు చేసుకున్న గణపతికి ఒక్కొక్కరికి 21 రూపాయితో లక్కీ డ్రా లో పాల్గొనేందుకు అవకాశం ఇవ్వగా అందులో 21 రూపాయి కట్టి డ్రాలో పాల్గొనగా నవనీత్ రెడ్డికే దేవుడి ప్రసాదం దక్కడంతో అతని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆటపాటలతో సాంస్కృతి కార్యక్రమంలో అలరించిన విద్యార్థులు

ఆల్టిట్యూడ్ స్కూల్ కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు





**ఎల్కతుర్తి సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఆల్టిట్యూడ్ స్కూల్‌లో విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని స్కూల్ కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక విషయాలు విద్యార్థిని విద్యార్థులకు ఈ కార్యక్రమాల ద్వారా తెలియజేయడం జరుగుతుందని హిందూ ధర్మాన్ని ఆచరించడానికి సరైన వేదికగా నవరాత్రులు ఏర్పాటు చేశారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆటపాటలతో సాంస్కృతి కార్యక్రమంలో అలరించిన విద్యార్థులు స్కూల్ కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతి స్కూల్ ఉపాధ్యాయులు సురేష్, కృష్ణ, కిషోర్, ఆశ, శ్వేత, సరిత, అనుష, లావణ్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## డిస్నీల్యాండ్‌లో ఘనంగా జాతీయ గురుపూజోత్సవం, వినాయక నిమజ్జనం



**దామెర, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** దామెర మండలం ఓగులాపూర్ లోని డిస్నీల్యాండ్ హై స్కూల్ లో గురువారం రోజున ఎంతో ఘనంగా జాతీయ గురుపూజోత్సవాన్ని జరుపుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి చిత్రపటానికి పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీ నివాసం పూలమాలలు సమర్పించారు. కరస్పాండెంట్ శ్రీమతి బాలుగు శోభా రాణి, డైరెక్టర్లు దయ్యాల రాకేష్ భాను, దయ్యాల దినేష్ చందర్ జ్యోతి ప్రజ్వలన గావించారు, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. తల్లిదండ్రుల తర్వాత గురువుది ప్రత్యేక స్థానం అని విద్యార్థులలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని అందించడంలో మరియు పుస్తక పాఠాలే కాదు జీవిత పాఠాలు కూడా బోధించడంలో గురువు ముందు ఉంటారని దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉంటుందని ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను తమ పిల్లలుగా భావించి ఉత్తమ విద్యార్థులుగా తయారు చేయాలని అన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో మెదులుకొని ఉపాధ్యాయులు చెప్పినట్లు విని ఉత్తమ విద్యార్థులుగా ఎదిగి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పండుగ వాతావరణం తలపించేలా 70 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను భక్తి ప్రవత్తులతో సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు. తర్వాత జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల ఉపన్యాసాలు, కవితలు, పాటలు, నృత్యాలు ఉపాధ్యాయులను మరియు తోటి విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గురుపూజోత్సవం అనంతరం సుమారు 850 మంది విద్యార్థులతో వినాయక నిమజ్జనం కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో, అద్భుతమైన నృత్యాలతో అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరిగినది.

## బై బై గణేశా....వెళ్లి రావయ్యా గణపయ్య ... వెళ్లి రావయ్యా







**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** కొత్తకొండ వీరభద్రుడు సన్నిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాల ఉద్వాసన కార్యక్రమం ప్రముఖ శైవ క్షేత్రం కొత్తకొండ వీరభద్రుడు సన్నిధిలో అణాధిక లక్ష్మీ గణపతిగా వేంచేసి ఉన్న స్వామివారికి తొమ్మిది రోజులు శైవాగమోక్త ప్రకారంగా స్వామికి వివిధ అలంకారాలు గావించి చివరి రోజు స్వామివారి పూర్ణ దర్శనం విశేష అలంకరణలతో ప్రత్యేకంగా అర్చకులు తాడికొండ వినయ్ శర్మ, శివకుమార్ శర్మ, శరత్ చంద్ర, గారి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణాధికారి పి కిషన్ రావ దేవాలయ ఉప ప్రధాన అర్చకులు కంచనపల్లి రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు శ్రీకాంత్ శర్మ, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని గ్రామాలలో గత తొమ్మిది రోజులుగా భక్తిశ్రద్ధలతో వినాయకుడిని ప్రతిష్టించి పూజించి గురువారం పిల్లాపాపలతో యువకులు మహిళలు ఉత్సవ కమిటీ నాయకులు గణేష్ విగ్రహాలను గ్రామంలో వీధుల వెంట తీసుకువెళ్లి గ్రామాలకు ఆనుకుని ఉన్న చెరువులలో కుంటలలో ఘనంగా నిమజ్జనం చేశారు.ఆదిదేవుడిని నవరాత్రుల పాటుగా నిష్టంగా కొలిచిన భక్తులు మండలంలోని ముల్కనూర్, గట్ల నర్సింగాపూర్, కొత్తకొండ, చంటయ్యపల్లి, మల్లారం, భీమదేవరపల్లి, వంగర, కొత్తపల్లి మాణిక్య పూర్, కొప్పూర్ తదితర గ్రామాలలో అందుబాటులో గల జలాశయాలలోను చిన్న పెద్ద తేడాలు లేకుండా భక్తులందరూ ఉత్సాహంగా నిమజ్జనంలో పాల్గొని కోలాటాలు, సౌండ్ సిస్టంతో భక్తి పాటలతో బయలుదేరారు. పలు మండపాల వద్ద లడ్డు, వేలంలో భక్తులు భారీ స్థాయిలో పోటీపడ్డారు. వేలంపాటల అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు గణపతి పప్పా మోరియా అంటూ వినాయకులను చెరువులలో నిమజ్జనం చేసి నీళ్లు చల్లుకొనిన ఉత్సవ కమిటీ సభ్యులు తిరిగి ఇళ్లకు చేరుకున్నారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముల్కనూర్ ఎస్సై రాజు,వంగర ఎస్సై దివ్య, పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కల్వకుంట్ల కుటుంబంలో అక్రమ ఆస్తుల పంచాయతీ

- గత ప్రభుత్వం దేవాదులను పట్టించుకోలేదు - ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**లింగాల గణపురం సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి) :** లింగాల ఘనపూర్, దేవరుప్పుల, గుండాల మండలాలకు ఒక్క పంటకు కాదు రెండు పంటలకు సాగు నీరు అందిస్తాం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ప్రభుత్వం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, పాలకుర్తి యశస్విని రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ తో కలిసి లింగాల ఘనపూర్ మండలం నవాబ్ పేట రిజర్వాయర్ నుండి నీటి విడుదల చేశారు రిజర్వాయర్ గేట్ వాల్ ఓపెన్ చేసి నీటిని విడుదల చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబంలో కల్లోలనికి కాళేశ్వరం ద్వారా సంపాదించిన వేల కోట్లు, ధరణి ద్వారా సంపాదించిన వందల ఎకరాల అక్రమ ఆస్తుల పంపకాల పంచాయతీనే కారణమని అన్నారు. గత ప్రభుత్వం దేవాదులను పట్టించుకోలేదని, ఎంత సేపు కాళేశ్వరం మీద వేల కోట్లు కూడబెట్టుకోవాలనే చూసారు తప్పితే ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలనీ ఆలోచించలేదని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ వనరులను దోచుకున్నారని, అలా అక్రమంగా దోచుకున్న సొమ్ము వల్లే ఈనాడు కల్వకుంట్ల కుటుంబంలో ఇలాంటి పరిస్థితి నెలకొందని అన్నారు. లింగాల ఘనపూర్ మండలంలో మొట్ట మొదటి సారి కాలువలలో నీళ్లు పారడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ వరకు ఉన్న ప్రధాన కాలువ చెట్లతో, పూడికతో నిండి ఉండేదని అందువల్ల నవాబ్ పేట వరకు నీరు వచ్చేది కాదని తెలిపారు. ఘనపూర్ నవాబ్ పేట ప్రధాన కాలువను మరమ్మత్తు చేసి సిసి లైనింగ్ వేసేందుకు 148కోట్లు మంజూరు తీసుకువచ్చి పనులు చేయించడం ద్వారానే నేడు నవాబ్ పేట నిండు కుండలా మారిందని తెలిపారు. 3నియోజకవర్గాలలోని లింగాల ఘనపూర్, దేవరుప్పుల, గుండాల మండలాలలో 43వేల ఎకరాలకు ఈ నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారానే సాగు అందుతుందని తెలిపారు. ఈ మూడు మండలాల రైతులకు ఒక్క పంటకు కాదు రెండు పంటలకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. అందుకు ప్రణాళిక ప్రకారం నీటి విడుదల చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదల ఉంటుందని, ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో వచ్చే నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏత్తైన ప్రాంతానికి సాగు నీరు అందించేందుకు 2003లో నీటి పారుదల శాఖ మంత్రిగా దేవాదుల మొదటి దశ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఆనాడు దేవాదుల ను దేవతలకే సాధ్యం కాదని విమర్శించారని తెలిపారు. ఈనాడు దేవాదుల లేకపోతే జనగామ ప్రాంతం ఎడారిగా మారేదని వివరించారు. 2నుండి 3వేల కోట్లు ఖర్చు చేస్తే దేవాదుల ద్వారా 6లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందని అన్నారు. గత ప్రభుత్వం దేవాదులను నిర్లక్ష్యం చేసిందని కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఈ పాలసీకి దేవాదుల సరిగ్గా సరిపో యిందని తెలిపారు. అందులో భాగంగానే దేవాదుల పెండింగ్ పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. తాజాగా దేవాదుల 3వ దశ ప్యాకేజీ 6 సవరించిన అంచనాలతో పాటు 1015కోట్ల నిధుల విడుదలకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఈ పనులను కూడా ఏడాదిలో పూర్తి చేసి 4నియోజకవర్గాల్లోని 68వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, దేవాదుల చీఫ్ ఇంజనీర్ సుధీర్, ఈఈ, ఆర్డివో, తహసీల్దార్, ఎంపిడివో, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్, మండల మాజీ జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గూగులోతు పిక్లీ కుటుంబ సభ్యులను పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్



**రాయపర్తి, సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలం, సూర్యతండాగ్రామంలోమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ చక్రు నాయక్ సతీమణి గుగులోతు పికిలి ఆనారోగ్యంతో మరణించగా, వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్నతొర్రూరు బ్లాక్ అధ్యక్షు జాటోత్ హామ్యా నాయక్. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిట్ట వారి వీధిలో లడ్డు వేలం పాట

- రూ.18100 దక్కించుకున్న రఘు శోభ దంపతులు..



**పరకాల, సెప్టెంబర్ 05, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలోని 12వ వార్డులోని పిట్ట వాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన లడ్డుకు శుక్రవారం వేలంపాట నిర్వహించారు. భక్తుడు బరిగల రఘు శోభ దంపతులు వేలంపాటలో 18,100 రూపాయలకు దక్కించుకున్నాడు. నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని వేలంలో దక్కించుకోవడంతో సంతోషం వ్యక్తం చేశాడు. ఉత్సవ నిర్వాహకులు ఈ దంపతులకు లడ్డు ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. అనంతరం మహిళలు డప్పు చప్పులతో కోలాటాలతో డాన్సులు చేస్తూ ఊరేగింపు తో వెళ్లి చలి వాగులో గణేశుని నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిట్టరవీందర్, పిట్ట రఘు, పిట్ట కిషోర్, వీణవంక రాజు, సునీల్, రమణ, వీరన్న, వార్డు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం కార్యక్రమం



**నర్సంపేట, సెప్టెంబర్ 05 ప్రజాజ్యోతి :** హనుమకొండలోని నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసంలో గణనాథుడి నిమజ్జనం ఘనంగా జరిగింది. 9 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి నేడు నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుమార్తె అనన్య రెడ్డి చేతుల మీదుగా పద్మాక్షమ్మ గుట్ట వద్ద ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు. గణనాథుడికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దంపతులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు నర్సంపేట నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని గణనాథుడిని వేడుకున్నారు.

## హైదరాబాద్‌కు తరలిన ములుగు జిల్లా జిపిఓలు



**ములుగు జిల్లా, సెప్టెంబర్ 05 ప్రతినిధి (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లాకు సంబంధించిన గ్రామ పంచాయతీ పాలన అధికారులు (జిపిఓలు) నియామక పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతులమీదుగా అందుకునేందుకు శుక్రవారం హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. హైదరాబాద్‌లో నియామక పత్రాలను స్వీకరించేందుకు ములుగు కలెక్టరేట్ కార్యాలయం నుండి జిపిఓల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులో ములుగు జిల్లాకు సంబంధించిన 50 మంది జిపిఓలు హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)సిహెచ్ మహేందర్ జీ,కలెక్టరేట్ సూపరింటెండెంట్ శివ కుమార్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలో 8న కలెక్టరేట్ ముట్టండి జయప్రదం చేయండి

- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామ్ చందర్ మాదిగ



**టేకుమట్ల సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి :** వృద్ధులు వికలాంగులు అధిక సంఖ్యలో హాజరై ఈ నెల 8న జిల్లా కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో వృద్ధులకు 4000,వికలాంగులకు 6000 రూపాయలు పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చినప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తుంగలో తొక్కిందివీళ్ళసమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదు.వృద్ధులకు వికలాంగులకు పింఛనుపెంచేంతవరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ నాయకత్వంలో ప్రభుత్వం మెడలు వంచి పింఛన్ పెంచేంతవరకు పోరాటంచేస్తామన్నారు. మండలంలోని వృద్ధులు, వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలని అన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

బిజెపి మండల అధ్యక్షులు సంపత్ జిల్లా కార్యదర్శి చౌదర్పల్లి సతీష్



**లింగాల గణపురం సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి) :** పేద మధ్యతరగతి ప్రజలు వాడే వస్తువులపై జిఎస్టి భారాన్ని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న నరేంద్ర మోడీ చిత్రపటానికి లింగాలఘనపురం మండల శాఖ అధ్యక్షుడు కొండబోయిన సంపత్ యాదవ్ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు ముఖ్య అతిథిగా విచ్చేసిన జనగామ జిల్లా కార్యదర్శి చౌదర్పల్లి సతీష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు వాడే పెన్సిల్లు, పెన్నులు, పుస్తకాలు అదేవిధంగా, పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా పేదలు నిర్మించుకుంటున్న ఇండ్లకు వాడుతున్న సిమెంటు, స్టీలు అదేవిధంగా మధ్యతరగతి ప్రజలు వాడే నిత్యవసరాల పైన జీఎస్టి భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పార్లమెంటు లో ఏకగ్రీవంగా తీర్మానిస్తూ చేసేందుకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి ప్రజలు రుణపడి ఉంటారని, పేద మధ్యతరగతి ప్రజల కష్టాలు తెలుసు అని వారు అనుభవించి వచ్చారు కావున కష్టాలు తీర్చేందుకు ఎల్లప్పుడూ మోదీ ముందు ఉంటారని అన్నారు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చౌదరిపల్లి సతీష్, కేమిడి నాగరాజు, మెడ శ్రీనివాస్, మధుసూదన్, పల్లపు కార్తీక్, మల్లేష్, సందీప్,పొన్నాల కార్తీక్,రాజశేఖర్, మచ్చగిరి,ఆకుల రవి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## మల్లికార్జున్ రావు సేవలు ప్రశంసనీయం

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి : ఉపాధ్యాయ దినోత్సవం ను పురస్కరించుకొని శుక్రవారం పైలాన్ కాలనీలోని గత 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న కుక్కడా ల మల్లికార్జునరావుకు స్థానిక సామాజిక కార్యకర్తలు శ్యామ్,



కోడఅప్పారావు,సాయి కృష్ణ శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావిస్తూ, అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానమనే వెలుగును నింపి,మీ హృదయ పూదోటలో పెరిగే కుసుమాలు విద్యార్థులు, జ్ఞానమనే జలాన్ని పోస్తూ విజ్ఞానమనే విరులను విరులెత్తిస్తు,క్రమశిక్షణతో నడిపిస్తూ భావిభారత పౌరులుగా తయారుచేస్తూ,విద్యార్థుల సేవలోనే జీవితం ధన్యం అవుతుంది అని అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం

## ఎం ఇ ఓ లు, ఉపాధ్యాయులకు ఘన సన్మానం

మిర్యాలగూడ, సెప్టెంబర్ 05,(ప్రజాజ్యోతి): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా శుక్రవారం మిర్యాలగూడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని ఘనంగా





నిర్వహించారు. పలువురు మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. లయన్స్ కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ పిడిడి కే ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది అన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు గురువు కు దైవంగా గొప్ప స్థానమిచ్చారన్నారు. ఉన్నతమైన భావి భారత సమాజాన్నితీర్చేదిద్దటంలో గురువుల పాత్ర కీలకమన్నారు. అలాంటి గురువులను సన్మానించడం చాలా అదృష్టం అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ లు బాలాజీ నాయక్, లక్ష్మణ్ నాయక్, వెంకన్న, లావూరి బాలు, రవి ల తోపాటు మరో 30 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బి.ఎం నాయుడు, కూటాల రాంబాబు, ముక్కుపాటి వెంకటేశ్వరరావు, కర్నాటి రమేష్, యనగండ్ల లింగయ్య, డాక్టర్ కోణతం కృష్ణారెడ్డి, గుండా రాంబాబు, రామారావు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం

## ఎం ఇ ఓ లు, ఉపాధ్యాయులకు ఘన సన్మానం

మిర్యాలగూడ, సెప్టెంబర్ 05,(ప్రజాజ్యోతి): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా శుక్రవారం





మిర్యాలగూడ లయన్స్ క్లబ్ ఆ ద్వ ర్యం లో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. లయన్స్ కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ పిడిడి కే ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది అన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు గురువు కు దైవంగా గొప్ప స్థానమిచ్చారన్నారు. ఉన్నతమైన భావి భారత సమాజాన్నితీర్చేదిద్దటంలో గురువుల పాత్ర కీలకమన్నారు. అలాంటి గురువులను సన్మానించడం చాలా అదృష్టం అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ లు బాలాజీ నాయక్, లక్ష్మణ్ నాయక్, వెంకన్న, లావూరి బాలు, రవి ల తోపాటు మరో 30 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బి.ఎం నాయుడు, కూటాల రాంబాబు, ముక్కుపాటి వెంకటేశ్వరరావు, కర్నాటి రమేష్, యనగండ్ల లింగయ్య, డాక్టర్ కోణతం కృష్ణారెడ్డి, గుండా రాంబాబు, రామారావు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతీ సంప్రదాయాలతో పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- గడచిన 30 సంవత్సరాల నుండి ఎలాంటి
- శాంతియుత వాతావరణంలో వినాయక శోభాయాత్ర నిర్వహించుకోవాలి
- అన్ని మతాలను గౌరవిస్తూనే అభివృద్ధి
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ, సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి ప్రతినిధి): సంస్కృతీ సంప్రదాయాలను పాటిస్తూ పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. వినాయక నవరాత్రుల ముగింపు సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పాత పట్టణంలోని హనుమాన్ పురాలో ఏర్పాటు చేసిన ఒకటవ నంబర్ వినాయక విగ్రహానికి మంత్రి పూజాధిక్యాలు నిర్వహించి, గణేష్ శోభాయాత్రను ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... నల్గొండ జిల్లాలో గడచిన 30



సంవత్సరాల నుండి ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను, నిమజ్జనాన్ని నిర్వహించుకోవడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. ఈ సంవత్సరం కూడా అలాగే శాంతియుత వాతావరణంలో వినాయక శోభాయాత్ర, నిమజ్జనం నిర్వహించాలని యువతకు సూచించారు. ప్రత్యేకించి యువకులు ఎక్కడా అత్యుత్సాహం ప్రదర్శించవద్దని కోరారు. నల్గొండ పట్టణంలో మత సామరస్యంతో పాటు, అన్ని మతాలను గౌరవిస్తూనే అభివృద్ధిని కొనసాగిస్తున్నామన్నారు. 200కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని మొదలుపెట్టామని, లతీఫ్ సాహెబ్ దర్గా గుట్ట, బ్రహ్మంగారి గుట్టలకు 150కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్లు నిర్మిస్తున్నామని, 30% పనులు పూర్తయ్యాయని చెప్పారు. ప్రభుత్వం ఈ సంవత్సరం వినాయక మండపాలకు ఉచితంగా విద్యుత్తును ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ... అన్ని శాఖల సిబ్బంది గణేష్ ఉత్సవ కమిటీల సహకారంతో క్రమశిక్షణను పాటిస్తూ 9 రోజులపాటు జిల్లాలో గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకున్నారని, గణేష్



శోభాయాత్రతో పాటు, నిమజ్జనాన్ని కూడా ఇదేవిధంగా కొనసాగించాలని ఆమె కోరారు. నల్గొండ జిల్లాలో ప్రజలు గంగా, జమున, తెహజీబ్ సాంప్రదాయాన్ని పాటిస్తారన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా జిల్లా యంత్రాంగం తరఫున భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ... సీసీ కెమెరాల నిఘాతో గణేష్ శోభాయాత్రను పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి ,గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కర్నాటి యాదగిరి, వక్త వెంకట్ నివాస్ ,చింతల సాంబమూర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ ,మాజీ జెడ్పిటిసి, లక్ష్మయ్య, గుమ్మల మోహన్ రెడ్డి, తదితరులు వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు.

# గణేష్ శోభాయాత్రలో ఉద్రిక్తత

## అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వివాదం.. వర్షిత్ రెడ్డి విడుదలకు కంచర్ల డిమాండ్

నల్లగొండ టౌన్, సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి): నల్లగొండ జిల్లా కేంద్రం లో ప్రతిష్టాత్మకమైన ఒక టవ నెంబర్ వినాయక విగ్రహం వద్ద రాజకీయ రచ్చ చెలరేగింది. నల్లగొండ



పట్టణం పాతబస్తీ ఒకటో నంబర్ వినాయకుడి వద్ద నిమజ్జన ప్రారంభ కార్యక్రమంలో శుక్రవారం ఉదయం అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటామాట పెరిగి చిలికి చిలికి గాలి వానల మారి తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. రోడ్లు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిమజ్జన ప్రారంభోత్సవం సందర్భంలో ప్రసంగిస్తుండగా బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా రాజకీయాలు ప్రస్తావించడమేమిటి అని బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సంఘట నతో కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య తోపులాటతో ప్రారంభమై దశలో ఘర్షణ వాతావరణ%శీ% నెలకొంది. దీంతో వెంటనే తేరుకున్న పోలీసు లు జోక్యం చే సుకొని ఇరువర్గాలను నిలువరించే సందర్భంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీ సుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ క్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్‌కి వర్షిత్ రెడ్డిని తరలిస్తుండగా పోలీ సులను బీజేపీ కార్యకర్తలు, నేతలు



అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీజేపీ నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యం లో వారిని అక్కడి నుంచి పోలీసు లు పంపించే పనిలో పడ్డారు. అన్యాయంగా బీజేపీ నేతలను అరెస్ట్ చేస్తే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహారి స్తు న్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఘర్షణ వాతావర ణ%శీ% నేపద్యంలో అరెస్ట్ అయన బీ జేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి విడుదలకు నల్లగొండ మాజీ ఎ మ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి డి మాండ్ చేస్తూ బైఠాయించారు. వర్షిత్ రెడ్డిని విడుదల చేసేంత వరకు నిమజ్జనం యాత్ర ప్రారంభించేది లేదంటూ భీష్మించుకుని కూర్చున్నారు. జిల్లా ఎస్పీ తో మాట్లాడేందుకు ప్రయత్నించినా స్పందించడంలేదని ఆరోపించారు. ఈ నేపద్యంలో కొద్ది సమయం త ర్వాత నాగం వర్షిత్ రెడ్డిని పోలీసులు విడుదల చేయడంతో వివాదం సద్దుమణిగింది. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# గంగకు చేరిన గోపిరెడ్డి నగర్ గణనాథుడు

**భారీ ఊరేగింపులతో గోపిరెడ్డి నగర్ గణేష్ నిమజ్జనం**

**దప్పు చప్పుళ్ళు యువత చిందులు కోలాటాలతో కోలాహలంగా గణేష్ నిమజ్జనం**

కోదాడ టౌన్, సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని





విగ్రహం వద్ద నిమజ్జనం సందర్భంగా శుక్రవారం స్థానికులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం గోపిరెడ్డి నగర్ లో వీధుల్లో శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది యువకుల నృత్యాలు దప్పు చప్పుళ్ళు బాణాసంచా మహిళల కోలాటాలతో వినాయక నిమజ్జన ఊరేగింపు కోలాహలంగా మారింది వందలాదిమంది భక్తులు నిమజ్జనంలో పాల్గొని ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలోని ప్రధాన వీధి గుండా కమిటీ సభ్యులందరూ కలిసి గణనాథుని గంగకు చేర్చారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రెడ్డి మల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు రావెళ్ల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాడిషా రామారావు, కమిటీ సభ్యులు ఎర్రసాని మహేష్ రెడ్డి పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి అంబురి వెంకటరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, గాయం బ్రహ్మానంద రెడ్డి, పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, యర్ర సాని వెంకటరెడ్డి, పరిపూర్ణ చారి తదితరులు భక్తులు పెద్దలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ సేవా అవార్డు 2025 కి ఎంపికైన బత్తుల గణేష్

## - ఆర్టీఐ ఫోరం కార్యక్రమాల ద్వారా ఎంపిక

## - అవార్డు ప్రకటించిన జీవన్ జాగృతి సేవ సంస్థ -ఇండియా

రామన్నపేట, సెప్టెంబర్ 05 ప్రజా జ్యోతి మండలంలోని కొత్తగూడెం (లక్ష్మాపురం) గ్రామానికి చెందిన బత్తుల గణేష్ ఆర్టీఐ ఫోరం ఫౌండర్ మరియు చైర్మన్ గా పలు కార్యక్రమంలో పాల్గొంటూ, మహాత్మా గాంధీ జాతీయ సేవా అవార్డు 2025 అవార్డుకి ఎంపికైనట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. దేశ వ్యాప్తంగా జీవన్ జాగృతి సేవా సంస్థ-ఇండియా వారు అవార్డుల ప్రధానోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా విశిష్ఠ సేవా పురస్కారాలు -2025 నామినేషన్లో సమాచార హక్కు చట్టం-2005 పై తెలంగాణ రాష్ట్రంలో సామాజిక సంక్షేమం, పారదర్శకత మరియు సహజ సాధికారత పట్ల అత్యుత్తమ అంకితభావం మరియు విలువైన సహకారాలకు గుర్తింపుగా, ఆర్టీఐ ఫోరం వ్యవస్థాపకులు మరియు అధ్యక్షుడుగా అవినీతి పై పోరాడుతూ, చట్టం అమలు



కోసం, పౌరుల హక్కులను సమర్పించి, జవాబుదారీతనం ప్రోత్సహించి, చురుకైన పౌర భాగస్వామ్యం ప్రేరేపించి, అవగాహన వ్యాప్తి చేయడంలో, సంస్థలకు మద్దతు ఇవ్వడంలో, న్యాయం కోసం పని చేయడంలో, అవిశ్రాంత కృషికి నిజమైన నాయకత్వం, బాధ్యత, నిజాయితీ, సమగ్రత, దృఢ సంకల్పంతో సేవలు అందించినందుకు గాను మహాత్మా గాంధీ జాతీయ సేవా అవార్డు-2025 అవార్డుకి ఎంపిక చేసినట్లు సంస్థ ఫౌండర్ మరియు డైరెక్టర్ ప్రదీప్ కుమార్ శర్మ సమాచారం అందజేసినట్లు తెలిపారు. ఈ అవార్డును ఈ నెల 25 వ తేదీన ఢిల్లీలో జరిగే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అందుకోనున్నట్లు గణేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# తగ్గిన జిఎస్టితో మధ్యతరగతి వారికి ఎంతో మేలు

**ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి**

రామన్నపేట సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని రెండు స్లాబులుగా మార్చడం వలన మధ్యతరగతి ప్రజానీకానికి ఎంతో మేలు జరుగుతుందని ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య పేర్కొన్నారు. శుక్రవారం నాడు



స్థానిక సుభాష్ విగ్రహం వద్ద మండల పార్టీ అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ దేశంలో పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. జీఎస్టీ లో గతంలో నాలుగు స్లాబులుగా 5% 12% 18% 28% ఉన్న జీఎస్టీ ని 5% 18% చేయడం వల్ల నిత్యవసర వస్తువులు ధరలు తగ్గుతాయని అన్నారు. కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి తాటిపాము శివకృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్, మండల కార్యదర్శి రేపాక లింగస్వామి, బిజెపి సీనియర్ నాయకులు గోపగోని ధర్మరాజు, బెల్లి లింగస్వామి, ముగ్గ నరసింహ, ఏనూతుల సురేష్,సురేష్, సుధీర్ ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబి సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ పంపిణి

భువనగిరి,సెప్టెంబర్ 5(ప్రజాజ్యోతి):



ప్రపంచ మానవాళికి మార్గ దర్శకులు హజరత్ మహమ్మద్ ముస్తఫా సల్లలాహు అలైహివ సల్లం జన్మదిన సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రపంచం మానవాళికి మార్గ దర్శకులుప్రేమ,శాంతి సౌహార్దం,మానవతా విలువలను,బోధించిన ప్రవక్త మహమ్మద్ గారి అడుగు జాడల్లో యువత నడవాలని అన్నారు. అలాగే ఈ పవిత్ర దినం మన జీవితాల్లో శాంతి, ఐక్యత,సంతోషాలు నింపాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు,ఆబెద్ అలీ,అమర్ భాయ్ ఎండీ షానూర్,సయ్యద్ ఆమెర్ ఎండీ బబ్లు,ఎండీ వసీమ్ ఆదిల్,షకీల్ తదితరులు పాల్గొన్నారు.



## కనుల పండువగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం



బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి) బీర్కూర్ మండలం తిమ్మాపూర్ తెలంగాణ తిరుమల దేవస్థానం లో శుక్రవారం శ్రీవారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. మాజీ జడ్పీటీసీ సభ్యుడు ద్రోణవల్లి సతీష్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ మహోత్సవా న్ని కనుల పండువగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ లక్ష్మీదేవి, గోదాదేవి సమేతంగా శ్రీవారికి మహోత్సవ కట్టుబాట్లతో కళ్యాణం జరిపించారు. అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలునిర్వహించగా, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి కళ్యాణా న్ని తిలకించి ఆధ్యాత్మిక ఆనందా న్ని పొందారు. మహోత్సవం అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, అప్పారావు, నర్సరాజు, మేనేజర్ విట్టల్, అర్చకులు నందకిషోర్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు. వేడుక ఆధ్యాత్మిక భక్తి శ్రద్ధలతో, భక్తుల సందడి మధ్య కనుల పండువగా సాగింది.

## అమీర్‌నగర్‌లో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ



కమ్మర్ పల్లి సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి. కమ్మర్పల్లి మండలం అమీర్‌నగర్ గ్రామంలో నూతన రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ చేశారు. ప్రభుత్వం మంజూరుచేసిన రేషన్ కార్డుల ఆధారంగా లబ్ధిదారుల కుటుంబాలకు సన్నబియ్యం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కానూరి లింబాద్రి, మాట్లాడుతూ, పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, లబ్ధిదారుల సంక్షేమమే తమకు ప్రాధాన్యమని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ బాల్కొండ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. పాల్గొన్నారు.

## నానో యూరియా పై అవగాహన కల్పించిన గోవింద్





ఇందల్వాయి మండల ( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్,5 ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ అధిక వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను పరిశీలించడం జరిగింది. జిల్లాలో నష్టపోయిన పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ ఈ ఓ సర్వే చేస్తున్నారు, ఆ రైతు వారి వివరములని ప్రభుత్వనికి అందజేస్తాం అని చెప్పడం జరిగింది. అలాగే ఎల్లారెడ్డిపల్లె గ్రామం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము ని తనిఖీ చేసి రైతులకి నానో యూరియా పై అవగాహన కల్పించడం జరిగింది, నానో యూరియా వాడకం వలన పర్యావరణ పరిరక్షణ పోషక విలువల సామర్థ్యం పెరుగతుందని, నేలకు పంట కి మేలు చేకూరుతుందని చెప్పడం జరిగింది. నానో యూరియా వాడడం వలన మొక్కకి నత్రజని సమర్థవంతంగా అందిస్తుందని, పంట దిగుబడి కి దోహత పడుతుందని అవగాహన కల్పించడం జరింగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ రైతులు పాల్గొన్నారు.

### ఇందల్వాయి మండల కళ్యాణ లక్ష్మీ

## షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ: ఎమ్మెల్యే భూపతి రెడ్డి





ఇందల్వాయి మండల( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్). 5 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన ఇద్దరికీ కాంగ్రెస్ కార్యకర్తలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు రావడం చాలా సంతోషమని ఎడుపల్లి సాయిలు అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ గూపన్పల్లి బైపాస్ రోడ్డు ప్రక్కన గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయములో నిజామాబాద్ రూరల్ మండలాల కళ్యాణ లక్ష్మీ చెక్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది రూరల్ నియోజకవర్గ సుమారు 200 కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు అందులో ఇందల్వాయి మండలం 26 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో : ఇందల్వాయి మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, మండలం ముఖ్య నాయకులు మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు నియోజకవర్గ లబ్ధిదారులు పాల్గొన్నారు.

### దేవుని కరుణ ఉందని

## మాజీ ఎంపీటీసీ చింతల కిషన్ ఆనందం



ఇందల్వాయి మండల ( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్, 5 ఇందల్వాయి మండల కేంద్రంలోని. తిరుమన్ పల్లి మాజీ ఎంపిటిసి చింతల కిషన్. వినాయకుని దగ్గర లడ్డు నిమిత్తము లక్కీ డ్రా కూపన్. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా లక్కీ డ్రా కూపన్ రాయించడం జరిగింది ఈ సంవత్సరం లక్కీ డ్రా లో నా పేరు రావడం చాలా సంతోషకరమని. ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మిట్టపల్లి పంతులు మాట్లాడుతూ. ఈ సంవత్సరం ఆయన కరుణాకటాక్షాలు నీపై ఉన్నాయని. పంతులు చెప్పడమైనది దాంతో దంపతులు ఇద్దరు ఆనందం సంతోషంతో ఆ లడ్డును ఇంటికి తీసుకువెళ్లారు. పేదల పార్టీ వచ్చింది పేదలకు అందుబాటులో ఉండి అవకాశం ఆ దేవుడే కల్పించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. కిషన్ దంపతులు. మిట్టపల్లి పంతులు పాల్గొన్నారు.

### తెలంగాణ విశ్వవిద్యాలయం

## ఆచార్య రాంబాబు గోపిశెట్టికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు





సిరికొండ: సెప్టెంబర్, 5 (ప్రజా జ్యోతి) తెలంగాణవిశ్వవిద్యాలయం కామర్స్ విభాగం ఆచార్య రాంబాబు గోపిశెట్టికి తెలంగాణ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు లభించింది. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని శిల్పారామం లో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ యోగితా రానా అధ్యక్షత వహించగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా, ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు ఆచార్య బాలకృష్ణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, శాసనమండలి సభ్యులు వివిధ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సర్లు అతిథులుగా హాజరై ఉపాధ్యాయ దినోత్సవం ప్రాధాన్యత గురించి ప్రసంగించినారు. అనంతరం తెలంగాణ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనఆచార్య రాంబాబు గోపిశెట్టి ని శాలువా, మెమొంటో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ప్రోత్సాహకంగా నగదు పారితోషకం పదివేల రూపాయలు అందజేసినారు. ఆచార్య రాంబాబు గోపిశెట్టి 28 సంవత్సరాల బోధన మరియు పరిశోధనా అనుభవం కలిగినాడు. డీన్ %డ% హెడ్, ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ అకడేమిక్ పదవులతో పాటు ఎగ్జామినేషన్స్ విభాగంలో అడిషనల్ కంట్రోలర్గా, యూనివర్సిటీ హాస్టల్స్ ప్రిన్సిపాల్ గా అడ్మినిస్ట్రేటివ్ పదవులలో పనిచేశారు. ఆచార్య రాంబాబు అనేక జాతీయ మరియు అంతర్జాతీయ సెమినార్లు మరియు వర్క్ షాపులను నిర్వహించాడు. ఆచార్య రాంబాబు ఎర్యవేక్షణలో నేటి వరకు. 13 మంది అభ్యర్థులకు పీహెచ్డీ డిగ్రీలు ప్రదానం చేశారు. ప్రస్తుతం 08 మంది పీహెచ్డీ అభ్యర్థులు తమ పరిశోధనను ఆచార్య రాంబాబు గారి పర్యవేక్షణలో కొనసాగిస్తున్నారు. ఆచార్య రాంబాబు అండర్-గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్-గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన అకౌంటింగ్, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్, బ్యాంకింగ్ లా అండ్ ప్రాక్టీస్, క్వాంటిటేటివ్ టెక్నిక్స్ మరియు టాక్సేషన్పై 15 పుస్తకాలను రచించారు. ఆచార్య రాంబాబు పరిశోధన ప్రచురణలలో ప్రసిద్ధ జాతీయ మరియు అంతర్జాతీయ జర్నల్స్లో సుమారు 85 పరిశోధనా వ్యాసాలు ఉన్నాయి. అతను 31 జాతీయ మరియు అంతర్జాతీయ సెమినార్లకుహాజరయ్యాడు. వివిధ ప్రోగ్రామ్ లో ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్, మార్కెటింగ్ మేనేజ్మెంట్ మరియు అకౌంటింగ్పై విస్తృత ఉపన్యాసం చేసినారు. వివిధ సంస్థలు మరియు విశ్వవిద్యాలయాలు నిర్వహించే వివిధ రకాల రిఫ్రెషర్ కోర్సులు మరియు ఓరియంటేషన్ ప్రోగ్రామ్లకు అతను రిసోర్స్ పర్సన్గా కూడా ఆహ్వానించబడ్డాడు. అత్యంత పేదరికంలో పుట్టిన ఆచార్య రాంబాబు గోపిశెట్టి నిరంతరం కష్టపడుతూ, పారదర్శకంగా పరిపాలన కొనసాగిస్తూ, ఆచరణాత్మకంగా ముందుకెళ్తున్నాడు. ఈ అవార్డు వచ్చిన సందర్భంగా ఆచార్య రాంబాబు గోపిశెట్టి గారికి ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంట చంద్రశేఖర్, కంట్రోలర్ ఆచార్య కే సంపత్ కుమార్, యూజీసీ డైరెక్టర్ డాక్టర్ ఆంజనేయులు కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ మామిడాల, తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పున్నయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహన్ బాబు ఉపాధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి డాక్టర్ అడికే నాగరాజు, పాత నాగరాజు, డాక్టర్ జమీల్ అహ్మద్ అన్ని శాఖల విభాగాధిపతులు టీచింగ్ నాన్ టీచింగ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. మరియు ఆచార్య రాంబాబు ఇ అవార్డు పొందిన సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయం వైట్ ఛాన్సర్, ప్రొఫెసర్ టి యాదగిరిరావుకు, రిజిస్టర్ ప్రొఫెసర్ ఎం యాదగిరి కి కృతజ్ఞతలు తెలిపారు.

### ఘనంగా సర్వేపల్లి

## రాధాకృష్ణ 137వ జయంతి



భిక్కనూరు సెప్టెంబర్ 5( ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 137 వ జయంతి వేడుకలను టీజీవిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీవిపి మండల ప్రెసిడెంట్ దేవుని భరత్ రాజ్, విజయ్, నితిన్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

### కామారెడ్డి జిల్లా

## మేనేజర్ తిరుపతి ఆకస్మిక తనిఖీ



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 05. బాన్సువాడ డివిజన్లో కామారెడ్డి జిల్లా ఈయమ్ఈ ఆకస్మికంగా 108, 102, 1962 వాహనాలను తనిఖీ నిర్వహించారు. అన్ని అంబులెన్సుల యందు పరికరాలను తనిఖీ చేసారు. ఉద్యోగులకి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు ప్రసాద్, శివకుమార్, పుందరికం, రాజు, కమలాకర్, రమేష్, సుభాష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సిరికొండ :సెప్టెంబర్, 5 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి. తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సిరికొండ మండలంలోని గడ్కోల్ 1 తూంపల్లి 1 కొండూరు4 న్యావనంది 2 చిన్న వాల్గోట్ 1 హుస్సేన్ నగర్ 2 తాళ్ల రామడ్గు 2 రావుట్ల 1 సిరికొండ 2 పంది మడుగు 1 పెద్ద వాల్గోట్ 1 పోత్నూర్ 1. మండలంలో 19 షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకార రవి తెలిపారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు ఉన్నారు.

## మోడీకి చిత్రపటానికి పాలాభిషేకం



సిరికొండ: సెప్టెంబర్, 5 (ప్రజా జ్యోతి) కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ బిల్లు తగ్గింపు నిర్ణయం తీసుకున్న సందర్భంగా సిరికొండ బిజెపి పార్టీ నాయకులు ఈరోజు మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్ మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు నోట్బుక్స్ రైతులకు ఆటోమొబైల్ రంగం ఇన్సూరెన్స్ రంగం 33 రకాల మందులపై జీరో జిఎస్టి వల్ల ప్రజలకు గొప్ప ఉపశమనం కలిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం సంజీవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాలవత్ రాజేందర్, మండల కిషోర్ మోర్చా అధ్యక్షుడు ప్రభాకర్, ధర్పల్లి మండల అధ్యక్షుడు మహిపాల్, కనగందుల గోపి, సుదర్శన్ రెడ్డి, సాయి గౌడ్, విజయేందర్ రెడ్డి, వినోద్, శ్రీనివాస్, రాకేష్, లింభారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జోయలుక్కాస్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం



ఎడపల్లి సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి) గురువు లేనిదే విద్య లేదు, గురుభక్తి కలిగి ఉన్నప్పుడే శిష్యులు ఉన్నతమైన వృత్తి, హోదాలో ఉండగలుగుతారని శ్రీ మాధవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెపూల సురేష్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ మాధవి పాఠశాలలో జోయలుక్కాస్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని ఉపాధ్యాయినులను పూల మాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ మన దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ముందుగా తల్లిదండ్రులను తర్వాత గురువులను పూజించాలని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే గురువులు వారికి విద్యాబుద్ధులు నేర్పి మంచి భవిష్యత్తును అందిస్తారని అన్నారు. అనంతరం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో జోయలుక్కాస్ నిజామాబాద్ బృందం, పాఠశాల కరస్పాండెంట్ మాధవి, ఉపాధ్యాయినిలు జయ శ్రీ, స్వప్న, వెంకటలక్ష్మి, జయ, అమృత, సారిక, జ్యోతి, అపూర్వ, జమున, విజయ లక్ష్మి, లతాశ్రీ లు పాల్గొన్నారు.

## కారుపై గణేష్ శోభాయాత్ర





సిరికొండ: సెప్టెంబర్, 5 (ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో కారుపై గణేశుని శోభాయాత్ర నిర్వహించారు. సిరికొండ మండల కేంద్రంలో గల అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గురువారం ఎస్సై జె రామకృష్ణ కొబ్బరికాయ కొట్టి గణేష్ యాత్రను ప్రారంభించారు. యూత్ ఆధ్వర్యంలో గణపతి నిమర్జనం నిర్వహించారు అలంకరించి డప్పు వాయిద్యాలతో శోభాయాత్ర నిర్వహించారు అనంతరం ఎల్లమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ.. డీజే సౌండ్ పెట్టకుండా సాంప్రదాయంగా డప్పు వాయిద్యాలతో నిమజ్జనం చేసుకోవాలని యూత్ సభ్యులు గ్రామ ప్రజలకు తెలిపారు. శోభయాత్ర చూసిన కొందరు మండల ప్రజలకు ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులైన రావుట్ల అజయ్ రావుట్ల బన్నీ తూర్పు సోమిత్ అయినాల రాకేష్, దుబ్బాక రాజు, చిట్యాల క్రాంతి, కానపురం సంపత్, రావుట్ల బోర్రన్న, రావుట్ల నాగేష్, తూర్పు రాములు, తదితరులు శోభాయాత్రలో పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో వినాయక

## శోభాయాత్రను నిర్వహించాలి: ఎస్సై ముత్యాల రమ



ఎడపల్లి సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) ఎడపల్లి మండల కేంద్రంలోని సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ ను మండపం నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. గణేష్ నిమజ్జన సన్నాహాక సమావేశానికి ఎస్సై హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. గణేష్ మండపాల నిర్వాహకులు శోభయాత్రతో పాటు నిమజ్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఏలాంటి ఘర్షణలకు తావివ్వకుండా సోదర భావంతో ఐక్యతగా ఉండి నిమజ్జన కార్యక్రమాలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచందర్, రెడ్ క్రాస్ సొసైటీ ఎడపల్లి మండల అధ్యక్షులు మల్లెపూల శ్రీనివాస్, నాయకులు లక్షన్ గౌడ్, మండపాల నిర్వాహకులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు.

# శాంతియుత వాతావరణంలో నిమర్జనం చేయాలి

- డీజేలకు అనుమతి లేదు
- ప్రజలు అందరూ సహకరించాలి: సీఐ శ్రీనివాస్




**దుబ్బాక సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి):** దుబ్బాక పట్టణంలో శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం లోపు జరిగే వినాయక విగ్రహాల నిమజ్జన శోభాయాత్రకు నిర్వాహకులతో పాటు ప్రజలంతా సహకరించాలని దుబ్బాక సీఐ పాలేపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రోజున దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏడవ తేదీన చంద్రగ్రహణం రానుండడంతో గ్రహణానికి ముందే నిమజ్జనాన్ని పూర్తిచేయాలని నిర్వాహకులకు సూచించారు. నిమజ్జనానికి పట్టణంలోని పెద్ద చెరువు వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, దాదాపు 50 మంది వరకు పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండప నిర్వాహకులు డీజే ఏర్పాటుకు అనుమతి లేదని మరోసారి గుర్తు చేశారు. శాంతియుత వాతావరణంలో ఆదివారం ఉదయం లోపు వినాయక విగ్రహాల నిమజ్జనం పూర్తయ్యే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పురపాలక సిబ్బంది సహకారంతో చెరువు కట్ట వద్ద గజ ఈతగాళ్లతోపాటు క్రేన్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎక్సైజ్ అధికారుల సూచన మేరకు పట్టణంలోని మద్యం దుకాణాలు కూడా నేటి సాయంత్రం నుంచి ఆదివారం వరకు పూర్తిగా మూసి వేయబడతాయని తెలిపారు. శాంతియుత వాతావరణంలో నిమజ్జనం జరిగే విధంగా చూడాలని పట్టణ ప్రజలను కోరారు.

# వినాయకుడి లడ్డూ వేలం 51,116

- ఐదోసారి విజేత అత్తుఇమామ్



**సిద్దిపేట, సెప్టెంబర్ 5, (ప్రజాజ్యోతి)** పట్టణంలోని 9వ మున్సిపల్ వార్డులో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వినాయక మండపంలో లడ్డూ వేలం పాట పోటాపోటీగా సాగింది. ఈ వేలంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మరోసారి విజేతగా నిలిచారు. ఆయన ఐదోసారి లడ్డూను రూ. 51,116లకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అత్తుఇమామ్ మాట్లాడుతూ, సిద్దిపేటలో కులమతాలకు అతీతంగా ప్రజలు ఐక్యంగా ఉంటారని, హిందువుల పండుగలకు ముస్లింలు, ముస్లింల పండుగలకు హిందువులు శుభాకాంక్షలు చెప్పుకునే గొప్ప సంస్కృతి కొనసాగుతోందని అన్నారు. మరో 10 సంవత్సరాలపాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండేలా గణేశుడు ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. మాజీ సీఎం కెసిఆర్ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన, నీళ్లు%-%నిధులు%-%నియామకాల్లో అవినీతి చేసి చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. కాళేశ్వరం అవినీతిపై సుమోటో విచారణ జరిపి, దోచుకున్న సొమ్మును ఖజానాకు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గ్యాదరి మధు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గయాజుద్దీన్, మైనార్టీ స్టేట్ సెక్రటరీ హర్షద్, బబ్బు, ఫయాజ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యంతోనే లక్ష్యాల సాధన

- ఆవోపా రాష్ట్ర అధ్యక్షుడు శంకర్

**సిద్దిపేట, సెప్టెంబర్ 5, (ప్రజాజ్యోతి)** ఐకమత్యంతోనే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోపా) రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన ఆవోపా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎద ఆర్యవైశ్యులకు చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థాయికి చేర్చే దిశగా కృషి చేయాలని సూచించారు. మనకున్న సంపదను, తెలివితేటలను పేదల శ్రేయస్సు కోసం వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆవోపా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గుండ వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా పెద్ది విట్టల్, ఫైనాన్స్ సెక్రటరీగా అడ్వకేట్ చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ కాచం జగదీశ్వర్, డాక్టర్ ఐత శివ, అడ్వకేట్ కొమరవెల్లి మహేష్, మురికి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా అడ్వకేట్ శ్రీకాంత్, సతీష్ కుమార్, ఉప్పలంచ భూమ్రాజ్ ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రవికిరణ్, నాగేందర్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆవోపా రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గంప శ్రీనివాస్, నేతలు అయిత కిషోర్, యాసాల వెంకటలింగం, గరిపెల్లి సిద్దేశ్వర్, మాంకాల లింగమూర్తి, అలాగే పెద్ది వైకుంఠం, బెజగం వెంకటేశంతో పాటు డాక్టర్లు, అడ్వకేట్లు, టీచర్లు, వివిధ వృత్తుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అరెకటికలకు న్యాయం చేయాలి

- రాష్ట్ర అధ్యక్షుడు భూంపల్లి అశోక్






**సిద్దిపేట,సెప్టెంబర్ 5, (ప్రజాజ్యోతి)** వైన్స్ టెండర్లు, మేకల మండీలు, మటన్ మార్కెట్లు వంటి జీవనాధార వృత్తుల్లో అరెకటికులకు న్యాయం చేయాలని అరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూంపల్లి అశోక్ దాదా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అరెకటికుల బిడ్డ సునీల్‌కుమార్ తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసినప్పటికీ, ఈ కులానికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం ఇంకా లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2020 నుండి 2023 మధ్య 10 మంది అరెకటికులు ఆత్మహత్యలు చేసుకోవడం, మేకల వ్యాపారం క్షీణించడం వల్ల కుటుంబాలు అప్పుల బాధల్లో కూరుకుపోయాయని తెలిపారు. 2021లో కొత్త ఎక్సైజ్ పాలసీలో అరెకటికులను విస్మరించడాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన, ప్రభుత్వానికి కోట్లాది ఆదాయం తెచ్చిపెడుతున్న మటన్, మేకల మండీలు, వైన్స్ లైసెన్సుల్లో వారికి హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జి. మధుసూదన్, ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాస్, నాయకులు బాల్‌కిషన్, కే. రవీందర్ బాలరాజ్, స్వప్నలాల్, శ్రీనివాస్, శ్రీకాంత్, అశోక్, ఈశ్వర్‌లాల్, రాజేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# వ్యాఖ్యాతకు ఘన సన్మానం

**మెదక్ (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 5 :** ప్రముఖ వ్యాఖ్యాత మరియు ఉపాధ్యాయులు వైద్య శ్రీనివాస్ శర్మను హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మరియు రఘునందన్ రావు లు సన్మానించారు. శుక్రవారం సంగారెడ్డి తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా వైద్య శ్రీనివాస్ శర్మ ను సన్మానించారు . ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ఉపాధ్యాయులే జాతి నిర్మాతలని ఉపాధ్యాయుల ద్వారానే జాతి నిర్మాణం జరుగుతుందని అభివర్ణించారు .రఘునందన్ రావు మాట్లాడుతూ భావి భారత పౌరులం తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదని అన్నారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు

- మతోన్మాదులు పోరాటాన్ని వక్రీకరిస్తే చరిత్ర క్షమించదు
- సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పెట్ల స్కైలాబ్ బాబు





**దుబ్బాక ప్రతినిధి , సెప్టెంబర్ 05,( ప్రజా జ్యోతి)** దుబ్బాక ఏరియా రాజకీయ శిక్షణ తరగతులలో “కమ్యూనిస్టు ఉద్యమ విశిష్టత - పార్టీ నిర్మాణం”అనే అంశంపై బోధించారు. దీనికి ముఖ్యతిదిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పెట్ల స్కైలాబ్ బాబు హాజరై మాట్లాడుతూ... నాడు భూమికోసం భుక్తి, కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం,దున్నేవానికే భూమి కావాలని దొరలు,భూస్వాములు, రజాకర్ల దోపిడీ పీడనకు వ్యతిరేకంగా పోరాడారని వేట్టి చాకిరికి వ్యతిరేకంగా ప్రజలందరినీ ఎర్రజెండా నాయకత్వంలో కుల మతాలకతీతంగా పోరాటాలు చేసి 10 లక్షల ఎకరాల భూములు పంచిన చరితే అన్నారు. కమ్యూనిస్టు పార్టీ సభ్యులు 4,500 మంది ప్రాణాలు ఆర్పించారని ఈ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని తెలిపారు. ఈ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని మతోన్మాద శక్తులు చరిత్రను వక్రీకరించి ఆనాడు జరిగిన పోరాటాన్ని మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి తప్పుదోవ పట్టిస్తున్నారని,దీనిని ప్రజలు చరిత్ర క్షమించదని తగిన బుద్ధి మతోన్మాదులకు చెబుతారని హెచ్చరించారు. సమాజంలో దోపిడీకి గురవుతున్న కష్టజీవులకు అండగా ఉండేది ఎర్రజెండా మాత్రమేనని ప్రపంచ చరిత్రలో ఏ దేశంలో కానీ కష్టజీవుల పక్షాన నిలిచింది అనేక దేశాలలో విముక్తి చేసింది ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నది కమ్యూనిస్టులేనని అన్నారు. ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూ పంపకం ముఖ్యమైనదని, దున్నవానికే భూమి కావాలని ఆనాడు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండా నాయకత్వన 10 లక్షల ఎకరాల భూములను పంచిందని తెలిపారు. ఆ ఎజెండా నేటికీ పాలకవర్గాలు పూర్తి చేయలేదని ఇప్పటికీ మిగులు భూములు ఉన్నాయని భూమిలేని నిరుపేదలకు పంచడంలో విఫలమయ్యారనీ విమర్శించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిలువ నీడలేని నిరుపేదలకు ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు నాటి ఇంటి స్థలాలు ఇవ్వాలని పోరాటాలు చేస్తుంటే నిర్బంధాలు ప్రయోగిస్తున్నారనీ పేదలకు మాత్రం ఇంటి జాగా ఇవ్వడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని సిద్దిపేట జిల్లాలో కూడా 26 మండలాలలో యూరియా దొరకక రైతాంగం ఎరువుల దుకాణాల ముందు బారులు తీరి రాత్రి పగలు యూరియా బస్తాల కోసం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్,రైతు పక్షపాతినని చెప్పుకుంటున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగం పడుతున్న ఇబ్బందులు కనపడతలేవా అని ప్రశ్నించారు. జిల్లాలో ప్రభుత్వం,అధికార యంత్రాంగం రైతాంగానికి యూరియా అందించడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. వెంటనే రైతాంగానికి యూరియా అందించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. రాజకీయ శిక్షణ తరగతులలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి,కార్య వర్గ సభ్యులు కే. గోపాలస్వామి , జి. భాస్కర్ జిల్లా కమిటీ సభ్యురాలు సింగిరెడ్డి నవీన ,దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ , అక్బర్పేట బొంపల్లి మండల కార్యదర్శి లింగంపేట ఎల్లయ్య , మిడిదొడ్డి మండల కార్యదర్శి మద్యల అంజయ్య , నాయకులు సాజిద్ ,మల్లేశం , శ్రీనివాస్ , మహేష్ , సాదిక్ లక్ష్మీనారాయణ , మల్లికార్జున్ దినేష్ , ప్రశాంత్ , వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు

- నిత్యాన్నదానంలో పాల్గొన్న ఆసుపత్రి సిబ్బంది
- కత్తి కార్తీక పౌండేషన్ ఆధ్వర్యంలో గణనాథని వద్ద నిత్య అన్నదానం
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు





**దుబ్బాక ప్రతినిధి , సెప్టెంబర్ 05 ( ప్రజా జ్యోతి)** కత్తి కార్తీక పౌండేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని వద్ద పదవరోజు అన్నదాన కార్యక్రమంలో దుబ్బాక ఏరియా ఆసుపత్రి సిబ్బంది , మున్సిపల్ సిబ్బంది , దుబ్బాక , మిరుదొడ్డి , అక్బర్పేట్ భూంపల్లి మండలాలకు చెందిన ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కత్తి కార్తిక ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వినాయకుడిని నెలకొల్పడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అందులో భాగంగా నేడు 10వ రోజున నిత్య అన్నదానానికి మమ్మల్ని ఆహ్వానించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన కత్తి కార్తిక ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కత్తి కార్తిక ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కార్తీక గౌడ్ మాట్లాడుతూ... నేటి కాలంలో ఎంత సంపాదించాలన్నది ముఖ్యం కాదని అన్ని దానాల కన్నా అన్నదానం ముఖ్యమైన ఉద్దేశంతో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిత్య అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇట్టి కార్యక్రమానికి గత పది రోజుల నుండి ఎవరిని ఆహ్వానించిన మా వద్దకు వచ్చి తీర్థ ప్రసాదాలు తీసుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ప్రసాదాలు స్వీకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తి కార్తిక ఫౌండేషన్ సభ్యులు , బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# వెళ్లిరా గణపయ్య..! ఓ బొజ్జ గణపయ్య..!

- సంబరాల నడుమ గణనాథుని నిమజ్జనోత్సవం
- ర్యాలమడుగులో ఘనంగా గణేష్ నిమజ్జోత్సవం





**మెదక్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 5 :** మెదక్ మండలం ర్యాలమడుగు గ్రామంలో బాల గణేష్ మండలి,శ్రీ రేణుక మాత గణేష్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథునికి 9 రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నిమజ్జన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వినాయక శోభయాత్ర ర్యాలీ అట్టహాసంగా కొనసాగింది. వివిధ రకాల పూజలతో ఘనంగా పూజించిన గణేషుడికి గణేష్ మండలి సభ్యులు వీడ్కోలు పలికారు. వెళ్లిరా గణపయ్యా అంటూ సంబరాలు చేస్తూ సాగనంపారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9 రోజులు అంగరంగ వైభవంగా పూజలందుకున్న గణనాథుని నిమజ్జనం నేపథ్యంలో చిన్నలు, పెద్దలు, మహిళలు నృత్యాలు చేసారు. ట్రాక్టర్ పై వినాయకుడిని ఊరేగించి బాణాసంచ కాల్చి, డప్పుల వాయిద్యాలతో గ్రామ పురవీధుల్లో వినాయకుడిని ఊరేగించారు. అనంతరం గ్రామ శివారులోని పసుపులేరులో గణేష్ నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి నిర్వాహకులు సందీప్, మహేష్, రాకేష్, గణేష్, నాగరాజు, భాను చందర్ రెడ్డి, రాంప్రసాద్, ప్రశాంత్, ప్రదీప్, రావి, విష్ణు, అరిఫ్, విట్టల్, సంతోష్, లింగం, గంగా రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ యూత్ వినాయక నిమజ్జన శోభాయాత్ర

- భజన భక్తులకు ఘన సన్మానం - రూ 26501లడ్డు వేలం





**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 5** మండల కేంద్రమైన కౌడిపల్లి లో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమర్జనం శోభయాత్ర శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామా పురోహితులు రాజేశ్వర శర్మ వినాయకునికి పూజా కార్యక్రమాలు ఘనంగా చేశారు అనంతరం వినాయకుని గ్రామ పురవీధుల గుండ ఊరేగించి స్థానిక పెద్ద చెరువుల నిమజ్జనం చేస్తారు.

**భజన మండలి సభ్యులకు ఘన సన్మానం:**
వినాయక మండపం వద్ద ప్రతిరోజు రాత్రి భజన చేసిన భజనమండలి సభ్యులు వడ్ల దశరథ, బ్రహ్మచారి, జగన్, సత్యం, జోగయ్య, శ్రీనివాస్, మంగళ లింగం, కృష్ణ తదితరులను ఘనంగా సన్మానించారు.

**రూ26,501 లడ్డు వేలం..**
వినాయక మండపం వినాయక మండపం వద్ద నవరాత్రులు పూజ చేసిన మహా లడ్డును వెలపాట నిర్వహించగా ధర్మసాగర్ తాండాకు చెందిన పృథ్వీ రూ 26,501 వేలం పాటలో తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శివమణి మహేష్ గణేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలోని కేజీబీవీలు ఉత్తమ విద్యా ప్రమాణాలకు ఆదర్శం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**మెదక్ రామాయంపేట (ప్రజాజ్యోతి )05 సెప్టెంబర్ :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూలమాలవేసి నివాళులర్పించారు. రామాయణపేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, వంటశాల, హాజరు పట్టిక, మధ్యాహ్న భోజన నాణ్యతను స్కూల్ పరిసరాల్లోని వసతి గదులు,, ఫర్నిచర్, పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు.
విద్యార్థినులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని సూచించారు. ఆయా తరగతులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి టీచింగ్ విధానం, వారి విద్యాభ్యాసాలపై ఆరా తీశారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ గురుతర బాధ్యత నిర్వహిస్తున్నారని కొని యాడారు . అనంతరం రామాయంపేట మున్సిపాలిటీలో గణేష్ నిమజ్జన ప్రాంతాలను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి మాణిక్ రావు జయంతి వేడుకలు

- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి
- మాణిక్ రావు సేవలు మరువ లేనివి
- తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్





**తాండూరు సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి :** మాజీ మంత్రి స్వర్గీయ యం. మాణిక్ రావు మహారాజ్ తేజ బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సేవలు చేశారని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్ గుర్తు చేశారు. శుక్రవారం రోజు తాండూరు పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా విద్యా వ్యవస్థను బలోపేతం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పేదల మదిలో స్థిర స్థాయిగా నిలిచిన మాణిక్యరావు సేవలు మరువ లేనివని కొనియాడారు. మాజీమంత్రి మాణిక్ రావు తనయుడిగా నేను ఎంతో గర్వపడు తున్నానని చెప్పారు. నేడు మాణిక్ రావు 95వ జయంతి వేడుకలను అభిమానులు ప్రజల మధ్య జరుపుకోవడం సంతోషకరమన్నారు. మాణిక్ రావు తాండూరు ప్రాంత అభివృద్ధి కి గతంలో ఎంతో కృషి చేశారని చెప్పారు. ముఖ్యంగా బీసీల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, పురుషోత్తం రావు, దారసింగ్, ఉత్తమ్ చందు, జనార్ధన్ రెడ్డి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అలీమ్, సాయిపూర్ నర్సిములు, అభిబ్ లాల, సర్దార్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఏకదంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి


- కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి) :** వినాయక చవితి ఉత్సవాల భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్ తాండాలో బంజారా యూత్ అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు జరుపుకోవాలని యువతకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్, 27 వ వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్ నాయక్, సీనియర్ నాయకులు భిక్షపతి నాయక్, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, స్థానిక నాయకులు ప్రవీణ్ నాయక్, ప్రసాద్, యాదగిరి, విజయ్, మోహన్, నర్సింగ్, కుమార్, భాను, శంకర్, మహేందర్, వంశీ, జగదీష్, మరియు అసోసియేషన్ సభ్యుల, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## అతివలతో పాటు అందరినీ ఆకట్టుకునేలా "పీజే జ్యువెలర్స్" దినదినాభివృద్ధి చెందాలి

: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి) :** కొంపల్లి జాతీయ రహదారిలో నూతనంగా ఏర్పాటుచేసిన "పీజే జ్యువెలర్స్"ను బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆధునిక డిజైన్లతో అతివలతో పాటు అందరినీ ఆకట్టుకునేలా "పీజే జ్యువెలర్స్" మంచి పేరు సంపాదించాలని, దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చింతల దేవేందర్ రెడ్డి, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, దప్పు కిరణ్, నాయకులు, శ్యామ్, యాదగిరి, నిర్వాహకులు పద్మజ, పవన్ కుమార్, స్వప్న, నవీన్ కుమార్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేందర్ గౌడ్ జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ



**మేడ్చల్, సెప్టెంబర్ 4(ప్రజాజ్యోతి) :** మేడ్చల్ కాంగ్రెస్ నాయకుడు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఆయన సోదరులు, అనుచరులు శుక్రవారం ఫలాలను పంపించేశారు. మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నటువంటి రోగులకు ఫలాలను అందజేశారు. అలాగే అనాధ పిల్లలతో కేక్ కట్ చేయించి రామన్నగారి రాఘవేందర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆరిఫ్, పాషా, వినయ్, ఇనాయత్, దేవిడ్, పవన్లు పాల్గొన్నారు..

## ప్రీ ప్రైమరీ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను నిలిపివేయాలి

- పీఎం శ్రీవిద్య ను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలి
- అంగన్వాడీలను నిర్వీర్యం చేసే విధానం రద్దు చేయాలి
- ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన
- సిపిఎం అనుబంధ సంఘాలు




**తాండూర్, సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ,పీఎం శ్రీవిద్య ద్వారా చేపట్టనున్న నియామకాలను వెంటనే రద్దుచేసి అంగన్వాడీ టీచర్లను కొనసాగించాలని సిపిఎం అనుబంధ సంస్థలతోపాటు, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేసింది. శుక్రవారం రోజు తాండూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం దగ్గర సిపిఎం అనుబంధ సంస్థ సిఐటియు, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యు బుగ్గప్ప లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రీ ప్రైమరి, పీఎం శ్రీవిద్య విధానాన్ని ప్రస్తుతం కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదని చెప్పారు. అంగన్వాడీ టీచర్లచే చేయిస్తున్న అదరపు పనులను రద్దు చేయాలని కోరారు. వికారాబాద్ డీఈవో కార్యాలయం ద్వారా పీఎం విద్య పేరుతోకొనసాగించాలన్న ప్రక్రియను వెంటనే నిలిపివేలని డిమాండ్ చేశారు. అట్టి నియామకాల కోసం ఈ నెల 1 నుంచి 9తొమ్మిది వరకు తీసుకున్న దరఖాస్తుల ప్రక్రియ, సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలన్నారు.

ప్రీ ప్రైమరీ, పీఎం విద్య పై రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం సరైనది కాదన్నారు. 50 సంవత్సరాల అనుభవమున్న ఐసిడిఎస్ సంస్థను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ప్రైవేట్ విద్యకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అంగన్వాడి టీచర్లకు బీఎల్ఓ డ్యూటీ ని రద్దు చేసి, ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఐసిడిఎస్ తాండూర్ ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బాలమణి ఖేబి,జయంతి రామంజమ్మ, భాగ్యలక్ష్మి, మాణిమాల, విజయలక్ష్మి, సంధ్యా, లలిత, వసంత, అంగన్వాడీ టీచర్స్ ఆయలు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఇచ్చినహామీలను నెరవేరుస్తున్నాం





### తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి

**యాలాల్ సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి :** తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చొరవతో రైతులకు లోవల్టేజ్ సమస్య పరిష్కారం యాలాల్ మండల పరిధిలోని గోవిందరావుపేట్ యాలాల్ గ్రామ సమీపంలో రైతులకు లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు మూడు విద్యుత్ ట్రాన్స్ఫారాలను ఏర్పరచడం జరిగింది వీటికి సుమారు 25 లక్షల రూపాయలు తాండూర్ ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు గత కొన్ని సంవత్సరాలుగా లో వోల్టేజ్ సమస్య సందర్భంగా రైతులు సంపూర్ణంగా పంటలను పండించుకోలేని పరిస్థితి నెలకొంది ప్రస్తుతం ఈ ట్రాన్స్ఫార్లతో రైతులు సంవత్సరంలో రెండు పంటలు తీసుకునే అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమానికి తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి ముఖ్య అతిథులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పదవి లేకుండా యలల గ్రామ యువ నాయకులు పేరిరాజేందర్ రెడ్డి కృషి చేయడం జరుగుతుందని అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజేందర్ రెడ్డి కి మద్దతు ఇస్తే యాలల గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తాడని నాయకులు పేర్కొన్నారు అదేవిధంగా యాలాలసహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ యాలల గ్రామానికి తన వంతు కృషి చేసి 45 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి వాళ్లకు మొదటి విడతలోనే బిల్లును కూడా చెల్లింపు చేసేందుకు ఎంతగానో కృషి చేయడం జరిగిందని కొనియాడారు ఎన్నికల్లో వచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాజేందర్ రెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిరెడ్డికోఆప్షన్ జిల్లా మాజీ అధ్యక్షులు అక్బర్ బాబా యాలాల మండల బీసీ సెల్ అధ్యక్షుడు అమూర్తప్ప తాండూరు ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాస్ డైరెక్టర్ రాజు డైరెక్టర్ మొగులప్ప పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి నాగయ్య హైమద్ గడ్డం రాములు గౌడ్ అశోక్ సంకరం లాలు మారుతి శేఖర్ ఉమేష్ పూర్ణపురి నర్సింలు ఎల్లప్ప కిష్టప్ప నర్సింలు విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు సన్మానిస్తున్న నిర్వాహకులు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి) :** గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 7వ డివిజన్లో (191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు) వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రఘూవేంద్ర రావు, బాలాజీ నాయక్, రావి కిరణ్, పెద్దిరెడ్డి సుజాత వారు ప్రత్యేక పూజతో పాటుగా అన్నప్రసాధన వితరణ చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్టాలిన్ రెడ్డి, మంజునాథ్, సంబశివా రెడ్డి, దివాకర్ రెడ్డి, 191 ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ రాజేష్ రామ్, వైస్ ప్రెసిడెంట్లు పవన్, నర్సింహా నాయక్, దత్తు, అచ్చుత్, జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కె.వి మోహన్, జాయింట్ సెక్రటరీలు ఉపేందర్, నర్సింహా, మహిళా అధ్యక్షురాలు శోభరణి మాజీ ప్రెసిడెంట్ కృష్ణ, కాలనీ వాసులు మల్లారెడి, పూర్ణ, మధు ,సతి రెడ్డి, నాగి రెడ్డి, నర్సింహా, శేఖర్ చిన్ను శేఖర్ మల్లేష్ ఆనంద్ కొండబాబు రాజు నవీన్ వెంకటేష్ యాదవ్, నరసింహ యాదవ్, పాండు, చారి,లోకేష్,జితేందర్, జితేందర్ రామ్, మహేందర్ నాయక్,చారి,కాంతారెడ్డి శేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సభ్యులకు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ ముద్దులచ్చి రెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** బి.ఎన్.రెడ్డి డివిజన్ లోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్ 1 మరియు చైతన్య నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని జబి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సంబంధిత కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్ల నిర్మాణం చేపట్టాలని, కాలనీ సంక్షేమ సంఘం భవనాలు నిర్మించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని ఎం.పీ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. సహనుకులంగా స్పందించిన ఎం.పీ అతి త్వరలోనే డివిజన్ పరిధిలోని సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాగర్ కాంప్లెక్స్ ఫేస్ 1 అధ్యక్షులు కృష్ణారెడ్డి, చైతన్య నగర్ కాలనీ అధ్యక్షులు సంజీవరెడ్డి, మాజీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, జలంధర్ రెడ్డి, పోచమ్మ గుడి ఆలయ చైర్మన్ శివకుమార్ ,ప్రధాన కార్యదర్శి వెంకట్రాం రెడ్డి, యాదయ్య, ట్రెజరర్ చంద్రశేఖర్ రెడ్డి,రాజేశ్వర్ కోశాధికారి,పి రాజేందర్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ. జీ.కుమార్ స్వామి అడ్వైజర్



మాధవరం అంజల్ రావు,కార్యవర్గ సభ్యులు జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి,మాధవరం అంజల్ రావు, తిప్పర్తి, అంజన్ రెడ్డి మరియు కాలనీ సభ్యులు షణ్ముఖ, రాఘవేందర్, సుమంత్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి, లోకేష్ కుమార్, వర్షిత్ రెడ్డి, అక్షిత్ రెడ్డి, షియాంశ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## సురంగల్ గ్రామంలో ఘనంగా గణేష్ శోభయాత్ర

- వేలంపాటలో వినాయకుని లడ్డు దక్కించుకున్న నెమలి గారి రాము - గణపతి లడ్డుని 1 లక్ష 11 వేల రూపాయలకు

**మొయినాబాద్: సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి) :** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ గ్రామంలో అంగరంగ వైభవంగా గురువారం సాయంత్రం గణేష్ శోభయాత్ర జరిగింది, సిద్ధి వినాయక గణపతి సురంగల్ గ్రామంలో ఒక కాలనీలో బ్యాగరీ యాదయ్య ఇంటి ముందు స్థలంలో నిలబెట్టిన గణేశుని లడ్డు ప్రసాదం ఒక లక్ష 11 వేలకి నెమలి గారి రాము లడ్డు ప్రసాదాన్ని కైవాసం చేసుకున్నాడు, లడ్డు తీసుకున్న సందర్భంగా రాము దంపతులకు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు, రాము కుటుంబానికి 10 కిలోల లడ్డుతోపాటు 5 తులాల వెండి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రాముకి ఇచ్చారు, ఈ



కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## వినాయకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని బ్రాహ్మణవాడ ఆంజనేయ స్వామి మందిరంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంగు సంతోష్ పూజా కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కృష్ణ, జాక్ రవికుమార్ తోపాటు జాకా శ్రీశైలం, దుంపల్లి వెంకటేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉద్యాయుడికి ఘన సన్మానం

- బాబ్యా నాయక్‌ను అభినందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి





**తాండూర్, సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి :** తాండూర్ మండలం మల్కాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబ్యా నాయక్ ను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ వి ప్ పట్నం మహేంద్ర రెడ్డిల చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందించడంతో పాటు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బాబ్యా నాయక్ ను అభినందించి శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం బాబ్యా నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగడం చాలా గర్వంగా ఉందన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యాబోధనను అందించే అవకాశం తనకు రావడం సంతోషకరమైన విషయం అన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో భారత ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజున ఈ అరుదైన గౌరవం లభించడం తాను మరిచిపోలేనన్నారు. జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ అవార్డు రావడం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్, మల్కాపూర్ ప్రధానోపాధ్యాయుడు వైద్యనాథ్,పి ఆర్ టి యు ప్రతినిధులు పురుషోత్తం రెడ్డి,కిష్టప్ప, శ్రీనివాస్, యూసుఫ్, భరత్, రవికుమార్,మల్కాపూర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించిన ప్రిన్సిపల్ బి రాజేంద్ర కుమార్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాలేజీ యాజమాన్యం, విద్యార్థులు చక్కని వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. అధ్యాపకుల సమక్షంలో ప్రధాన ఆచార్యులు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.రాజేంద్ర కుమార్ నేతృత్వంలో అధ్యాపకులను విద్యార్థులు సత్కరించారూ. ఇట్టి వేడుకల్లో హైదరాబాద్ జిల్లా తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.బి.కృష్ణ యాదవ్ పాల్గొని తను కూడా ఐటిఐ లో శిక్షణ అధికారిగా లో టీచింగ్ వ్యవస్థలో విద్యార్థులకు సేవలు అందిస్తున్నానని తెలియజేస్తూ,డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్ కూడా స్కిల్ టెక్నాలజీ అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులను నేర్చుకుంటే పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని తెలియజేశారు. ఉండాలని కోరుతూ, సాండ్విచ్ కోర్సులో కూడా వారు ప్రావీణ్యం కలిగి ఉండాలని,రేపటి పౌరులను తీర్చిదిద్దే ఘనత అధ్యాపక ఉపాధ్యాయులకే ఉంటుందని వారు పేర్కొన్నారు. డిగ్రీ కాలేజ్ అధ్యాప బృందము, విద్యార్థులు ప్రిన్సిపాల్ ని విశిష్ట అతిథి ఎం.బి.కృష్ణ యాదవ్‌ని శాలువా పుష్పగుచ్చములతో సన్మానించారు. ఇట్టి సన్మాన కార్యక్రమంలో జిల్లా టీజీవో హైదరాబాద్ జిల్లా జాయింట్ సెక్రటరీ డాక్టర్ క్రొత్త విద్యాసాగర్, అకాడమిక్ కోఆర్డినేటర్ వినాయక కుమార్, డా.గిరిధర్,ఫిజికల్ డైరెక్టర్ మల్లేష్ మరియుబ్ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆగస్టు నెలలో సోనాలికా మొత్తం అమ్మకాలు 10,932 ట్రాక్టర్లు

- ఆల్ టైమ్ హైని నమోదు చేసింది ఇది 28% దేశీయ వృద్ధితో నడిచింది



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** భారతదేశ నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్, సోనాలికా ట్రాక్టర్స్ భారతదేశం లోని రైతులకు నిజమైన భాగ స్వామిగా తన పాత్రను బలోపేతం చేయడానికి ఎఫ్ వై26లో దూకు డుగా ముందుకు సాగుతోంది ఎఫ్ వై 26లో కొత్త మైలురాయి పనితీరును సాధించింది. కంపెనీ ఆగస్టు నెలలో అత్యధికంగా 10,932 ట్రాక్టర్ల అమ్మకాలను నమోదు చేసింది,ఇందులో స్థానిక వ్యవసాయ అవసరాలపై దాని లోతైన అవగాహనను ప్రతిబింబించే దేశీయ మార్కెట్లో బలమైన 28% వృద్ధి ఉంది.పూర్తి మనశ్శాంతిని అందించే మరియు వ్యవసాయ వృద్ధిని నడిపించే రైతు కేంద్రీకృత హెవీ డ్యూటీ ట్రాక్టర్లను అభివృద్ధి చేయాలనే దాని నిబద్ధత ద్వారా కంపెనీ స్థిరమైన విజయం సాధించబడింది. అద్భుతమైన పనితీరుపై తన అభిప్రాయాలను పంచుకుంటూ, ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ, మెరుగైన ఉత్పాదకతను అందించడానికి రైతుల విశ్వాసాన్ని సంపాదించడానికి సోనాలికా యొక్క ఉద్దేశపూర్వక ప్రయాణం మా కొత్త మైలురాయి విజయంతో తిరిగి ధృవీకరించబడింది, ఇది ఎఫ్ వై 26లో ఆగస్టులో అత్యధికంగా 10,932 ట్రాక్టర్ల అమ్మకాలు. దేశీయ మార్కెట్లో శక్తితో నిండిన పనితీరు ద్వారా ఈ విజయం ప్రేరణ పొందింది, ఇక్కడ మేము బలమైన 28% వృద్ధిని నమోదు చేసాము. భారత వ్యవసాయ పర్యావరణ వ్యవస్థలో పారదర్శకతకు చిహ్నంగా ఉన్న మూడు సంవత్సరాల క్రితం సోనాలికా ట్రాక్టర్స్ తన అధికారిక వెబ్‌సైట్‌లో ట్రాక్టర్ ధరలను ప్రదర్శించే అపూర్వమైన చర్యను తీసుకుంది. రైతుల వృద్ధి పట్ల మా నిబద్ధతలో భాగంగా, భారతీయ ట్రాక్టర్ పరిశ్రమలో పారదర్శకతను నిర్ధారించడంలో మా నాయకత్వాన్ని మరింత విస్తరించడానికి మా వెబ్‌సైట్‌లో ట్రాక్టర్ సర్వీస్ ఖర్చు సర్వీస్‌కు అవసరమైన విడిభాగాల ధరలను వెల్లడించడానికి ఆగస్టులో మేము సాహసోపేతమైన అడుగు వేసాము. మా హెవీ డ్యూటీ ట్రాక్టర్లు,రైతు కేంద్రీకృత చొరవలతో వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మారుస్తూ, రైతు జీవితాన్ని శాశ్వతంగా సంస్కరించగల ప్రతి అడుగును మేము తీసుకుంటున్నాము.

## పోలీస్ ల ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు

కొడిమ్యాల,సెప్టెంబర్ 05,(ప్రజాజ్యోతి):

కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని మండల కేంద్రంతో పాటు నాచుపల్లి,పూడూరు,చెప్యాల,రామకిష్టాపూర్ గ్రామాలలో ఏర్పాటు



చేసిన గణేష్ మండపాల నిర్వాహకుల సహకారంతో 25 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని మల్యాల సీఐ నీలం రవి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.సీసీ కెమెరాలు నేరాలను అరికట్టడంలో నిందితులను గుర్తించడంలో విచారణలను వేగవంతం చేయడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు గ్రామాల భద్రతకు రక్షణ కోసం అన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన గణేష్ మండప నిర్వాహకులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

మెట్ పల్లి, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి ప్రతినిధి:
మెట్ పల్లి పట్టణంలో మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ వట్టి వాగులో పూడిక తీయటాన్ని శనివారం రోజు గణేష్ నిమజ్జనం సందర్భంగా సంబంధించిన ఏర్పాట్లను పట్టణ సీఐ అనిల్, ఎస్సై



కిరణ్ కుమార్ తో పరిశీలించినారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మట్టి వాగులో 20 ఫీట్ల లోతు మట్టిని తీయడం జరిగిందని వట్టి వాగు చుట్టూ, గణేష్ నిమజ్జన శోభాయాత్ర జరిగే ప్రదేశాలలో 25 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినాము, లైటింగ్ పెట్టడం జరిగిందని గణేష్ నిమజ్జనం శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపినారు .ఈ కార్యక్రమంలో సిఐ అనిల్, ఎస్సై కిరణ్ కుమార్ , డి ఈ నాగేశ్వరరావు, ఏఈ దీపక్ విద్యుత్ శాఖ డి ఈ మధుసూదన్, ఎ డి జక్కుల అమరేందర్ , ముజీబ్ ,రాజశేఖర్ అనిల్ ,నిజాం ,సృజన్,మనోజ్ కాంట్రాక్టర్ మహేందర్ పాల్గొన్నారు.

## రాజకీయాల్లో యువ రక్తాన్ని కాపాడుకుందాం

**యువతే రాజకీయాల భవిష్యత్తు ,స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలోకి దిగాలని పిలుపు.**

తంగళ్ళపల్లి సెప్టెంబర్ 5 :(ప్రజా జ్యోతి)
తీతంగళ్ళపల్లి మండలం కేంద్రంలోని రాజప్రపుల్ల రెడ్డి పంక్షన్ హాల్లో యువత రాజకీయాల్లో పాత్రపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించరు.
ఆల్ పార్టీ యువ నేతలు పాల్గొని రాజకీయాల్లో తమదైన సత్తా



చాటుకోవాలని, ఇకపై యువతకంటూ ఐడెంటిటీ తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు.
జెండాలు కట్టేది మనమే, జేజేలు పలికేది మనమే. కానీ పదవులు మాత్రం వాళ్లకేనా, అంటూ నేతలు ఉత్సాహం నింపారు.ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ
కుట్రలు, కుతంత్రాలను పటాపంచలు చేసి ఎత్తులకు పై ఎత్తులు వేయాలి,కోట్లాడేది, కేసుల పాలయ్యేది యువతే కానీ పదవులకు మాత్రం అనర్హులమా,
పార్టీలకు భిన్నంగా యువతే అధికారంలోకి రావాలన్నారు.
ఎన్ని రోజులు వాళ్లను గెలిపిస్తాం , ఇక మనమే గెలవాలి, గెలిస్తే చరిత్ర ఓడితే అనుభవం అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత బరిలోకి దిగి తమ శక్తిని నిరూపించుకోవాలని ఏకగ్రీవంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అన్ని పార్టీల యువ నేతలు పాల్గొన్నారు.

## గంగపుత్రుల ఔన్నత్యం, గణపతి నిమజ్జనంలో అజరామరమైన సేవా సంప్రదాయం

జగిత్యాల, సెప్టెంబర్ 5, ప్రజాజ్యోతి
సనాతన సంప్రదాయాల్లో ఒక అద్భుతమైన పండుగగా నిలిచిన గణపతి నిమజ్జనానికి ప్రతి సంవత్సరం కోట్లాది మంది భక్తులు పాల్గొంటారు. ఈ మహోత్సవం శోభాయమానంగా జరగడానికి ఎన్నో వర్గాల సహకారం అవసరం అవుతుంది. కానీ ఈ ఉత్సవాల వెనుక అత్యంత కీలకంగా నిలుస్తున్నప్పటికీ మౌనంగా సేవలందిస్తున్న సమాజం గంగపుత్రుల సమాజం, అంటే మత్స్యకారుల సమాజం.వీరి సేవలు లేకుండా నిమజ్జన ఉత్సవాలు సాఫీగా జరగవు అని చెప్పడం అతిశయోక్తి కాదు. సనాతన ధర్మశాస్త్రాల ప్రకారం జలము దేవతల నిలయమని, గంగను, గోదావరిని, కృష్ణను, సరస్వతిని పవిత్రంగా భావించి ఆరాధించారు. ద్వాపరయుగంలోనే గంగపుత్రులు జలాశయాలలో జీవనాధారాన్ని పొందుతూ సమాజానికి సేవ చేస్తూ వచ్చారు. కృష్ణుని కాలంలో యమునానది తీరంలో గోపికలతో పాటు గంగపుత్రులు కూడా యమునామాతను పూజిస్తూ ఉండేవారని పురాణాలు ప్రస్తావిస్తున్నాయి. క్రమంగా కలియుగంలోనూ ఈ మత్స్యకారులు తమ సంప్రదాయాన్ని వదల్లేక సమాజ సేవలో భాగమై నిలిచారు.గణపతి నిమజ్జన సమయంలో గంగపుత్రులు చేసే పాత్ర వర్ణనాతీతం. మొదటగా, నిమజ్జనం జరగబోయే చెరువులు, వాగులు, జలాశయాలను శుభ్రపరచడంలో వీరి పాత్ర ఉంటుంది. నీటి లోతు, ప్రవాహం, మట్టిస్థితి వంటి అంశాలను వీరు స్వయంగా పరిశీలిస్తారు. విగ్రహాలను సురక్షితంగా



నిమజ్జనం చేయడానికి అనువైన ప్రదేశాలను గుర్తించేది వీరే. విగ్రహాలు నీటిలో లోతుకు వెళ్లి అడ్డుకుపోతే వాటిని తరలించడానికి వీరికి ఉన్న ప్రత్యేక నైపుణ్యం వేరెక్కడా దొరకదు. నిమజ్జన రోజున వేలాదిమంది భక్తులు చేరుతారు. ఆ సందర్భంలో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉంటాయి. కొందరు ఉత్సాహంతో నీటిలో దిగి పడతారు, కొందరు జారిపడతారు. అలాంటి వేళల్లో రక్షణ చర్యల్లో గంగపుత్రులే ముందుంటారు. వీరి వద్దనున్న పడవలు, ఈత నైపుణ్యం, నీటిని ఎదుర్కొనే ధైర్యం వల్ల ఎన్నో ప్రాణాలు కాపాడబడ్డాయి. గణపతి నిమజ్జనం ముగిసిన తరువాత కూడా జలాశయాలలో మిగిలిన అవశేషాలను తొలగించడంలో వీరి పాత్ర ఉంది. ఇది పర్యావరణ పరిరక్షణకూ తోడ్పడుతుంది.
సనాతన ధర్మం ప్రకారం, "జలమే జీవన మూలం" అని భావిస్తారు. గంగపుత్రులు ఈ మూలాన్ని కాపాడుతూ జీవిస్తున్న సమాజం. వీరి పూర్వీకులు చేపల వేటలో, జలాశయాల పరిరక్షణలో మాత్రమే కాకుండా వేదవిధానాలలోనూ పాలుపంచుకున్నారు. అష్టదిగ్గజాలలో ఒకటైన వరుణదేవునికి వీరిని సన్నిహితులుగా భావించారు. జలాశయాలు క్షీణిస్తే జీవనమూ క్షీణిస్తుందని, అందుకే జలాన్ని కాపాడే బాధ్యతను తీసుకున్నవారు వీరేనని మన పూర్వకాల గ్రంథాలు సూచిస్తున్నాయి.గంగపుత్రుల జీవనశైలి సాదాసీదాగా కనిపించినా, వీరి లోని ఆధ్యాత్మికత అద్భుతం. వృత్తి పరంగా నీటి మీద ఆధారపడినప్పటికీ, సమాజపట్ల వీరి త్యాగం అసమాన్యం. ప్రతి నిమజ్జన సమయంలో గంటలకొద్దీ నీటిలో గడుపుతూ, సమాజం పండుగను ఆనందంగా జరుపుకునేలా వీరు కష్టపడతారు. ఎటువంటి ప్రశంసలు లేకపోయినా, ఎటువంటి బహుమతులు రాకపోయినా తమ వృత్తి, తమ సనాతన కర్తవ్యాన్ని వీరు మరువరు.ఇది కేవలం నేటి విషయం కాదు, ద్వాపరయుగం నుంచి కలియుగం వరకు కొనసాగుతున్న జీవనధోరణి. గంగపుత్రులు లేకుండా గణపతి నిమజ్జనాన్ని ఊహించుకోవడం కష్టం. వీరు భక్తుల ఆనందానికి నిశ్శబ్ద కాపలాదారుల్లా ఉంటారు. సనాతన సమాజానికి జీవవాహకులైన వీరి కృషిని గుర్తించి సమాజం వీరిని మరింతగా గౌరవించాలి.ప్రపంచం ఆధునికత వైపు సాగుతున్నా, వీరి సేవలు మాత్రం సనాతనమైనవే. నీటిని కాపాడుతూ, జీవనాన్ని నిలబెట్టే గంగపుత్రులు సమాజానికి అపూర్వమైన వరం. గణపతి నిమజ్జన వేళలో వీరి సేవలను కీర్తిస్తూ, గంగపుత్రుల ఔన్నత్యాన్ని సనాతన సంప్రదాయంగా గుర్తించి గౌరవించడం మన సమాజపు కర్తవ్యం.

## కష్టం మనిషి గొప్ప గురువు

గోల్లపల్లి, సెప్టెంబర్ 5, ప్రజాజ్యోతి
కష్టం అనేది కన్నీళ్లకే కారణమయ్యే శాపం కాదు, అది మనిషి నిజస్వరూపాన్ని వెలికి తీసే మహత్తర శక్తి. మనం ఎవరో, మనలోని అసలైన సామర్థ్యం ఏమిటో, దాపరికాల ముసుగును తొలగించి చూపించేది కష్టమే. అందుకే కష్టం శత్రువు కాదు, మనతోపాటు నడిచే ఒక మంచి స్నేహితుడు. జీవితంలో సుఖం శాశ్వతం కాదు. కష్టాలే మనిషిని పరీక్షించి మరింత బలవంతునిగా తీర్చిదిద్దుతాయి. బంగారం నిప్పులో కరిగిన తరువాతే ఆభరణంలా మెరుస్తుంది. అలాగే మనిషి కూడా కష్టాల అగ్నిపరీక్షలో గట్టిగా తగులాడినప్పుడే వెలుగొందుతాడు. కష్టమే మనలో దాగివున్న గుణాలను బయటకు తేవడమే కాక భవిష్యత్తుకు సరైన మార్గాన్ని చూపుతుంది. కష్టాలను చూసి భయపడి వెనక్కి తగ్గితే జీవితం నిలిచిపోతుంది. కానీ వాటిని సవాలుగా



స్వీకరిస్తే విజయం తప్పక సాధ్యమే అవుతుంది. మహనీయుల జీవితాలు అన్నీ కష్టాల పునాదిపైనే నిలిచాయి. స్వామి వివేకానంద, మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయులు కష్టాలను ఓర్పుతో తట్టుకుని మహోన్నతులుగా నిలిచారు. మనిషి కష్టాల నుండి పారిపోవడం కాదు, వాటిని ఎదుర్కోవడమే నేర్చుకోవాలి. ప్రతి ఇబ్బంది ఒక పాఠం, ప్రతి ఆటంకం ఒక బలపరీక్ష, ప్రతి కష్టం ఒక ఔషధం. కష్టాన్ని గెలిచినప్పుడు మనమే ఒక సందేశంగా, మనమే ఒక ఆదర్శంగా నిలుస్తాము. కష్టాన్ని శాపంగా కాక వరంగా భావించి దానిని స్నేహితుడిగా స్వీకరించగలిగితే ప్రతి మనిషి సమాజానికి వెలుగైన దీపంలా మారుతాడు.
అనంతుల భూమయ్య
సామాజిక కార్యకర్త, గోల్లపల్లి

## ఈద్ ఎ మిలాద్ ఉన్ నబి వేడుకలు

తంగళ్ళపల్లి సెప్టెంబర్ 5: (ప్రజా జ్యోతి)
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ని మదిన కమిటీ ఆధ్వర్యంలో ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీ మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా మండేపల్లి గ్రామంలోని ప్రభుత్వ వయోవృద్ధుల




ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ హమీద్, మదీనా మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఖాసిం ,సారంపల్లి అధ్యక్షులు అనీఫ్ ,కమిటీ సభ్యులు ఖలీద్, సలీం , ఇమామ్, మహమూద్, హుస్సేన్, ఆరిఫ్ ,తంహీద్ ,రాజా సాధుల్ ,అయాన్ లు తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో ఉపాధ్యాయులకు గుర్తింపు

- **విద్యారంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి**
- **ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
- **ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం**
- **17మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం**
- **హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -05(ప్రజా జ్యోతి )

అంకితభావంతో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు గుర్తింపు ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా సమీకృత కార్యాలయంలోని ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అతిథులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. విద్యారంగ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. ఇందులో భాగంగా 11వేల టీచర్ పోస్టులు భర్తీ చేసిందని, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిందని, బదిలీలకు అవకాశం కల్పించిందని వివరించారు ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అన్ని పాఠశాలల్లో వసతులు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో అన్ని వర్గాల విద్యార్థులకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందని వెల్లడించారు. అలాగే ఏ టి సి సెంటర్లు మంజూరు చేసిందని దీంతో విద్యార్థులు యువతకు వివిధ రంగాల్లో నైపుణ్యత అది పుచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మారుతున్న కాలానికి అణుగుణంగా ఉపాధ్యాయులు కూడా సాంకేతిక, నైపుణ్యతను అందిపుచ్చుకోవాలని, విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేస్తారని వివరించారు. రాష్ట్రంలో జిల్లాను విద్యారంగంలో ఉన్న స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఉత్తమ అవార్డులు పొందిన టీచర్లను స్ఫూర్తిగా తీసుకొని మిగతా ఉపాధ్యాయులు కూడా విశేష కృషి చేసి అవార్డులు స్వీకరించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపిక అవ్వాలి
జిల్లాలోని టీచర్లు జాతీయ, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక అవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా టీచర్లు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఆయన సేవాగుణం, అంకితభావం, విలువలు,



నైపుణ్యతను ఉపాధ్యాయులు అందరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. రాధాకృష్ణన్ తనకు వచ్చే జీతంలో 75 శాతం పేద బడుగు బలహీన వర్గాలు ప్రజలకు అందించే వారిని గుర్తు చేశారు. హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగించారని, బ్రిటిష్ ఇండియా లో నైట్ హుడ్ అవార్డు స్వీకరించారని గుర్తు చేశారు.భారతీయ సాంప్రదాయాలు, సంస్కృతి, విద్యావిధానం గొప్పదని తన రచనల్లో వివరించారని పేర్కొన్నారు. రాధాకృష్ణన్ భారత ఉపరాష్ట్రపతిగా సేవలందించారని గుర్తు చేశారు. ఆయన సేవా గుణం, ఉపాధ్యాయ వృత్తిలో అందించిన విలువైన సేవలు ఆయనను ఇప్పటికీ నిలిచిపోయేలా చేశాయని పేర్కొన్నారు. తనది మద్రాస్ రాష్ట్రమైన కూడా కలకత్తా ఇతర ప్రాంతాల్లో సేవలందించారని తెలిపారు. ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని గుర్తు చేశారు. ఎక్కడ ఉన్నా కూడా పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు తాము బోధిస్తున్న పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయాలని, విద్యార్థులకు సులభమైన రీతిలో పాఠాలు బోధించాలని తెలిపారు. విలువలు, క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పదో తరగతి ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రస్థాయిలో ఐదో స్థానంలో నిలిచిందని, జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఉపాధ్యాయులందరూ అంకితభావంతో సేవలందించాలని సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా బోధించాలని, విద్యార్థులను తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.
ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వీరే.
చకినాల శ్రీనివాస్, గుర్రం కృష్ణారెడ్డి, కైరి పద్మ, సీహెచ్ సత్తయ్య, గోలి రాధాకిషన్, అరుకాల బాల్ రెడ్డి, బోగారపు నవీన్, కట్ట రవీందర్, గోవులకొండ శ్రీనివాస్, ఎన్ దేవేందర్, నరహరి నాగమణి, జంగిటి రాజు, పీచు సుభాష్ రెడ్డి, గుండమనేని మహేందర్ రావు, దిడిగం స్రవంతి, బద్దం రవీందర్ ఓరుగంటి పద్మకళకు అవార్డులు అందజేసి, సన్మానించారు.
కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపారెడ్డి, రాజు, డీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు

- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే**
- **సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**

రాజన్న సిరిసిల్ల,సెప్టెంబర్ -05 (ప్రజా జ్యోతి )

సిరిసిల్లలో శనివారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలోని బ్రిడ్జి వద్ద చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే పలు శాఖల అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. వినాయక మంటపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వినాయక నిమజ్జన స్థలం వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటు, ఇతర సౌకర్యాల విషయంలో పక్కా ప్రణాళికతో ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్రహాలు వచ్చే, వెళ్లే దారిలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, స్టేజ్, కూర్చునేందుకు కుర్చీలు వేయించాలని, క్రేన్స్ సిద్ధంగా ఉంచాలని సూచించారు. కళాకారులతో ప్రదర్శన ఏర్పాటు చేయించాలని ఆదేశించారు.

సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఆయా శాఖల అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# పినపాక ప్రభుత్వ ఆసుపత్రిలో వసూళ్లు దందా

**-లంచాల వసూళ్లకు పాల్పడుతున్న కాంపౌండర్**
**-వంద నుంచి రెండు వందల రూపాయలు ఇస్తేనే స్టాంప్ వేస్తానంటున్న వైనం**
**-అధికారులకుతెలియకుండానే లంచాలకు పాల్పడుతున్నాడా ?**
**-లంచాలపై వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

ప్రజాజ్యోతి సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి):
పినపాక ప్రభుత్వ ఆసుపత్రిలో గెజిటెడ్ అధికారుల సంతకం కోసం వెళ్ళే ప్రజలు అవస్థలు పడుతున్నారు. సాధారణంగా ఉచితంగా జరగాల్సిన ప్రక్రియకు అక్కడ కొంతమంది సిబ్బంది వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సంతకం కోసం వెళ్తే, స్టాంప్ వేయడం కోసం వంద నుండి రెండు వందలు





రూపాయలు తీసుకుంటున్నారని బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు , సాధారణ ప్రజలు వైద్య ధ్రువపత్రాలు, కల్యాణ లక్ష్మి పత్రాలు, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్స్ ,రోగి అనారోగ్య ధృవీకరణ పత్రాలు, మృతదేహాల పత్రాలు, ఉద్యోగ అవసరాలకు కావలసిన సర్టిఫికెట్లు పొందడానికి గెజిటెడ్ సంతకం తప్పనిసరి అవుతోంది. కానీ ఈ సాధారణ పనులు కూడా లంచం లేకుండా ముందుకు సాగడం లేదని ప్రజలు చెబుతున్నారు. ఒక బాధితుడు మాట్లాడుతూ "ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే సేవలు మనకందడం లేదు. ఇక్కడ సిబ్బంది వంద , నుండి రెండు వందల రూపాయలు ఇవ్వకపోతే స్టాంప్ వేయడం లేదు. పేదవాడి కష్టాన్ని దోచుకుంటున్నారు" అని ప్రజలు వాపోతున్నారు. మరొకరు మాట్లాడుతూ %-% "పేదలకు న్యాయం జరగకపోతే ప్రభుత్వ ఆసుపత్రులు ఎందుకని? అధిక ధరలకు ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద నలిగిపోతున్నాం. ప్రభుత్వంలోనూ వసూళ్లే అయితే ఎవరిని నమ్మాలి?" అని ప్రశ్నించారు. ప్రజల్లో ఈ వ్యవహారం పట్ల తీవ్ర ఆగ్రహం నెలకొంది. ఆసుపత్రిలో ఉన్నతాధికారులు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. "ఎవరూ పట్టించుకోవడం లేదు. లంచం ఇవ్వకపోతే పనులు ఆగిపోతున్నాయి. ఇది బహిరంగ దోపిడీ కాదా?" అని ప్రశ్నిస్తున్నారు.
సాధారణంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి సేవ ఉచితంగానే అందించాలనే విధానం ఉన్నా, కొంతమంది సిబ్బంది ఆ నియమాలను తుంగలో తొక్కుతూ వసూళ్లకు పలుపడుతున్నారని విమర్శలు వెలు వేతుతున్నాయి. వసూళ్లు చేస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి పేదలపై అన్యాయం జరగకుండా తక్షణమే పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి ఆసుపత్రి అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రభుత్వమే పట్టించుకోవాలి. ప్రజా వర్గాలు ఈ అంశాన్ని తీవ్రంగా ఖండిస్తూ, "ఇలా కొనసాగితే ఆసుపత్రిపై నమ్మకం కోల్పోతాం. ఆరోగ్యం ,అవసరాల కోసం వెళ్లే ప్రదేశం అవినీతి కేంద్రంగా మారకూడదు" అని పినపాక మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు. వైద్యాధికారి డాక్టర్ దుర్గాభవాని మా ఆస్పత్రిలో ఇలాంటి తప్పులు ఇంకోసారి జరగకుండా చూసుకుంటాము ఎవరైతే వసూళ్లకు పాల్పడుతున్నారో వారితో మాట్లాడి వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు

# బాలయోగికి ఉత్తమ లెక్చరర్ అవార్డు

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 5(ప్రజాజ్యోతి)

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం తోటమల్ల బాలయోగికి ఉత్తమ లెక్చరర్ పురస్కారాన్ని అందజేసింది. స్థానిక టీఎస్ టూరిజం కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం




జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు బాలయోగిని రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీమతి వరలక్ష్మి గారి ఆధ్వర్యంలో రోటరీ కార్యవర్గం ఘనంగా సన్మానించింది. బాలయోగి ప్రస్తుతం భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో హిస్టరీ లెక్చరర్ గా పనిచేస్తున్నారు.
గతంలో చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 10 ఏళ్ల పాటు హిస్టరీ / సివిక్స్ లెక్చరర్ గా, భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 5 ఏళ్ల పాటు హిస్టరీ లెక్చరర్ గా, భద్రాచలం మదర్ థెరిస్సా డిగ్రీ కళాశాలలో ఐదేళ్లపాటు లెక్చరర్ గా, ప్రిన్సిపాల్ గా పని చేశారు. దాదాపు పాతికేళ్ల పాటు విద్యారంగంలో విశిష్టమైన సేవలు అందించినందుకు గాను తోటమల్ల బాలయోగికి ఈ పురస్కారం లభించింది. తన అపార అనుభవంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు విద్యాలయాల ప్రగతికి కూడా బాలయోగి విశేషమైన సేవలు అందించారు.
బాలయోగి ప్రత్యేక అవార్డు పట్ల భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఏ. పద్మావతి గారు, కళాశాల టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు ఈ సందర్భంగా అభినందించారు.

# పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం లో ఉపాధ్యాయ దినోత్సవం.

ప్రజా జ్యోతి నేలకొండపల్లి
సెప్టెంబర్ ఐదున ను పురస్కరించుకొని నేలకొండపల్లి మండల కేంద్రంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే మహాత్మ జ్యోతిరావు పూలే యొక్క దంపతులకు నివాళులు అర్పించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో పగిడిగత్తుల ఈదయ్య మాదిగ అధ్యక్షతన జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో కట్టు కోల వెంకటేశ్వర్లు గౌడ్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలోని బ్రాహ్మణ కులములోని పురుషులు మాత్రమే చదువుకునే హక్కు కలిగింది.క్షత్రియ వైశ్య కులంలోని పురుషులకు మాత్రమే చదవడం రాయటం మాత్రం వారికే పరిమితమై చదువుకోవాలని ఆంక్షలు ఉండి మిగిలిన కులాలైనా శూద్రులు అతిశుద్రుడు ఆదివాసులకు వారి మరియు సమస్త లోకంలోని స్త్రీలకు ఏ ఒక్కరి చదువుకునే హక్కు లేకుండా ఆంక్షలు ఉన్న సమయంలో సమస్త కులములోని మతాలలోని పురుషులతో పాటు స్త్రీలు కూడా ఉన్నతమైన చదువులు చదువుకోవాలని చదివే మనిషిగా మూడో నేత్రమని విద్య మనిషి యొక్క వివేకమును పెంచిద్దని చెప్పి కులమత లింగ భేదాలకు అత్యంతముగా ఏమి ఆశించకుండా ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూ ఆఖరికి కన్నవారి చేత వెలి వేతగా గురైన ముక్కోవని ధైర్యంతో దృఢ నిశ్చయముతో జీవితకాలము సమస్త కులాలలోని ప్రజలందరికీ విద్య కొరకు తమ జీవితాన్ని అంకితం చేసిన




దంపతులు మాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులులని తెలిపినారు,వారి యొక్క పోరాట త్యాగాల ఫలితమే ఈరోజు సమస్త కులాల్లోని పురుషులతో పాటు స్త్రీలు కూడా చదువుకునే అవకాశాలు దక్కినాయని ఈరోజుల్లో పురుషులకు దీటుగా స్త్రీలు ఉన్నతమైన శిఖరాలను అది రోషిస్తున్నారంటే పూలే దంపతుల యొక్క త్యాగమే కారణమని కొనియాడినా రు వారికి మనము ఏమిచ్చి న వారి యొక్క రుణము తీర్చుకోలేని తెలిపినారు. ఈ యొక్క కార్యక్రమంలో సిద్దాల యాకూబ్ నూకల సతీష్ తురక రామచంద్రం గ్రామ పెద్ద నేలకొండపల్లి లలూ నాయక్ మాతంగి ప్రసాద్ దంపతులు రాయబారపు సంజీవరావు నాచేపల్లి అంజి నూకమల రమేష్ తదితరులు పాల్గొన్నారు.సామాజిక ఉద్యమ అభినందనలతో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీ ఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి వి హెచ్ పి వారి ఆధ్వర్యంలో జరిగినది.

# ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల ప్రోత్సాహం

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **క్లస్టర్, మండల స్థాయిలో క్రీడా పోటీల నిర్వహణకు ప్రణాళిక**
- **క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచే విద్యార్థులకు స్టేడియంలో ప్రత్యేక శిక్షణ**
- **ఖమ్మం జిల్లాలో మంచి స్పోర్ట్స్ కల్చర్ వచ్చేలా కృషి**
- **పాఠశాలలో క్రీడల నిర్వహణపై పి.డి., పిఈటి, కోచ్ లతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాఠశాలలో క్రీడల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిఈటి, కోచ్ లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుపై అధికంగా దృష్టి సారించడం వల్ల క్రీడలు ఆడటం పట్ల విద్యార్థులకు కొంత ఆసక్తి తగ్గిందని అన్నారు. విద్యార్థులు ఫిజికల్ ఫిట్నెస్ తో ఉండటం, క్రీడలు ఆడటం చాలా కీలకమని అన్నారు.జిల్లాలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రతి ఒక్క విద్యార్థికి వారానికి 150 నిమిషాలు ఫిజికల్ యాక్టివిటీ తప్పని సరిగా చేసేలా చూడాలని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులతో ఫిజికల్ యాక్టివిటీ, క్రీడలకు సంబంధించి రికార్డు మెయింటైన్ చేయాలని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు,డంబెల్స్, ఇతర క్రీడా పరికరాలను పంపిణీ చేశామని అన్నారు. పాఠశాలల్లో ఉ న్న ఖాళీ స్థలం, గ్రౌండ్ లెవెలింగ్ స్థానిక సంస్థల సహకారంతో చేపట్టాలని అన్నారు.విద్యార్థులు రెగ్యులర్ గా క్రీడలు ఆడితే చదువులో కూడా బాగా శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లాలో క్లస్టర్, మండల స్థాయిలలో క్రీడా పోటీల నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని, పిల్లల మధ్యలో స్నేహ పూర్వక పోటీ పెరిగేలా చూడాలని,ప్రతి విద్యార్థికి క్రీడా స్ఫూర్తి అందాలని అన్నారు.క్రీడా పోటీలలో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్న విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్టేడియంలో ప్రత్యేక శిక్షణ అందించి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు పంపాలని అన్నారు. మన జిల్లాలో



విద్యార్థుల మధ్య స్పోర్ట్స్ కల్చర్ వచ్చేలా కృషి చేయాలని అన్నారు.పాఠశాల కరికులంలో క్రీడలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తరగతుల వారీగా క్రీడల నిర్వహణకు టైం టేబుల్ తయారు చేయాలని, ప్రతి పాఠశాలలో స్పోర్ట్స్ కమిటీ ఏర్పాటుకు మార్గదర్శకాలు సిద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా క్రీడా శాఖాధికారి సునీల్ రెడ్డి, పి.డి.లు, పి.ఈ.టీలు, స్పోర్ట్స్ స్టేడియం కోచ్ లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.ఖ

# నాణ్యమైన పనులతో నగరంలో సమర్ధవంతమైన సేవలు అందించాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి ప్రతిపాదనలు అందించాలి**
- **ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకొనిపోకుండా చర్యలు తీసుకోవాలి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.నగరంలోని 57వ డివిజన్ లో కలెక్టర్, అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రమణగుట్ట,వికలాంగుల కాలనీ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు.త్రాగునీరు,విద్యుత్సైడ్ కాలువలు,డ్రైనేజి,రోడ్లు, ఖాళీ ప్రాంతాలు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను చూసి చెత్త పేరుకొని పోకుండా ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని అధికారులకు ఆదేశించారు. ఖాళీ ప్రాంతాలలో నిలిచిన మురుగు నీటి పరిస్థితులను చూసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు.వికలాంగుల కాలనీలో శిధిలావ్యస్థలో ఉన్న బాలకార్మిక ప్రత్యేక పాఠశాలను పరిశీలించారు.అక్కడే వున్న ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల భవనం ను తొలగించి మొత్తం స్థలంలో



ఆధునికమైన ప్లే స్కూల్,అంగన్వాడి కేంద్రం, పిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు చేయడానికి, కొత్త భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలను సమర్పించాలని మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రస్తుతం ఇంగ్లీషు మీడియంలోని స్థానిక పిల్లలకు విద్యా బోధనకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలంతా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉ ంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో నీళ్లు తొలగించాలని అన్నారు. దోమల లార్వా పెరగకుండా నివారించేందుకు నీటి నిల్వలపై అయిల్ బాల్స్, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఖాళీ ప్రైవేటు ప్లాట్లు,భూముల యాజమానులు తమ భూముల్లోని చెత్త, పిచ్చి మొక్కలు తొలగించకపోతే జరిమానాలు విధించి, ఆ డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని,నీరు నిల్వ ఉండే గుంటలు పూడ్చాలని,సైడ్ కాల్వల నిర్మాణం సాధ్యంకాని చోట ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ తనిఖీల సందర్భంగా స్థానిక కార్పొరేటర్ రఫిదా బేగం ముస్తఫా,మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన పోలీసులు

పినపాక, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):

పినపాక మండలంలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన మొబైల్ ఫోన్లను సంబంధిత బాధితులకు ఈ.బయ్యారం శుక్రవారం హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ అందించారు. వివరాల్లోకి వెళ్తే పినపాక మండల కేంద్రానికి చెందిన పలువురి మొబైల్ ఫోన్లను సీఐ వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు అందజేసినట్లుగా తెలిపారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నవారికి ఈ ప్రక్రియ ద్వారా ఉపశమనం లభించిందని సీఐ తెలిపారు. మొబైల్ పోయిన పక్షంలో సీ ఈ ఐ ఆర్, పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం వల్ల ఫోన్లు ట్రేస్ చేసి తిరిగి పొందడం సులభమవుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




# 46 డివిజన్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక శ్రీ గణేశ ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు పలుచోట్ల అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ప్రారంభించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొని, అన్నదాన కార్యక్రమాలు అదేవిధంగా విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించిన కమిటీ సభ్యులందరికీ శు భాకాంక్షలు తెలిపారు. గణేష్ ఉత్సవాల ద్వారా ఐకమత్యం పెంపొందుతుందని ప్రజలందరూ ఒకే కుటుంబం వలె ఒకచోట చేరి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషిదాయకమని తెలిపారు. ఎవరి శక్తి కొలది హితోదికంగా ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి నాయకులు తొగరు భాస్కర్, ఏమ్మె రామకృష్ణ, సెల్వం జ్ఞానేశ్వర్, తుల్లా శ్రీనివాస్ బొల్లక శ్రీనివాస్, భైరోజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి ఆలయాల్లో పూజలు అన్నదానాలు పాల్గొన్న డాక్టర్ మట్టా

సత్తుపల్లి సెప్టెంబర్05(ప్రజా జ్యోతి)

గణపతి నవరాత్రుల సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీ కోదండ రామాలయంలో వాసవి గణపతి ఆధ్వర్యంలో, కృషి బైపాస్ రోడ్ లో నవరాత్రులు సందర్భంగా రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



విజయ్ కుమార్, కల్లూరు ఏసిపి అని శెట్టి రఘు, సీఐ శ్రీహరి శుక్రవారం ప్రత్యేక పూజలు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సుమారు 8వేల మంది అన్నదానానికి హాజరవ్వటం విశేషం. ఆలయానికి వచ్చిన అతిథులను కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ, కో చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ శాలువాలతో సత్కరించారు. వండిన వంటలు సౌకర్యాలు చూసి,భక్తులు ఏర్పాట్లు పై ఘనంగా ప్రశంసలు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు,గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, బెల్లంకొండ రాము,కిరాణా మర్చంట్ అధ్యక్షులు గుడిమెట్ల గాంధీ,వాసవి క్లబ్ అధ్యక్షులు షరాబు శివనాథ్ ప్రభు,నీలాద్రి ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గంగిశెట్టి గంగాధర్ జగదీష్ కుమార్,ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండు ఉ మామహేశ్వరరావు, రతికంటి సత్యబాబు, పోలిశెట్టి శ్రీ శివకుమార్, దోసపాటి ప్రసాద్,గుండు శ్రీనివాసరావు, సత్యనారాయణ, కిషోర్, రామకృష్ణ,ప్రసాద్,సతీష్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

భద్రాచలం టౌన్ సెప్టెంబర్ 5(ప్రజాజ్యోతి)

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం (26439) ఆధ్వర్యంలో హరిత హెూటల్, టీజీ టూరిజం, భద్రాచలం నందు టీచర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ వి. వరలక్ష్మి , ఇమెడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ దారా బాలాజీ రావు ,అసిస్టెంట్ గవర్నర్ పి. శ్రీమహాలక్ష్మి , ప్రోగ్రాం చైర్మన్ రోటరీన్ పలివెల రవి కుమార్ , ప్రెసిడెంట్ ఎలెక్ట్ అజీమ్ , సెక్రటరీ పి. బాల శ్రీ కృష్ణ మహేంద్ర , కోశాధికారి పి. హరి ప్రసన్న కుమార్ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల నుండి చిలకమారి శ్రీనివాసరావు , జి. పద్మజ, రథిగడప రమదేవి , లవుడియా సింధు గారు, కె. వి. వి. ఎస్. మూర్తి , ఎన్. పవన్ కుమార్ , రోటరీన్ అవుళూరి శ్రీనివాసరెడ్డి , తొటమల్ల వెంకట బాలయోగి ఉ పాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల నుండి కె. నాగమణి , ఉమా మహేశ్వరి , యు. వెంకటేశ్వరరావు ఆర్. రేవతి , మోతుకూరి సుధాకర్ , కె. మంగా తాయారు , లింగం హిందు ప్రియా , కొళ్ళు సరిత టీ. చంద్రశేఖర్ రాజు ఉపాధ్యాయులను సత్కరించారుఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు అందరూ చురుకుగా పాల్గొని ఉపాధ్యాయుల సేవలను గౌరవిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## టీచర్ ఓ నడిచే గ్రంథాలయం గుండాల కృష్ణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక యస్ బీ ఐ టీ కళాశాలలో ఘనంగ గురుపూజోత్సవం సమాజ నిర్మాణం లో టీచర్లదే ముఖ్య భూమిక అని యస్ బీ ఐ టీ కళాశాల



చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గురుపూజోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక యస్ బీ ఐ టీ కళాశాల లో తనను మర్యాదపూర్వకంగా కలిసిన పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్య కు ఉన్న పంచే గుణం ఈ ప్రపంచాన్ని నడిపిస్తోందని, పంచే గుణమే లేకుంటే ఈ ప్రపంచం శూన్యం అని అభిప్రాయపడ్డారు. ప్రతీ టీచర్ ఒక జ్ఞాన సంపద అని, నడిచే గ్రంథాలయం అని తెలిపారు. తల్లి తండ్రి దైవం తో సమాన స్థాయిలో గురువులని



నిలిపి గురుపూజోత్సవం జరుపుకోవడం మన భారత దేశ సాంప్రదాయం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. టీచర్ ఏ విద్యార్థులకు రోల్ మోడల్ అని, టీచర్ నడవడిక విద్యార్థులపై ప్రభావం చూపుతుందని అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ డా జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ రాతి యుగం నుండి ఆధునిక యుగం వరకు మారడం లో అధ్యాపక వృతి ద్వారానే సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ఎన్నో ఉద్యోగాల లో మార్పులు చేయగలిగింది కానీ అధ్యాపక వృత్తిని మార్చలేదని అభిప్రాయపడ్డారు. కరోనా సమయంలో ప్రపంచం స్థంభించినప్పటికీ, ఎందరో అధ్యాపకులు ఆన్లైన్ ద్వారా తమ బాధ్యతలు నెరవేర్చి విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు కృష్ణ ను ఆత్మీయంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ గుండాల ప్రవీణ్ కుమార్, డా ఏ.వి.వి. శివ ప్రసాద్, డా రవీంద్ర బాబు, గంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్‌లను తీసుకురాలేం

మొదటిపేజీ తరువాయి..

లేదని మరోసారి స్పష్టం చేశారు. సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటు-డే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ.. ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులకు ఒకే పన్ను రేటు- విధించగలమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయని దుయ్యబట్టారు. జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు- కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలాసీతారామన్ తెలిపారు. వస్తు సేవల పన్ను జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ప్రభుత్వం రూ.3,700 కోట్ల ఆదాయం కోల్పోయే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బీఐ తాజా నివేదికలో తెలిపింది. జీఎస్టీ రేట్ల సవరణల వార్షిక ప్రభావాన్ని ప్రభుత్వం రూ.48 వేల కోట్లుగా అంచనా వేసినట్లు- రిపోర్ట్‌లో పేర్కొంది. వినియోగం, వృద్ధి పెరగడంతో నష్టం రూ.3,700 కోట్లకు పరిమితమవుతుందని, ఇది ఆర్థిక లోటుపై ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. ఈనెల 3న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం తీసుకొచ్చారు.

## వినాయక నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలి

### ప్రత్యేకించి యువకులు ఎక్కడా అత్యుత్సాహం ప్రదర్శించవద్దు: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి )
వినాయక నవరాత్రుల అనంతరం శోభయాత్ర నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని








ప్రజలందరూ సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం జిల్లాలోని రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మరియు మెదక్ మండలం కొంటూర్ వద్ద వినాయక నిమజ్జనం నీ మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ తో కలిసి ఆయన పరిశీలించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీల సహకారంతో క్రమశిక్షణను పాటిస్తూ 9 రోజులపాటు జిల్లాలో గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకున్నారని, గణేష్ శోభాయాత్ర తో పాటు, నిమజ్జనాన్ని కూడా ఇదేవిధంగా కొనసాగించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండళ్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని, తదనగుణంగా రూపొందించిన రూట్ మ్యాప్ ను ఆయా మండళ్ల నిర్వాహకులు అనుసరించాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్, మత్స్యశాఖ, పోలీస్, రెవెన్యూ సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరిగే విధంగా సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని, భద్రత దృష్ట్యా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, నిమజ్జన ప్రదేశాలలో క్రేన్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. గణేష్ నిమజ్జనం ఊరేగింపులోని నిమజ్జన ప్రదేశాల్లో ప్రత్యేకించి యువకులు ఎక్కడా అత్యుత్సాహం ప్రదర్శించవద్దని కోరారు. ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లను మానుకొని మన పూర్వీకులు ఇచ్చిన ఆదర్శాలు, సందేశాల స్ఫురణతో నిమజ్జనంలో పాల్గొనాలని, ఒక సంకల్ప దీక్షతో అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట తహసిల్దార్ రజని, మున్సిపల్ కమిషనర్, మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కుటుంబంలో అక్రమ ఆస్తుల పంచాయతీ

### గత ప్రభుత్వం దేవాదులను పట్టించుకోలేదు: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

లింగాల గణపురం సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):
లింగాల ఘనపూర్, దేవరుప్పుల, గుండాల మండలాలకు ఒక్క పంటకు కాదు రెండు పంటలకు సాగు నీరు అందిస్తాం ఎమ్మెల్యే



కడియం శ్రీహరి, ప్రభుత్వం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, పాలకుర్తి యశస్విని రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ తో కలిసి లింగాల ఘనపూర్ మండలం నవాబ్ పేట రిజర్వాయర్ నుండి నీటి విడుదల చేశారు రిజర్వాయర్ గేట్ వాల్ ఓపెన్ చేసి నీటిని విడుదల చేసి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబంలో కల్లోలనికి కాళేశ్వరం ద్వారా సంపాదించిన వేల కోట్లు, ధరణి ద్వారా సంపాదించిన వందల ఎకరాల అక్రమ ఆస్తుల పంపకాల పంచాయతీనే కారణమని అన్నారు. గత ప్రభుత్వం దేవాదులను పట్టించుకోలేదని, ఎంత సేపు కాళేశ్వరం మీద వేల కోట్లు కూడబెట్టుకోవాలనే చూసారు తప్పితే ప్రజలకు ఉపయోగ పడే పనులు చేయాలనీ ఆలోచించలేదని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ వనరులను దోచుకున్నారని, అలా అక్రమంగా దోచుకున్న సొమ్ము వల్లే ఈనాడు కల్వకుంట్ల కుటుంబంలో ఇలాంటి పరిస్థితి నెలకొందని అన్నారు.

లింగాల ఘనపూర్ మండలంలో మొట్ట మొదటి సారి కాలువలలో నీళ్లు పారడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ వరకు ఉన్న ప్రధాన కాలువ చెట్లతో, పూడికతో నిండి ఉండేదని అందువల్ల నవాబ్ పేట వరకు నీరు వచ్చేది కాదని తెలిపారు. ఘనపూర్ నవాబ్ పేట ప్రధాన కాలువను మరమ్మత్తు చేసి సిసి లైనింగ్ వేసేందుకు 148కోట్లు మంజూరు తీసుకువచ్చి పనులు చేయించడం ద్వారానే నేడు నవాబ్ పేట నిండు కుండలా మారిందని తెలిపారు. 3నియోజకవర్గాలలోని లింగాల ఘనపూర్, దేవరుప్పుల, గుండాల మండలాలలో 43వేల ఎకరాలకు ఈ నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారానే సాగు అందుతుందని తెలిపారు. ఈ మూడు మండలాల రైతులకు ఒక్క పంటకు కాదు రెండు పంటలకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. అందుకు ప్రణాళిక ప్రకారం నీటి విడుదల చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆన్ అండ్ ఆఫ్ పద్దతిలో నీటి విడుదల ఉంటుందని, ఆన్ అండ్ ఆఫ్ పద్దతిలో వచ్చే నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏత్తైన ప్రాంతానికి సాగు నీరు అందించేందుకు 2003లో నీటి పారుదల శాఖ మంత్రి గా దేవాదుల మొదటి దశ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఆనాడు దేవాదుల ను దేవతలకే సాధ్యం కాదని విమర్శించారని తెలిపారు. ఈనాడు దేవాదుల లేకపోతే జనగామ ప్రాంతం ఎడారిగా మారేదని వివరించారు. 2నుండి 3వేల కోట్లు ఖర్చు చేస్తే దేవాదుల ద్వారా 6లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందని అన్నారు. గత ప్రభుత్వం దేవాదులను నిర్లక్ష్యం చేసిందని కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఈ పాలసీకి దేవాదుల సరిగ్గా సరిపోయిందని తెలిపారు. అందులో భాగంగానే దేవాదుల పెండింగ్ పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. తాజాగా దేవాదుల 3వ దశ ప్యాకేజీ 6 సవరించిన అంచనాలతో పాటు 1015కోట్ల నిధుల విడుదలకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఈ పనులను కూడా ఏడాదిలో పూర్తి చేసి 4నియోజకవర్గాల్లోని 68వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, దేవాదుల చీఫ్ ఇంజనీర్ సుధీర్, ఈఈ, ఆర్డివో, తహసీల్దార్, ఎంపిడివో, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్, మండల మాజీ జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రీశుడికి ఇంటిని కానుకగా ఇచ్చిన భక్తుడు

మొదటిపేజీ తరువాయి..

శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి విశేషమైన విరాళాన్ని అందించారు. హైదరాబాద్ తిలక్‌నగర్‌లో 152 గజాల్లో ఉన్న, రూ.4 కోట్ల విలువైన తన మూడంతస్తుల ఇంటిని ఆలయానికి దానం చేశారు. ఆలయ ఈవో వెంకట్రావు సమక్షంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి పేరు మీద చిక్కడపల్లిలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో గురువారం రిజిస్ట్రేషన్ చేయించారు. తర్వాత పత్రాల్ని ఆలయ ఈవో వెంకట్రావుకు అందించారు. ఈ సందర్భంగా ఈవో.. దాత వెంకటేశ్వర్లును స్వామివారి కండువాతో సన్మానించి, ప్రసాదం అందించారు. దాతను దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యకార్యదర్శి శైలజా రామాయ్యర్ అభినందించారు.

## బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం

మొదటిపేజీ తరువాయి..

ఆధ్వర్యంలోనే ముందుకు వెళ్తాం. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళ్తున్నాం. క్రమశిక్షణ విషయంలోనూ ఎక్కడా రాజీపడటం లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలి. సీబీఐలో కొంత లొసుగులు ఉన్నాయి. అది వాస్తవం అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నెల 15 వ తేదీకి పిసిసి పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తి అయిందని, క్రమశిక్షణ విషయంలో కూడా ఎక్కడా రాజీపడలేదని తెలియజేశారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామని, కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. సిబిఐలో కొంత లొసుగులు ఉన్నాయని అది వాస్తవం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళతామని, ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సిఎం అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## దేశంలో తొలి టెస్లా కారు విడుదల

మొదటిపేజీ తరువాయి..

తీసుకున్న సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇది వ్యక్తిగత అవసరాల కోసం చేసిన కొనుగోలు కాదని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న పర్యావరణహిత లక్ష్యాలకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. విద్యుత్ వాహన వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు తాను స్వయంగా కారును డెలివరీ తీసుకున్నట్టు- తెలిపారు. పర్యావరణహిత సుస్థిర రవాణా వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు ఈ కారును తన మనవడికి బహుమతిగా ఇవ్వనున్నట్టు- తెలిపారు. రాబోయే పదేళ్లల్లో విద్యుత్ వాహన వినియోగం భారీ స్థాయిలో పెంచాలన్నది మహారాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అనేక




ప్రోత్సాహకాలు ప్రకటించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు. మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో దాదాపు 5 వేల వరకూ ఈ-బస్సులు ఉన్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఇక టెస్లా మోడల్ వై కారుకు సంబంధించి రెండు వేరియంట్స్ అందుబాటులో ఉన్నాయి. 60కేడబ్ల్యూహెచ్ ఎల్ఎఫ్‌పీ బ్యాటరీతో కూడిన రియర్ వీల్ డ్రైవ్ వేరియంట్‌ను ఒక్కసారి చార్జ్ చేస్తే గరిష్ఠంగా 500 కిలోమీటర్ల వరకూ ప్రయాణించవచ్చు. మరింత శక్తిమంతమైన బ్యాటరీ కలిగిన లాంగ్ రేంజ్ రియర్ వీల్ డ్రైవ్ వేరియంట్‌తో సింగిల్ చార్జ్‌కు గరిష్ఠంగా 622 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. ఇక -టె-స్లా త్వరలో ఢిల్లీలో మరో షో రూమ్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది.

## మొక్క నుండి మహావృక్షమైన విద్యా కుసుమం

- అంచెలంచలుగాఎదిగిన ఉపాధ్యాయురాలు
- సేవలకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న వైనం
- బోధనా నైపుణ్యంతోవిద్యార్థులలో ప్రేరణ
- ఆమె ఎక్కడ పని చేసినా సేవాభావమే...
- తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి
- పిఆర్టియు టిఎస్ లో కూడా చురుకైన పాత్ర
- వాకిట శ్రీదేవిని అభినందించిన ఉపాధ్యాయ సంఘాలు, తోటి పండితులు.

హైదరాబాద్ సెప్టెంబర్ 5:
అంకితభావంతో పని చేస్తూ , విధి నిర్వహణలో బోధనా నైపుణ్యంతో విద్యార్థులలో ప్రేరణ కలిగిస్తున్న ఉపాధ్యాయురాలు వాకిట శ్రీదేవికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి స్నేహితురాలు అయిన శ్రీదేవి పిఆర్టియు టి ఎస్ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలుగా కొనసాగుతున్నారు. శ్రీమతి వాకిట శ్రీదేవి బయో సైన్స్ స్కూల్ అసిస్టెంట్ టీచర్ గా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నది. శుక్రవారం శిల్పకళా వేదిక లో గురుపూజోత్సవం సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పిఆర్టియు జిల్లా శాఖ ఆమెకు శుభాకాంక్షలు తెలిపింది. అదేవిధంగా జెడ్ పి హెచ్ ఎస్ అన్నారం పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది




కూడా వాకిట శ్రీదేవికి అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ స్కూల్లో స్కూల్ అసిస్టెంట్ సైన్స్ పండితురాలుగా ఆమె పనిచేస్తున్నారు. ఉపాధ్యాయురాలిగా వీరు చేసిన కృషి, అంకితభావం మరియు బోధన పట్ల వీరికున్న మక్కువకు ఈ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అని కొనియాడారు. ఈ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తో వాకిట శ్రీదేవి కి సరైన గుర్తింపు లభించిందన్నారు. విద్యార్థుల జీవితాల్లో స్ఫూర్తిని నింపి, మార్పు తీసుకురావాలన్న నిబద్ధత నిజంగా అభినందనీయం అన్నారు .విద్యారంగానికి వీరు అందించిన గొప్ప సేవలకు ఈ పురస్కారం ఒక నిదర్శనం అన్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయురాలి ప్రస్థానం :**

పేరు వాకిటి శ్రీదేవి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలో జన్మించారు. తల్లిదండ్రులు వాకిటి కృష్ణయ్య అనంతలక్ష్మి ల నలుగురు సంతానంలో మొదటి సంతానం అయిన వాకిట శ్రీదేవి 14 జూన్ 1968 సంవత్సరంలో జన్మించారు. ప్రాథమిక విద్య, ఉన్నత విద్య, మాధ్యమిక విద్య అంతా వనపర్తి పట్టణంలోనే సాగింది. ఇంటర్మీడియట్ వనపర్తి పట్టణంలో చదువుతున్న సమయంలో ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారితో కలిసి 1983 టు85 సంవత్సరంలో బైపిసి గ్రూపులో పూర్తి చేశారు. వనపర్తి గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ పోస్ట్ చేశారు. టిటిసి



మహబూబ్ నగర్ టిటిఐ లో పూర్తి చేశారు. ఆ తర్వాత డిఎస్సి లో ఎంపిక కాబడి 1989లో సెకండ్ గ్రేడు ఉపాధ్యాయురాలుగా బాధ్యతలు స్వీకరించారు.

**వృత్తిపరమైన ఒడిదుడుకులు అధిరోహిస్తూ..**

ఉద్యోగంలో నా మొదటి అడుగు ఆగస్టు 1989వ సంవత్సరంలో ఎంపీపీఎస్ శాఖాపూర్ తండా పానుగల్ మండలం మహబూబ్ నగర్ జిల్లాలో సెకండ్ గ్రేడ్ టీచరుగా ప్రస్తుతము జిల్లా గా మారిన వనపర్తి లో మొదటి నియామకం జరిగింది. ఆ పాఠశాలకు సరైన రోడ్డు రవాణా సౌకర్యాలు లేక రోజు మూడు కిలోమీటర్లు కాలినడకన వెళ్లే దానను అప్పుడున్న పరిస్థితుల్లో ఆ పాఠశాలకు భవన నిర్మాణం సౌకర్యాలు లేక విద్యార్థులు చెట్టుకిందనే బోధన చేసేవారము. పాఠశాల కు వెళ్ళే సరికి విద్యార్థుల సంఖ్య 15 మంది విద్యార్థులు . గ్రామస్తులను సమన్వయం చేసుకుంటూ అప్పట్లో ఉండే మూఢనమ్మకాలు ప్రజల్లో తొలగించడం నా వంతు కృషి చేశాను. ఆ విధంగా తల్లిదండ్రులను చైతన్య పరచితే 40 మంది విద్యార్థులను పంప సాగారు. ఆ తర్వాత రెండు సంవత్సరాల తర్వాత నాకు బదిలీ అయ్యింది. నా భర్త వి లవ కుమార్ ఓడిఎఫ్ ఎద్దు మైలారం మెదక్ జిల్లాలో ఉద్యోగం చేసేవారు. ఉద్యోగరీత్యా అంతర్ జిల్లా బదిలీ కావడం జరిగింది . 1991 వ సంవత్సరంలో జరిగిన అంతర్ జిల్లా బదిలీల్లో ఎంపీపీ ఎస్ అంకెన్ పల్లి సదాశివపేట మండలం మెదక్ జిల్లాలోకి బదిలీల్లో వచ్చాను. నేను చేరే టప్పటికీ అక్కడ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండేది పాఠశాలకు సరైన రోడ్డు సదుపాయం రవాణా సౌకర్యం లేక రెండు కిలోమీటర్ల నడకతో పాఠశాలకు వెళ్ళవలసి వచ్చేది. అక్కడ కూడా బాల కార్మికులను గుర్తించి పాఠశాలకు వచ్చేలా కృషి చేశాను. అలా విద్యార్థుల సంఖ్య పెరగడానికి నా వంతు కృషి చేశాను. ఆ తర్వాత జరిగిన బదిలీలు యుపిఎస్ కేసారం కు రావడం జరిగింది .1992వ సంవత్సరంలో జరిగిన బదిలీల్లో ఎంపీ యుపిఎస్ కేసారం పటాన్ చెరువు మండల్ మెదక్ జిల్లాకు రావడం జరిగింది .నేను అక్కడ పాఠశాలలో చేరేవరకు విద్యార్థుల సంఖ్య 300. టీచర్లు నలుగురు అక్కడ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తూ 365 వరకు విద్యార్థుల సంఖ్యను పెంచడం జరిగింది. అక్కడ సబ్జెక్టు కొరత వలన నేను ఎస్ జి టి అయినప్పటికీ హిందీ సామాన్య శాస్త్రాన్ని సుమారు పది సంవత్సరాలు బోధించాను. అప్పట్లో జరిగిన ఏడవ తరగతి బోర్డ్ ఫలితాల్లో 100% రిజల్ట్ సాధించడం జరిగింది.అక్కడ తల్లిదండ్రులు విద్యా కమిటీలు మండల అధికారులు అభిమానాన్ని సంపాదించాను. ఆ తర్వాత జరిగిన బదిలీలలో జడ్పీహెచ్ఎస్ బీరంగూడకు బదిలీ కావడం జరిగింది .

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967